ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
7-1-2023 శనివారం సంపుటి : 28 సంచిక : 338, పేజీలు : 12 వెల : 6.50

వచ్చే యేడాదే అయోధ్య రామమందిరం: అమిత్ షా 9లో

ఢిల్లీ మేయర్ పీఠంపై ఆప్, బిజెపిల బాహాబాహీ

# ఇక జగనన్న టౌన్ షిప్పులు



## మధ్యతరగతి ప్రజల సొంతింటి కలను నెరవేర్చేందుకే స్మార్ట్‌టౌన్ షిప్పులు

## తొలి దశలో ధర్మవరం, నవులూరు, రాయచోటి, కావలి, ఏలూరు, కందుకూరు

## ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ

## లాభాపేక్ష లేకుండా లేఅవుట్లు: సీఎం జగన్

**విజయవాడ,జనవరి6,ప్రభాతవార్తప్రతినిధి:** మధ్య తరగతి ప్రజల సొంతింటి కలను నేర్చడమేకాకుండా ,న్యాయ పరమైన ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ఇందుకు వీలుగా లబ్దిదారులకు కేటాయించే స్థలాలకు స్పష్టమైన టైటిల్‌డీడ్‌ను అందిస్తామన్నారు. కుల మతాలకు అతీతంగా మధ్య ఆదాయ వర్గాల(ఎంఐజీ) వారికి అనువైన ధరలో అందిస్తా మన్నారు.ఎటువంటి వివాదాలకు తావులేకుండా స్థలాల కేటాయింపు జరుగుతుందన్నారు.రియల్ ఎస్టేట్ వ్యాపారులు మోసాలు చేయకుండా తగిన చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. చెల్లింపు పూర్తయిన వెంటనే అభివృద్ధి చేసిన ప్లాట్‌ను లబ్దిదారునికి స్వాధీనం చేస్తారు. దరఖాస్తులతో పాటు ప్లాటు విలువలో 10శాతం అగ్రిమెంట్ చేసుకున్న నెలలోపు 30శాతం, ఆరునెలల్లోపు మరో 30శాతం, 12నెలల్లోపు లేదా రిజిస్ట్రేషన్ తేదీలోపు ఏది ముందయితే అప్పటికే మిగిలిన 30శాతం చెల్లించాల్సి వుంటుంది.అన్ని రకాల వసతులతో టౌన్‌షిప్‌లను అభివృద్ధి చేస్తారు. లేఅవుట్లుకు కొన్ని ప్రత్యేకతలు ఉంటాయి. న్యాయపరమైన సమస్యలు లేని స్పష్టమైన టైటిల్ డీడ్.ప్రభుత్వ లేఔట్ చేస్తుం దన్నారు. సీఎం జగన్మోహనరెడ్డి మాటాడుతూ సంపూర్ణ గృహహక్కు పథకం ద్వారా 52 లక్షలమందికి ఈ పథకం కింద లబ్ధికలుగుతుందన్నారు.వారికి తమ ఇంటిపైన, స్థలంపైన అన్ని రకాల హక్కులు వర్తిస్తాయన్నారు.సొంతంగా ఇళ్లు కట్టుకునేవారికి నిర్మాణంలో మంచి సలహాలు ఇచ్చేలా చూడాలన్నారు. ఇళ్లు క్వాలిటీతో కట్టుకునేలా చూడాలన్నారు.ఇళ్లు క్వాలిటీతో కట్టుకునేలా చూడాలన్నారు. ఇంటి నిర్మాణ ఖర్చులను తగ్గించేలా అన్ని రకాల విధానాలు అవలంభించాలన్నారు నిర్మాణానికి అవసరమయ్యే ఇటుకలు ఆయా కాలనీలకు సమీపంలోనే తయారయ్యేలా చూడాలన్నారు.అందరికి ఇళ్లు కింద రాష్ట్రంలో గృహ నిర్మాణంపై సిఎం జగన్‌కు ఈ లబ్దిదారుల డేటాను ట్యాగ్ చేసినట్లు అధికారులు సమావేశంలో సీఎం జగన్‌కు వివరించారు,వీటిపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ,వార్డు సచివాలయాల పరిధిలో ఈ రిజిస్ట్రేషన్లు జరగాలన్నారు.రిజిస్ట్రేషన్లు కోసం తగినన్ని స్టాంపు పేపర్లును తెప్పించుకున్నామని అధికారులు ఈ సమావేశంలో వివరించారు.ఇప్పటికే గ్రామ సచివాలయాల కార్యదర్శులు, విలేజీ సెక్రరేటరీ తత్సమాన ఉద్యోగులను గ్రామ సచివాలయాల్లో సబ్‌రిజిస్ట్రార్‌లు నియమించామన్నారు.10నిమిషాల్లో రిజిస్ట్రేషన్లు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.పేదలకు సంపూర్ణ గృహ హక్కును వర్తింపచేయాలన్నారు. నిర్దేశించకున్న సమయంలో క్షేత్రస్థాయిలో విచారణలు పూర్తి చేయాలన్నారు.జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకం(ఓటీఎస్)పై మంచి స్పందనే లభించిందని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు.దీనిపై ఎంత మందిగా చేడు ప్రచారానికి పాల్పడిన జనం అర్థం చేసుకున్నారన్నారు.ప్రజలను పక్కత్రోవ పట్టించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.వన్‌టైమ్ సెటిల్‌మెంట్‌ద్వారా లక్షలమంది పేదలకు లబ్ది జరిగిందన్నారు. చట్ట పరంగా హక్కులు దాఖలు కాబడ్డారన్నారు. ఇంతలా మేలు చేస్తున్న ఈ పథకం పట్ల ఇంకా కొందరుదురుద్దేశ పూర్వకంగా చేస్తున్న ప్రచారంపై చర్యలు తీసు కోవాలన్నారు.లబ్దిదారుల్లో సందేహాలు,అనుమా ≫2

# దేశంలో మూడు విదేశీ వర్సిటీలు



## స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్,యేల్ వర్సిటీల నజర్

## కొత్త గైడ్‌లైన్స్‌తో యుజిసి ప్రణాళికలు

**న్యూఢిల్లీ, జనవరి 6:** విదేశీవర్సిటీల క్యాంపస్‌లను భారత్ లో ఏర్పాటుచేసేందుకు వీలుగాప్రధాని మోడీ స్వయంగా చొరవ తీసుకుంటున్నారు. ఇప్పటికే యుజిసి రూపొం దించినముసాయిదా మార్గదర్శకాలను పార్లమెంటులో ప్రవేశపెట్టి బిల్లు ఆమోదంప చేయించాలని చూస్తున్నారు. బిల్లు ఆమోదం పొందిన తర్వాత రాష్ట్రపతి ఆమోదంతో చట్టరూపంలోకి వస్తుంది. ప్రధానంగా బ్రిటన్‌కు చెందిన యేల్, ఆక్స్ ఫర్డ్ యూనివర్సిటీలతోపాటు అమెరికాలోని స్టాన్‌ఫోర్డ్ వర్సిటీల క్యాంపస్‌లను భారత్‌లో ఏర్పాటు చేసేవిధంగా ప్రధానిమోడీ చొరవ చూపిస్తున్నట్లు సమాచారం. దక్షిణాసియాలోనే విద్యారంగంలో అగ్రగామిగా భారత్‌ను తీర్చిదిద్దే లక్ష్యంతో ఈచర్యలుచేపట్టారని చెపుతున్నారు. ముందురోజే యుజిసి తనముసాయిదా బిల్లును ప్రజాభిప్రాయం కోసం బహిరంగపరిచింది. స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత మొట్టమొదటిసారిగా విదేశీ వర్సిటీలు క్యాంపస్‌లు భారత్‌లోకి అనుమతించడం అనేది ఇదే మొదటిసారి. స్థానిక విదేశీ క్యాంపస్‌లు ప్రవేశ విధానం, ≫2

ఎంపి రఘురామపై ఉన్న ఫిర్యాదుల

# వివరాలివ్వాలి

## హైకోర్టు ఆదేశం

**విజయవాడ,జనవరి6,ప్రభాతవార్తప్రతినిధి:** నర్సాపురం అధికారపార్టీ ఎంపీ కనుమూరు రఘురామ కృష్ణంరాజుపై ఉన్న ఎఫ్‌ఐఆర్‌లు,రిజిస్టర్ కాని ఫిర్యాదుల వివరాలు ఇవ్వాలని హోమ్‌శాఖను శుక్ర వారం ఏపీ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. చట్ట పరంగా తనకున్న హక్కులను ఉపయోగించు కునేందుకు రఘురామకు అవకాశం ఉందని ఏపీ హైకోర్టు స్పష్టీకరించింది.తనపై ఉన్న కేసుల వివరాలను ఇవ్వాలని ఇప్పటికే రఘురామ ఏపీ డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డికి లేఖ రాసారు. ఇందుకు స్పందన లేకపోవడంతో ఆయన హైకోర్టులో పిటి షన్ దాఖలు చేసారు.తాను నర్సాపురం సంక్రాంతికి వెళ్ళాలనుకుంటున్న నేపథ్యంలో ఈ వివరాలు కావాలని కనుమూరు హైకోర్టును కోరారు.ఆయన తరపున న్యాయవాది ఉమేష్‌చంద్ర వాదనలు వినిపించారు. నియోజకవర్గానికి వచ్చేందుకు అవకాశం ఇవ్వకుండా అక్రమ కేసులు బనాయిస్తున్నారని రఘురామ న్యాయవాది ఉమేష్‌చంద్ర వాదించారు. ప్రభుత్వం తరపున హోమ్‌శాఖ న్యాయవాది హైకో ర్టుకు వాదనలు వినిపించారు. ఉమేష్ చంద్ర వాదనలతో హైకోర్టు ఏకీభవించింది.ఎంపీ కనుమూరు రఘురామకృష్ణం రాజుపై ఉన్న ≫2

# మరోసారి వివాదంలో 'గీతం'

## స్వాధీనం చేసుకున్న భూమి చుట్టూ కంచె

## ఎండాడ, రుషికొండ వైపు వెళ్లే మార్గాల్లో బారికేడ్లు

## మీడియాను కూడా అనుమతించని పోలీసులు

**విశాఖపట్నం, జనవరి 6, ప్రభాతవార్త:** విశాఖపట్నంలో ప్రముఖ సినీ నటుడు బాలకృష్ణ అల్లుడు భరత్‌కు చెందిన గీతం వైద్య కళాశాల వార్తలకెక్కింది. గతంలో గీతం వైద్య కళాశాల పరిసరాల్లో గుర్తించిన ప్రభుత్వ భూమిచుట్టూ గ్రేటర్ విశాఖ మునిసిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) రెవెన్యూ అధికారులు కంచె ఏర్పాటు చేశారు. దీంతో వైద్య కళాశాల పరిసరాల్లో ఉద్రిక్తత ఏర్పడింది. జనవరి 6న వేకువజాము నుంచే దీనికి సంబంధించిన కసరత్తును అధికారులు ప్రారంభించారు. ముందుగా వైద్యకళాశాల భవనాలను కూలుస్తారనే ప్రచారమూ జరిగింది. ఎండాడ రుషికొండ వైపు వెళ్లే మార్గాల్లో బారికేడ్లు పెట్టి విస్తృతంగా పోలీసులు తనిఖీలు చేపట్టడం, మరోవైపు టీడీపీకి చెందిన ముఖ్య నేతలను పోలీసులు గృహనిర్బంధం చేయడం వైద్య కళాశాలను కూలుస్తారన్న ఊహాగానాలకు ఊతమిచ్చింది. గతంలో వైద్య కళాశాల నుంచి స్వాధీనం ప్రభుత్వ భూమి చుట్టూ తాము కంచె మాత్రమే ఏర్పాటు చేస్తున్నామని ఆర్డీవో పేర్కొనడంతో పరిస్థితి సద్దుమణిగింది. గీతం వైద్యకళాశాల చుట్టూ కంచె వేయడానికి తెల్లవారుజామునే రెవెన్యూ గ్రేటర్‌విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) సిబ్బంది గీతం వైద్య కళాశాల ప్రధాన ద్వారం వద్దకు రావడం గమనార్హం. వచ్చీరాగానే కంచె ఏర్పాటుకు అవసరమైన సామగ్రితో అక్కడికి చేరుకుని పనులు ప్రారంభించారు. భీమిలి ఆర్డీవో భాస్కరరెడ్డి డీఆర్వో పర్యవేక్షణలో సుమారు 3 గంటలపాటు కంచె పనులు కొనసాగాయి. ఈ నేపథ్యంలో గీతం వైద్య కళాశాల పరిసరాల్లో పలుచోట్ల 'ప్రభుత్వ భూమి' అని అదికారులు బోర్డులు ఏర్పాటు చేశారు. కంచె ఏర్పాటు నేపథ్యంలో ముందస్తుగా గీతం వైద్య కళాశాల పరిసరాల్లో భారీగా పోలీసులను మోహరించారు. ఆ మార్గంలో వెళ్లే వారిని తనిఖీలు చేశారు. మీడియాతో పాటు ఎవరినీ కళాశాల లోపలికి అనుమతించలేదు. కంచె ఏర్పాటును అడ్డుకుంటారని అంతకుముందు విశాఖ తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుతో పాటు మరికొందరు టీడీపీ నేతలను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. గీతం వైద్య కళాశాలను ఆనుకుని ఉన్న 14 ఎకరాల ప్రభుత్వ భూమిని గతంలోనే స్వాధీనం చేసుకున్నామని.ఇప్పుడు కంచె మాత్రమే ఏర్పాటు చేశామని ఆర్డీవో భాస్కరరెడ్డి వివరించారు. రుషికొండ గ్రామ సర్వే నంబర్ 37 38లోని స్థలాన్ని అప్పట్లో స్వాధీనం చేసుకు న్నామని గుర్తు చేశారు. గతంలోనే ఈ స్థలాన్ని మార్క్ చేశామని, ప్రస్తుతం 5.25 ఎకరాల్లో కంచె వేశామని చెప్పారు. మిగిలిన ≫2



స్వాధీనం చేసుకున్న స్థలం చుట్టూ కంచె వేస్తున్న దృశ్యం

# మాజీ మంత్రి నారాయణకు 'సుప్రీం'లో ఊరట

**విజయవాడ,జనవరి6, ప్రభాతవార్తప్రతినిధి:** టెన్త్ పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారంలో మాజీ మంత్రి నారాయణకు సుప్రీం కోర్టులో ఊరట లభించింది. బెయిల్ రద్దు చేయాలన్న ఏపీ హైకోర్టు ఉత్తర్వులపై సుప్రీం కోర్టు స్టే విధించింది. అనంతరం ఈ కేసులో రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. గత ఏడాది ఏప్రిల్ 27న చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు మండలంలోని నెల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో తెలుగు టెన్త్ పేపరు లీకయింది.తెలుగు టెన్త్ పేపరును వాట్సాప్ ద్వారా బయటకు వచ్చింది.దీనిపై పోలీసులు కేసు నమోదు చేసారు. కేసు విచారణలో ప్రశ్నా పత్రాల లీకేజీలో మాజీ మంత్రి నారాయణ విద్యాసంస్థల పాత్ర ఉన్నట్లు పోలీసులు భావిం చారు.ఈ కేసులో నిందితునిగా ఉన్న నారాయణపై హైకోర్టులో వాదనలు జరిగాయి. 2014లో నారాయణ బాధ్యతల నుంచి వైదొలిగినట్లు బాధ్యులు న్యాయస్థానానికి వివరించారు.అయితే ఈ కేసులో అనారోగ్య కారణాల రీత్యా కోర్టుకు హాజరు కాకుండా మినహాయింపు ఇవ్వాలని నారాయణ హైకోర్టును ఆశ్రయించారు. అందుకు అక్కడ ప్రతికూల పరిస్థితులుండటంతో నారాయణ సుప్రీం కోర్టును ఆశ్రయించారు.అక్కడ ఆయనకు బెయిల్ లభించింది.

# ప్రజల కోసం ప్రాణాలిస్తా!





శుక్రవారం గుడుపల్లెలో కారవాన్ ఎక్కి ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తున్న ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు

## నేను తిరిగితే తిరుగుబాటు వస్తుందనే భయం

## రాష్ట్రంలో ప్రతిపక్షాలు తిరగరాదా?

## ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు

**కుప్పం, జనవరి 6 ప్రభాతవార్త :** సిఎం జగన్‌రెడ్డి ప్రభుత్వాన్ని భూస్థాపితం చేసేవరకు పోరాటం చేస్తానని ప్రతిపక్ష నేత, మాజీ సిఎం నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. శుక్రవారం చిత్తూరు జిల్లా గుడుపల్లెలో ఉద్రిక్త పరిస్థితుల మధ్య చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. తాను ప్రజల మనిషిని అని ప్రజలతో ఉంటూ వారికోసం ప్రాణాలిస్తానని పేర్కొన్నారు. తాను రాష్ట్రంలో తిరిగితే తిరుగుబాటు వస్తుందని సిఎం జగన్‌రెడ్డికి భయం పట్టుకుందన్నారు. తన సభలకు ప్రజలు స్వచ్ఛందంగా వస్తున్నారని ప్రజలను ఎంత ఆపితే అంత రెచ్చిపోతారన్నారు. ఓ రాజకీయ నేతగా తనను ప్రజల్ని కలసే హక్కులేదా? అని ప్రశ్నించారు. 14 ఏళ్లు సిఎంగా 14 ఏళ్లు ప్రతిపక్ష నేతగా ఉన్న తనను పోలీసుల ద్వారా అడ్డుకోవడం సిగ్గు అన్పించలేదా అని ప్రశ్నించారు. తనను శారీరకంగా, మానసికంగా ఇబ్బందులు పెట్టవచ్చే గానీ తనది ఉక్కు సంకల్పం అనా న్నరు. తనది ఓ చరిత్ర, ఓ రికార్డు అని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్నకొంతమంది పోలీసులా టెర్రరిస్టులా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రతిపక్షాలు ఎక్కడ తిరగకూడదా? రాష్ట్రం మీ తాత జాగీరు కాదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలను సిఎం జగన్‌రెడ్డి మోసగించారని తొందరలోనే ప్రజలు బట్టిలిప్పి మిమ్మల్ని రోడ్డుపై నిలబెడతారని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

**నీకో రూల్.. నాకోరూల్‌నా :** రాష్ట్రంలో తన పర్యటనలను అడ్డుకోవాలని జిఎంనెం1 అక్రమంగా తెచ్చారని ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. తాను కుప్పంలో పర్యటిస్తే పోలీసులు అడ్డుకున్నారని అదేసిఎం జగన్‌రెడ్డి రాజమండ్రిలో పర్యటిస్తారని, మంత్రి బొత్స, డిప్యూటీసిఎంలు రోడ్‌షోలు చేయవచ్చా అని ప్రశ్నించారు. అందరినీ సమానంగా చూడాలని లేదంటే జనం ముఖంపై ఉమ్మేస్తారని చంద్రబాబు విమర్శించారు. రాష్ట్రం బాగు పడాలంటే సైకో పాలన పోవాలన్నారు. పోలీసులు బానిసలుగా బతకవద్దని చట్టాలను గౌరవించాలని పేర్కొన్నారు. బాబాయ్ వివేకానందరెడ్డిని గొడ్డలిపెట్టుతో లేపేసి గుండెపోటు అన్నారని ఈ కేసులో నీకు, నీ తమ్ముడికి శిక్ష తప్పదని చంద్రబాబు వ్యాఖ్యలు చేశారు.

**అందరి పేర్లు గుర్తు పెట్టుకుంటున్నా.. శిక్ష తప్పదు :** కుప్పంలో తమ కార్యకర్తల్ని కొట్టి మరలా తమ కార్యకర్తలపైనే కేసులు నమోదు చేశారని ప్రజలను కొట్టేందుకు ఏ హక్కు పోలీసులకు ఉంది అని చంద్రబాబు నాయుడు ప్రశ్నించారు. మహిళలపై హత్యాయత్నం కేసులు నమోదు చేయడం దారుణమన్నారు. తాను అందరి పేర్లు గుర్తు పెట్టుకుంటున్నానని తప్పు చేసిన అధికారులను తప్పక శిక్షిస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి, జిల్లా టిడిపి అధ్యక్షుడు పులివర్తి నాని తదితరులు పాల్గొన్నారు.

**నడిరోడ్డుపై బైఠాయించి చంద్రబాబు ధర్నా:** కుప్పం పర్యటనలో భాగంగా శుక్రవారం గుడుపల్లె మండల పర్యటనకు విచ్చేసిన ప్రతిపక్ష నేత నారా చంద్రబాబునాయుడు గుడుపల్లెలో నడిరోడ్డుపై కూర్చుని ధర్నా నిర్వహించారు.పోలీసులు తన ప్రచారరథం అప్పగించకపోవడంతో ≫2

అంతర్జాతీయ ప్రయాణికుల్లో

# 11 కరోనా వేరియంట్లు

**న్యూఢిల్లీ, జనవరి 6:** ఒమిక్రాన్ సబ్ వేరియంట్ బిఎఫ్-7 వేగంగా వ్యాపించే సామర్థ్యం గలదన్న నేపథ్యంలో ఇటీవల భారత్‌లో కరోనా శాంపిళ్లకు జీనోమ్ సీక్వెన్సింగ్ నిర్వహిస్తున్నారు. ఎయిర్ పోర్టుల్లో అంతర్జాతీయ విమాన ప్రయాణికులకు కరోనా పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో భారత్ చేరుకున్న అంతర్జాతీయ ప్రయాణికుల్లో 11 ఒమిక్రాన్ సబ్‌వేరియంట్లను గుర్తించారు. డిసెంబరు 24నుంచి జనవరి 3వతేదీ మధ్యన విదేశాల నుంచి 9.05లక్షల మంది భారత్ చేరుకోగా, వారిలో 19,227 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. అందులో 124 మందికి కరోనా పాజిటివ్ వచ్చింది. వారిలో 40 మంది నుంచి సేకరించిన శాంపిల్స్‌కు జీనోమ్ సీక్వెన్సింగ్ చేయించడంతో ఈ 11 కొత్త వేరి యంట్లు బయటపడ్డాయి. వాటిలో ఒమిక్రాన్ సబ్ వేరియంట్లలో ఒకటైన ఎక్స్ బిబి శ్రేణిలో వరుసగా ఎక్స్‌బిబి1, ఎక్స్‌బిబి2,3,4,5తోపాటు బీక్యూ 1.1 శ్రేణిలో బీక్యూ 1.122, బీక్యూ 1.1.5:9 తదితర వేరియంట్లు ఉన్నాయి.

# మూడు రోజుల్లో జడ్జిల నియామకాలకు క్లియరెన్స్

## సుప్రీంకు స్పష్టం చేసిన కేంద్రం

**న్యూఢిల్లీ, జనవరి 6:** కోర్టుల్లో నియామకాలపై కేంద్రం కీలక వ్యాఖ్యలుచేసింది. మూడు రోజుల్లో 44 మంది జడ్జిల నియామకానికి క్లియరెన్స్ ఇస్తామని శుక్రవారం సుప్రీంకోర్టుకు తెలిపింది. జడ్జిల నియామకంపై అలసత్వం వహిస్తున్నారని దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ మేరకు వీలైనంత త్వరగా పెండింగ్‌లో ≫2



# తిరుపతిలో 'రోప్ వే'!

## కేంద్ర సహకారంతో కార్యాచరణ

**తిరుమల,జనవరి 6ప్రభాతవార్తప్రతినిధి:** దేశవిదేశాల నుంచి వెంకన్న దర్శనానికి, పలురకాల పనులపై యాత్రాస్థలం తిరుపతి నగరానికి విచ్చేసే భక్తులు, యాత్రికుల సంఖ్య రోజురోజుకూ రెట్టింపవుతుండటం...అదే కోవలో తిరుపతి నగర జనాభాను దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తు అవసరాల కోసం ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో 'రోప్ వే'ఏర్పాటు చేయడానికి కేంద్రప్రభుత్వం కార్యాచరణ సిద్దం చేస్తోంది. ఆ దిశగా తిరుపతి నగరంలో నాలుగుకిలోమీటర్ల వరకు ఈరోప్‌వే తీసుకురావాలనే ఆశయంతో తిరుపతి ఎంపి డాక్టర్ మద్దిల గురుమూర్తి గత ఏడాది డిసెంబర్‌నెలలో జాతీయ రహదారుల లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ ముఖ్య నిర్వహణాధికారి ప్రకాష్‌గౌర్‌తో చర్చించారు. ఈ ప్రాజెక్టు తీసుకువచ్చే దిశగా అడుగులు వేస్తున్నారు. అయితే పర్వతమాల పరియోజన కార్యక్రమం క్రింద తిరుపతి నగరంలో రోప్ వే' ఏర్పాటు చేసే విషయం ఎంతవరకు సాధ్యమనే అంశంపై కూడా రానున్న రోజుల్లో కేంద్ర బృందం పరిశీలించే అవకాశం ఉందనితెలుస్తోంది. తిరుపతి యాత్రాస్థలంగానేగాక పుణ్యక్షేత్రంగా భాసిల్లుతుండటం, అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతిచెందడంతో పలు ప్రైవేటు, కార్పొరేట్ సంస్థలు తమతమ కంపెనీలను ఏర్పాటుచేశాయి. ఐఐటి, ఐఐఎస్ఇఆర్, ఐదు ప్రధాన విశ్వవిద్యాలయాలు, ముఖ్యంగా తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య రెట్టింపవుతుండం వంటివి ఇక్కడ రోప్‌వే అవసరాన్ని తీసుకువస్తున్నాయి. నగరజనాభా దాదాపు 5లక్షలపైగా చేరింది. రోజుకు సరాసరి లక్షమందికిపైగా యాత్రికులు దేశ విదేశాల నుంచి తిరుపతికి వస్తున్నారు. తిరుపతికి సమీపంలోని రేణిగుంట విమానాశ్రయం అంతర్జాతీయంగా రూపుదిద్దుకోవడంతో విమానాల సంఖ్య, ప్రయాణీకుల రాకపోకలు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో తిరుపతి నగరం మీదుగా తిరుమలకు వెళ్ళే భక్తులు కూడా రెట్టింపవుతున్నారు. అటు యాత్రికులు ఇటు నగరవాసులు సాఫీగా ప్రయాణానికి నూతన మార్గాలను అన్వేషించాల్సిన అవసరం కూడా ఏర్పడుతోంది.ఇదే సమయంలో నగరంలో ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు వీలుగానగర పాలకసంస్థ ఆధ్వర్యంలో కూడా మాస్టర్‌ప్లాన్‌రోడ్లు నిర్మాణం జరుగుతోంది.

**ఇప్పటికే శ్రీనివాససేతు..ముమ్ముందు రోప్‌వే!?:** విస్తరిస్తున్న తిరుపతి నగరంతోబాటు పెరిగిపోతున్న నగరజనాభా,యాత్రికుల సంఖ్య ≫2




గీతం వర్సిటీ గేటు వద్ద మోహరించిన పోలీసులు

# మరోసారి వివాదంలో 'గీతం'

≫ స్థలానికి ప్రభుత్వ భూములే సరిహద్దులుగా ఉండడంతో కంచె ఏర్పాటు చేయలేదని వెల్లడించారు. కాగా ఈ స్థలంలో ఎలాంటి నిర్మాణాలు లేవని తెలిపారు. పని త్వరగా పూర్తవ్వాలనే ఉద్దేశంతోనే తెల్లవారు జాము నుంచి పనులు చేపట్టామని వివరించారు. పది చోట్ల ప్రభుత్వ భూమి అని బోర్డులు పెట్టామన్నారు. మరోవైపు గీతం వర్సిటీ వద్దకు వెళ్తున్న టీడీపీ నేతలను పోలీసులు అడ్డుకోవడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. గీతం ఛైర్మన్ భరత్‌ను కలిసేందుకు వెళ్తున్నామని.. తమను వెళ్లనివ్వాలని కోరాడ రాజాబాబు తదితరులు పోలీసులకు తెలిపారు. అయినా పోలీసులు అడ్డుకోవడంపై నిప్పులు చెరిగారు. అంతేకాకుండా టీడీపీ నేతలు రోడ్డుపై కూర్చొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాజాబాబు మాట్లాడుతూ అర్ధరాత్రి సమయంలో కంచె వేయాల్సిన అవసరమేమొచ్చిందని ప్రశ్నించారు. ఈ తరహాలో పోలీసు ఆంక్షలు గతంలో ఎన్నడూ చూడలేదని మండిపడ్డారు.

# భారత్‌లో మూడు విదేశీ వర్సిటీలు

≫ దేశీయ, విదేశీ విద్యార్థులకు అనుమతులు, ఫీజుల విధానం, ఉపకార వేతనాలు వంటివాటిపైనా మార్గదర్శకాలను స్పష్టంగారూపొందించింది. ఫ్యాకల్టీ స్టాఫ్‌ను నియమించుకునేందుకు స్వయంప్రతిపత్తితో ఉంటాయి. అత్యధిక క్రమబద్ధీకరణకు లోనవుతున్న భారత్‌లోని ఉన్నత విద్యారంగాన్ని ప్రక్షాళనచేసేందుకు మోడీ ప్రభుత్వం నిర్ణయించింది. భారతీయ విద్యార్థులు విదేశీ అర్హతలను అందుబాటు వ్యయంతోనే సాధించేదిశగా ఈ వర్సిటీ క్యాంపస్‌ల ఏర్పాటు తోడ్పాదునిస్తుందని అంచనా. అంతేకాకుండా భారత్‌ను ప్రపంచ విద్యాహబ్‌గా కూడా తీర్చిదిద్దేందుకు దోహదంచేస్తుంది. అలాగే విదేశీ వర్సిటీలుకూడా భారత్‌లోని యువ ప్రతిభావంతులను చేర్చుకుని తర్ఫీదునిచ్చేందుకు అవకాశం కలుగుతుంది. కొన్ని కళాశాలలు ఇప్పటికే గూగుల్, మైక్రోసాఫ్ట్, ఆల్ఫాబెట్ ఇంక్ వంటి కంపెనీల సిఇఒలను తయారుచేసాయి. అయితే మరికొన్ని గ్లోబల్ ర్యాంకింగ్స్‌లో అధ్వాన్నంగా ఉన్నాయి.

విద్యారంగంలో గ్లోబల్‌ర్యాంకింగ్‌పెరగాలంటే మరింతగా ప్రక్షాళన అవసరమని మోడీప్రభుత్వం భావిస్తోంది. ప్రస్తుతం ప్రపంచ ట్యాలెంట్ పోటీతత్వసూచీలో చూస్తే 133 దేశాలపరిధిలో భారత్ 101వ ర్యాంకులో ఉంది. కొన్ని విదేశీ యూనివర్సిటీలు భారత్ సంస్థలతో టైఅప్ నడుపుతున్నాయి. విద్యార్థులు పాక్షికంగా భారత్‌లోచదివి పూర్తిస్థాయిలో డిగ్రీలను విదేశాల్లోన తమ వర్సిటీల్లో పూర్తిచేసేవిధంగాప్రస్తుతం కొనసాగుతున్నాయి. అయితే ప్రస్తుతం మోడీప్రభుత్వం తెచ్చిన ఈ చర్యవల్ల నేరుగా భారత్‌లోనే విదేశీ విద్యను అభ్యసించే అవకావాలు భారతీయ విద్యార్థులకు లభిస్తున్నాయి. యుజిసి తన తుది మార్గదర్శకాలను పార్లమెంటుకు నివేదించేందుకు సిద్ధం అవుతోంది.

# ఫిర్యాదుల వివరాలివ్వాలి

≫ ఎఫ్ఐఆర్‌లు, రిజిస్టర్ కాని ఫిర్యాదుల వివరాలు వెంటనేఅందించాలని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మానవేంద్రనాథ్‌రాయ్ ఆదేశించారు. తదుపరి విచా రణను ఈ నెల19కి వాయిదా వేసారు.

# ఇక జగనన్న టౌన్‌షిప్పులు

≫ నాలు ఉంటే అధికారులు ఒక్కటికి రెండుసార్లు అవగాహన కల్పిం చాలన్నారు. ఈ పథకం ద్వారా వచ్చే లబ్ధిని, రిజిస్టర్ పత్రాలు ద్వారా వారికి మాఫీ అవుతున్న అసలు, వడ్డీ వివరాలను చూపించాలని సీఎం జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు- 22ఎ తొలగింపునకు ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేశామని అధికారులు తెలిపారు. ఓటిఎస్ వినియోగించుకున్న వారికి స్టాంపు డ్యూటీ, ట్రాన్స్ ఫర్ డ్యూటీ, యూజర్ ఫీజులను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశామని వెల్లడించిన అధికారులు తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయాల్లోనే రిజిస్ట్రేషన్ పనులు చేస్తున్నామని అధికారులు తెలిపారు. ఓటిఎస్ వినియోగించుకున్న వారికి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్, ఫీల్డ్ స్కెచ్, లోన్ క్లియరెన్స్ సర్టిఫికెట్‌లు ఇస్తున్నామన్న అధికారులు తెలిపారు. వారికి సీఎం జగన్మోహనరెడ్డి మార్గదర్శనం చేస్తూ ప్రజలకు ఇంకా ఓటిఎస్‌పై అవ గాహన కల్పించాలన్నారు. ప్రజలకు ఏ రకంగా మంచి జరుగుతుందో చెబుతూ, వారికి అవగాహన కలిగించాలి ఓటిఎస్ అన్నది పూర్తి స్వచ్ఛందం క్లియర్ టైటిల్‌తో రిజిస్ట్రేషన్ జరుగుతుందన్నారు. రూ.10వేల కోట్ల రూపాయల భారాన్ని పేదలపై తొలగిస్తున్నా మన్నారు. వారి రుణాలు మాఫీ చేస్తున్నామన్నారు. రిజిస్ట్రేషన్ కూడా ఉచితంగా చేస్తున్నారు. వారికి సంపూర్ణ హక్కులు వస్తాయన్నారు. వీటిపై ప్రజలకు అవగాహన తీసుకురావాలన్నారు. ఓటీఎస్ విధానానికి లబ్ధిదారుల నుంచి మంచి స్పందన లభిస్తోందని అధికారులు తెలిపారు. కుటుంబాలకు అవసరాలను బట్టి ఎంఐజీ-1 కింద 150 ఎంఐజీ-2 కింద 200 ఎంఐజీ-3 కింద 240 చదరపు గజాల స్థలాలు ఎంచుకునే వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. పర్యావరణ హితంగా ఉండేలా లేఔట్ల విస్తీర్ణంలో 50శాతం వరకు స్థలం వరకు సామాజిక అవసరాల కేటాయింపు జరుగుతుంది,. విశాలమైన 60 అడుగుల బీటీ రోడ్లు, 40 అడుగుల సీసీ రోడ్లు, కలర్ లైట్స్‌తో ఫుట్‌పాత్‌లు ఎవెన్యూ ప్లాంటేషన్, మంచినీటి సరఫరా. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, వరద నీటి డ్రేయిన్లు, విద్యుదీకరణ, వీధి దీపాలతో పాటు కూడిన నాణ్యమైన సదుపాయాలు అందుబాటులో ఉంటాయన్నారు. అన్ని పట్టణాభివృద్ధి సంస్థల ద్వారా పట్టణ ప్రణాళికా విభాగ నియామకాలు మేరకు ఒక సంవత్సర కాలంలో సమగ్ర లేఔట్ల అభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రతి పేదవాడికి ఇల్లుండాలన్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 31 లక్షల ఇళ్ళ పట్టాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. మొదటి దశలో 15.60లక్షల ఇళ్ళ నిర్మాణాలు ప్రారంభమై పనులు జరుగుతున్నాయన్నారు. దాదాపు ఇవి పూర్తయి ప్రారంభోనికి సిద్ధంగా ఉన్నాయన్నారు. ప్రతి ఇంటికి విధిగా విద్యుత్తు, మంచి నీరు, డ్రైనేజీ సదుపాయం కల్పిస్తున్నామన్నారు. గృహనిర్మాణంపై సీఎం జగన్మోహనరెడ్డి మాట్లాడుతూ గృహ నిర్మాణంపైన ప్రభుత్వం స్పష్టమైన వైఖరితో ఉందన్నారు. గృహ నిర్మాణంపై ఉన్న అడ్డంకులు తొలగిపోయాయని సిఎం జగన్ అన్నారు. కోర్టు కేసులు పరిష్కారం అయ్యాయన్నారు. వర్షాలు కూడా ఆగిపోయాయి. ఇప్పుడు ఇళ్ల నిర్మాణం విషయంలో గేర్ మార్చాల్సిన సమయం వచ్చిందన్నారు. గృహ నిర్మాణంలో నాణ్యత బాగుండాలన్నారు. దీనిపైఅధికారులు ప్రత్యేకశ్రద్ధ పెట్టాలని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు సమావేశంలో అధికారులు వివరాలు అందించారు.

# తిరుపతిలో 'రోప్ వే'!

≫ కు తగ్గట్లు రానున్న రోజుల్లో తిరుపతిలో ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు ఇప్పటికే 600కోట్ల రూపాయల అంచనాతో తిరుచానూరు మార్గం నుంచి కపిలతీర్థం కూడలి సమీపం వరకు శ్రీనివాససేతు వారధి ఏర్పాటుచేశారు. 2019 సంవత్సరం తొలిరోజుల్లో ఈ ప్రాజెక్టుకు శంఖుస్థాపనచేసినా ఈ పనులు ఇంకా సాగుతూనే ఉన్నాయి. ఇందులో ఇంకా ఆర్టీసి బస్టాండు నుంచి రేణిగుంట మార్గం వరకు, ఇటు తిరుచానూరు రోడ్డులో పద్మావతిపురం సమీపం వరకు శ్రీనివాససేతు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఈ సేతు పూర్తిస్థాయిలో యాత్రికులకు అందుబాటులోకిరాలేదు. ఇదే సమయంలో తిరుపతికి రోప్‌వే తీసుకువచ్చే దిశగా ఎంపి డాక్టర్ గురుమూర్తి కృషి ఎంతవరకు ఫలిస్తుందనేది ముందుముందు చూడాల్సిందే. ఈ రోప్‌వే నాలుగుకిలోమీటర్ల వరకు ఎక్కడ నుంచి ఎక్కడకు ఏర్పాటుచేస్తారనేది కార్యాచరణ రూపొం దించాలి. మరీ కేంద్రం నుంచిరానున్న ప్రతినిధులు తిరుపతిలో రోప్‌వేకు సాధ్యాసాధ్యాలను అధ్య యనం చేసి రానున్న ఆర్థికసంవత్సరంలో బడ్జెట్‌లో నిధులు కేటాయించాల్సిఉంది. దేశంలోని పలు నగరాల్లో, పట్టణాల్లో ఈ రోప్‌వే ఏర్పాటుదిశగా అడుగులు పడుతున్న సమయంలో తిరుపతిలో ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం కావాల్సి ఉంది.



గుడుపల్లెలో నడిరోడ్డుపై ధర్నా చేపట్టిన ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు

# ప్రజల కోసం ప్రాణాలిస్తా!

≫ పాటు రహదారులు బంద్ చేసి బారికేడ్లు పెట్టారు. దీంతో చంద్రబాబులో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. గుడుపల్లెలో బస్టాండు వద్ద నడిరోడ్డుపై బైఠాయించారు. పోలీసులు ప్రజల పట్ల రాక్షసుల్లా ప్రవ ర్తించవద్దని సూచించారు. తన ప్రచారరథంకు లైసెన్స్ ఉన్నా అప్పగించలేదని తాను ఎక్కడ మీటింగ్ పెట్టాలని ప్రశ్నించారు. తన గొంతు 5కోట్ల మంది ప్రజలదన్నారు. పోలీసులు చట్టాలను గౌరవించాలని లేకుంటే ప్రజలు తిరగబడతారన్నారు. జిఎం నెం1 అన్యాయమన్నారు. గతంలో తాను 14 ఏళ్లుగా సిఎంగా ఉన్న సమయంలో తాను అనుకుని ఉంటే సిఎం జగన్‌రెడ్డి పులివెందుల వెళ్లేవారా, పాదయాత్ర చేసేవారా అని ప్రశ్నించారు. రాష్ట్రం బాగుపడాలంటే సైకో పాలన పోవాలన్నారు. తన పోరాటం ప్రజాహితం కోసమేనన్నారు. మాజీ మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి, జిల్లా టిడిపి అధ్యక్షుడు పులివర్తి నాని, కుప్పం ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, పరిశీలకుడు గాజుల ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# మూడు రోజుల్లో జడ్జిల నియామకానికి క్లియరెన్స్

≫ ఉన్న పేర్లను ఆమోదించాలని సుప్రీంకోర్టు కేంద్రాన్ని కోరింది. ప్రభుత్వ వద్ద పెండింగ్‌లో ఉన్న కొలీజియం చేసిన 104 సిఫార్సులలో 44ని ప్రాసెస్ చేసి సుప్రీంకోర్టుకు పంపే అవకాశం ఉందని అటార్నీ జనరల్ వెంకటరమణి అత్యున్నత న్యాయస్థానానికి హామీ ఇచ్చారు.

ఈ వారాంతంలో ప్రక్రియ ముగుస్తుందని పేర్కొన్నారు. అయితే సుప్రీంకోర్టు జడ్జిలుగా పదోన్నతి ప్రతిపాదించిన ఐదు పేర్ల గురించి ఎస్కె కౌల్, ఎఎస్ ఒకా ప్రశ్నించారు. అయితే వీటిలో అభిప్రాయబేధాలు ఉన్నాయని అటార్నీ జనరల్ బదులిచ్చారు. దీనిపై వివరణ ఇచ్చేందుకు గడువు కావాలని కోరారు. కాగా జస్టిస్ పంకజ్ మిథల్, సంజయ్ కరోల్‌లతో సహా ఐదుగురి పేర్లను సిజెఐ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని కొలిజియం గత నెలలో సుప్రీంకోర్టు జడ్జిలుగా ప్రతిపాదించింది. అయితే దీనికి కేంద్రం నుంచి ఎలాంటి ఆమోదం రాలేదు. జడ్జిలను జడ్జిలే నియమించడం ఆదర్శవంతమైన వ్యవస్థ కాదని న్యాయశ్శాఖ మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. ప్రతి వ్యవస్థకు దాని సొంత లోపాలు ఉంటాయని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. అయితే ప్రస్తుత చట్టాన్ని అనుసరించాలని తెలిపింది. ఒకవేళన మీరు కొత్త వ్యవస్థను తీసుకురావాలనుకుంటే, శాసనకర్త దానిని చేయగలరని కోర్టు జోడించింది. గతేడాది ఏప్రిల్‌లో కొలీజియం తన సిఫార్సులను ఏకగ్రీవంగా పునరుద్ఘాటిస్తే కేంద్రం మూడు, నాలుగు వారాల్లోగా న్యాయమూర్తులను నియమించాలని సుప్రీంకోర్టు పేర్కొంది.

## వారం - వర్జ్యం

7-1-2023 శనివారం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం

పుష్య మాసం, కృష్ణ పక్షం, కార్తి పూర్వాషాఢ

పాడ్యమి తె.05-07; పునర్వసు రా.01-54

వర్జ్యం మ.12-38 ల 02-24

రా.కా.ఉ.9-00-10.30 వ

యమగండం మ.1-30 ల 3-00 వ

దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

# 'ఫాంహౌస్' కేసులో సిబిఐ దూకుడు

## తెలంగాణకు ఢిల్లీ బృందం రాక

## కేసు పూర్వాపరాలపై పరిశీలన

## సోమవారానికి అప్పీలు విచారణ వాయిదా

**హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాజకీయంగా దుమారం రేపిన ఎంఎల్ఎలకు ఎరకేసు కు సంబంధించిన విచారణను సిబిఐ ఢిల్లీ విభాగానికి అప్పగిం చారు. ఈ కేసు విచారణను చేబట్టాలని హై కోర్టు సిబిఐ డైరక్టర్‌ను కోరడం, దీనిపై వెంటనే స్పందించిన సిబిఐ డైరక్టర్ దీని బాధ్యతలను ఢిల్లీ విభాగానికి అప్పగించడం వెంటవెంటనే జరిగిపోయాయి. అయితే ఇదే సమయంలో ఇదే కేసుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం అప్పీలు ఇంకా హైకోర్టులో పెండింగ్‌లో వున్నందున సోమవారం వ రకు ఫైళ్ల కోసం ఒత్తిడి తేవద్దని సిబిఐకి హైకోర్టు ఆదేశించింది. మరోవైపు ఢిల్లీ సిబిఐ విభాగానికి చెందిన ఓ ప్రత్యేక బృందం శుక్రవారం సాయంత్రం హైదరాబాద్‌కు చేరుకుని హైదరాబాద్‌లోని సిబిఐ అధికారులతో భేటీ అయి కేసుకుసంబంధించిన పూర్వపరాలను తెలుసుకుంది. రాష్ట్రంలో ఫాం హౌస్ కుట్ర కేసుగా పిలుస్తున్న ఎంఎల్ఎలకు ఎర కేసు విచారణ ఎట్టకేలకు సిబిఐ చేబ ట్టేందుకు రంగం సిద్ధమయ్యింది. ఈ కేసు విచారణను సిట్ నుంచి తప్పించి సిబిఐకి అప్పగిస్తూ హైకోర్టు ఇప్పటికే ఆదేశాలు ఇవ్వడం తెలిసిందే. అయితే సింగిల్ బెంచ్ తీర్పును రాష్ట్ర ప్రభుత్వం డివిజన్ బెంచ్‌లో సవాల్ చేయడం విదితమే. దీనిపై వాదనలు ఇంకా సాగుతున్నాయి. సింగిల్ బెంచ్ తీర్పును సర్కారు తరపు న్యాయవాదులు తప్పుపట్టడం, దీనిని నిందితులుగా వున్న రామచంద్ర భారతి, సింహయాజులు, నందకుమార్‌ల తరపు న్యాయవాదులు అడ్డుకోవడం జరిగాయి. ఈ వాదనలు శుక్రవారం కూడా హైకోర్టులో వాడిగా వేడిగా సాగాయి. ఈ కేసు విచారణ సిబిఐకి ఇవ్వడమే సరైనదని బిజెపి తరపు న్యాయవాది కూడా వాదించారు. 2014 నుంచి 37 మంది ఎంఎల్ఎలు బిఆర్ఎస్‌లో చేరారని ఆయన హైకోర్టుకు తెలిపారు. ఇతర పార్టీల నాయకులు తమ పార్టీ ఎంఎల్ఎలను కొంటున్నారని ఆరోపించే బిఆర్ఎస్ నాయ కులు ఇదే సమయంలో వేరే పార్టీల ఎంఎల్ఎలకు తమ పా ర్టీలో ఎలా చేర్చుకుందని, దీని వెనుగల మతల బు ఏమిలో వివరించాలని ఆయన కోరారు. ఈ వాదనలు ఓవైపు సాగుతుండగానే ఫాం హౌస్ కుట్ర కేసు విచారణను సిబిఐకి అప్పగిస్తూ హైకోర్టు అధికారికంగా ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసు విచారణను చేబట్టాలని సిబిఐ డైరక్టర్‌ను హైకోర్టు ఆదేశించింది. దీని తరువాత ఢిల్లీలోని సి బి ఐ డైరక్టర్ వెంటనే రంగంలో దిగి ఈ కేసు విచారణను ఢిల్లీ విభాగానికి అప్పగించారు. అనంతరం ఈ కేసు విచారణను సోమవారానికి వాయిదా వేశారు. మరోవైపు ఫాం హౌస్ కుట్ర కేసు విచారణ సిబిఐ చేబట్టాలని హైకోర్టు ఆదేశించిన దరిమిలా ఢిల్లీ సిబిఐ విభాగం నుంచి ఓ ప్రత్యేక బృందం హైదరాబాద్‌కు చేరుకుని ఇక్కడి సిబిఐ అధికా రులతో మంతనాలు జరిపి ఈ కేసు పూర్వపరాలను పరిశీలించింది. మరోవైపు ఫాం హౌస్ కుట్ర కేసు విచారణ చేబట్టేందుకు సిట్ నుంచి తమకు ఎలాంటి వివ రాలను సిట్ ఇవ్వడం లేదని, దీనిపై చీఫ్ సెక్రటరీకి లేఖ రాసిన ప్రయోజనం కలగడం లేదని సిబిఐ తరపు న్యాయవాది హైకోర్టులో మరో పిటిషన్ దాఖలు చేశారు. దీ నిపై స్పందించిన హైకోర్టు ఈ కేసులో సర్కారు అప్పీలుపై తుది నిర్ణయం వెలువడే వరకు విచారణకు సంబంధించి సిట్ చేబట్టిన విచారణ తాలూకు వివరాలను అడగ రాదని ఆదేశించింది. ఈ కేసుపై సర్కారు అప్పీలుకు సంబంధించి హైకోర్టు సోమవారం వెలువరించే తీర్పు తరువాత ఢిల్లీ సిబిఐ బృందం కొత్తగా ఎఫ్ఐఆర్‌ను నమోదు చేసి విచారణ చేబట్టే వీలుంది. అనంతరమే ఆ బృందం సిట్ అధికారులను కలిసి అన్ని పత్రాలను ఇతర వివరాలను సేకరించే వీలుంది.

# ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో రెండో చార్జ్‌షీట్ దాఖలు చేసిన ఇడి

## శరత్ రెడ్డి బెయిల్‌పై నేడు వాదనలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జనవరి6:** ఢిల్లీ లిక్కర్ పాలసీ స్కామ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ శుక్రవారం రౌజ్ అవెన్యూ కోర్టులో డైరెక్టరేట్ సప్లిమెంటరీ చార్జ్‌షీట్ దాఖలు చేసింది. తాజాగా సమర్పించిన చార్జ్‌షీట్‌లో పలు కీలక అంశాలు పొందుపరిచినట్లు తెలుస్తోంది. లిక్కర్ స్కామ్‌లో ఏ1గా ఉన్న మనీష్ సిసోడియా పేరును ఈడీ మొదటి చార్జ్‌షీట్‌లో చేర్చలేదు. మొత్తం 13,600 పేజీలతో ఈడీ చార్జ్‌షీట్ దాఖలు చేసింది. చార్జ్‌షీట్‌లో మొత్తం 12మంది నిందితుల పేర్లను పేర్కొన్నారు. అందులో ఐదుగురు అరెస్టయిన వారు(వినయ్ నాయర్, శరత్ చంద్రారెడ్డి, బినోయ్‌బాబు, అభిషేక్ బోయినపల్లి, అమిత్ అరోరా), 7 కంపెనీలు ఉన్నాయి. ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్‌ఫార్మేషన్ రిపోర్టు(ఈసిఐఆర్) పాత్రపై, వివిధ ఆరోపణల కింద ఇతరులపై మరింత దర్యాప్తు జరుపుతున్నారు. సప్లిమెంటరీ చార్జ్‌షీట్‌లో తెలంగాణకు చెందిన పలువురు రాజకీయ నేతల పేర్లు ఉన్నట్లు సమాచారం. ఈడీ తన తొలి చార్జ్‌షీట్‌లో సమీర్ మహేంద్రు, అతడి సంస్థలపై వివరాలను దాఖలు చేసింది. ఈ కేసులో ఆరోపణలపై బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు ఈడీ ఇప్పటికే నోటీసులు ఇచ్చి విచారణ జరిపిన విషయం తెలిసిందే. తొలిచార్జ్‌షీట్‌లో 28సార్లు కవిత పేరు ఈడీ ప్రస్తావించింది. గతంలో లిక్కర్ స్కామ్‌లో సౌత్ గ్రూప్ గురించి ఈడీ ప్రస్తావించింది. ఈడీ సప్లిమెంటరీ చార్జ్‌షీట్‌లో పలు సంచలన విషయాలు ఉన్నట్లు సమాచారం. అరబిందో ఫార్మా డైరెక్టర్ శరత్ చంద్రారెడ్డి సహా మరో నలుగురిపై తొలి చార్జ్‌షీట్ దాఖలైంది.

## వార్తాఫలం

**మేషం:** ఆకస్మిక ధన లాభం. స్త్రీలు విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

**వృషభం:** శుభ కార్యాలకు హాజరవుతారు. ఉద్యోగులకు పదోన్నతి సూచన.

**మిథునం:** అన్ని వ్యవహారాల్లో ఆచి తూచి వ్యవహరిస్తారు. చర్చలు వాయిదా.

**కర్కాటకం:** కుటుంబ బాధ్యతలు తీరుతాయి. వ్యాపారులకు సామాన్యం.

**సింహం:** కుటుంబంలో మనస్పర్థలు. ఉద్యోగులకు స్థాన చలనం. వాహన యోగం.

**కన్య:** వ్యాపారులకు పోటీ. శత్రువులు మిత్రులవుతారు. కళాకారులకు ప్రోత్సాహం.

**తుల:** విదేశీ వస్తువులపై మక్కువ ఏర్పడుతుంది. దేవాలయాలు సందర్శిస్తారు.

**వృశ్చికం:** దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి. చిరు వ్యాపారులకు పోటీ.


**ధనుస్సు:** అనుకోని వార్తలు వింటారు. కుటుంబ ఖర్చులు పెరుగుతాయి.

**మకరం:** ఆరోగ్య సమస్యలుంటాయి. సంయమనంతో వ్యవహరించడం మంచిది.

**కుంభం:** ధర్మ రక్షణకై పాటు పడతారు. వాక్చాతుర్యంతో అన్ని పనులు పూర్తి.

**మీనం:** దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమవుతాయి. ప్రయాణం లాభిస్తుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 66.75 కోట్లు

మరణాలు-67.07 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 226

మరణాలు - 2

**తెలంగాణలో**

తాజా కేసులు- 9

మృతులు -0

## SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:06/01/23

DAY - SINGAM SERIES Dr No:168
1st Prize Rs.100000/- 135428
2nd Prize Rs.7000/- 42073
3rd Prize Rs.3500/-
09076 10837 15687 20578 40034
41005 54068 85107 90791 92274
4th Prize Rs.200/-
1072 1214 2072 4910 5743 6162 6446
7282 7668 9880
5th Prize Rs.100/-
0461 1558 1948 3410 3903 7248 7396
7712 8769 8815
6th Prize Rs.50/-
0025 1340 2456 3897 5586 7086 8456
0042 1363 2477 3942 5609 7265 8703
0088 1445 2627 4032 5669 7327 8845
0241 1473 2638 4062 5918 7458 8882
0353 1582 2754 4072 5921 7581 8893
0417 1604 2779 4115 5981 7605 9052
0427 1683 2908 4119 6140 7841 9340
0460 1748 2912 4166 6168 7856 9381
0491 1924 2936 4242 6175 7931 9729
0529 2136 3118 4265 6206 8015 9789
0759 2162 3233 4321 6239 8042
0935 2165 3374 4770 6271 8304
1105 2222 3479 4977 6416 8314
1194 2359 3625 5298 6567 8320
1254 2438 3691 5424 7025 8401

DAY - KUIL SERIES Dr No:168
1st Prize Rs.100000/- 637945
2nd Prize Rs.7000/- 36181
3rd Prize Rs.3500/-
01805 09572 14988 21433 30092
35991 46656 50801 55840 70736
4th Prize Rs.200/-
3995 4652 4961 5958 6325 6567 6844
8024 8278 9526
5th Prize Rs.100/-
0231 3871 4315 4680 5205 5948 6612
7771 8306 8849
6th Prize Rs.50/-
0041 1730 3341 5082 6048 7241 8783
0055 1971 3398 5147 6143 7316 8893
0085 1990 3497 5207 6203 7476 8927
0227 2004 3595 5244 6310 7601 8994
0325 2018 3622 5323 6464 7674 9019
0461 2019 3626 5374 6543 7716 9136
0513 2201 3828 5463 6628 7778 9142
0781 2371 3876 5469 6811 7854 9599
0864 2615 4051 5517 6826 8147 9706
0899 2639 4104 5641 6949 8349 9707
0966 2789 4143 5770 6980 8417
1187 2916 4324 5871 7017 8509
1300 2946 4337 5932 7024 8511
1495 3133 4559 5935 7030 8622
1625 3244 4783 5946 7144 8733

## ROSA DEER GOLD FRIDAY
DrawDate on:06/01/23

DAY - ROSA SERIES Dr No:168
1st Prize Rs.100000/- 291364
2nd Prize Rs.7000/- 50282
3rd Prize Rs.3500/-
04808 09026 17191 18506 61634
65388 77360 79903 90358 97061
4th Prize Rs.200/-
0244 1305 2598 2993 3480 4770 7849
7983 9306 9539
5th Prize Rs.100/-
2284 2593 3473 4640 6477 7189 7402
7956 8140 9512
6th Prize Rs.50/-
0038 1538 3242 4697 6152 7672 8955
0304 1572 3365 4826 6183 7681 8970
0321 1645 3422 4859 6415 7710 9011
0378 1775 3474 4948 6546 7778 9514
0537 1950 3496 5236 6716 7780 9584
0560 2033 3499 5268 6768 7863 9590
0719 2049 3655 5291 7010 7990 9758
0746 2241 3667 5312 7074 8333 9813
0858 2326 3776 5482 7179 8355 9943
0867 2520 4185 5555 7180 8466 9945
0956 2635 4232 5557 7310 8570
1130 2772 4295 5770 7380 8602
1365 2813 4437 5853 7399 8865
1378 2996 4523 6074 7435 8871
1499 3129 4634 6138 7514 8917

DAY - DEER SERIES Dr No:168
1st Prize Rs.100000/- 469637
2nd Prize Rs.7000/- 81859
3rd Prize Rs.3500/-
04924 11083 13076 25120 58044
62045 64704 67466 73805 96263
4th Prize Rs.200/-
0116 2661 2871 3385 3710 5983 6614
6961 8716 9180
5th Prize Rs.100/-
0087 1579 1686 2206 2900 3715 4448
5689 6691 7051
6th Prize Rs.50/-
0025 1920 3600 4887 6474 7897 9222
0045 1956 3644 5010 6675 7930 9229
0290 1965 4018 5101 7079 7940 9312
0437 1983 4148 5102 7143 7964 9390
0498 2273 4210 5192 7269 8227 9393
0666 2436 4214 5193 7285 8319 9579
0940 2642 4233 5203 7309 8339 9618
1272 2808 4314 5289 7311 8410 9753
1301 2823 4321 5510 7330 8463 9764
1321 2903 4430 5630 7372 8677 9897
1572 2993 4483 5700 7395 8679
1715 3090 4687 5724 7447 8840
1766 3227 4747 6131 7602 8855
1797 3267 4791 6296 7689 8943
1849 3414 4853 6448 7808 9197

## THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:06/01/23

DAY - THANGAM SERIES Dr No:168
1st Prize Rs.100000/- 947842
2nd Prize Rs.7000/- 99271
3rd Prize Rs.3500/-
04136 15986 16778 19248 32394
59737 61154 62140 79778 87688
4th Prize Rs.200/-
3974 6215 6885 7053 7099 7476 7799
8125 9489 9851
5th Prize Rs.100/-
0918 1268 2620 3886 3919 5451 5856
8355 9598 9685
6th Prize Rs.50/-
0030 1967 2757 3994 5662 7330 8749
0113 1997 2833 4250 5868 7343 8961
0137 2045 2862 4252 5946 7598 9076
0326 2050 2902 4283 6009 7676 9099
0399 2091 2953 4321 6251 7780 9310
0588 2213 3077 4530 6622 8175 9344
0991 2287 3353 4957 6695 8254 9416
1039 2418 3530 5107 6861 8277 9446
1065 2471 3569 5305 6869 8296 9960
1415 2557 3643 5313 6993 8299 9962
1573 2572 3683 5339 7139 8301
1601 2583 3688 5487 7164 8309
1650 2658 3727 5573 7271 8323
1793 2665 3761 5583 7272 8412
1807 2668 3828 5605 7327 8628

DAY - VAIRAM SERIES Dr No:27
1st Prize Rs.50000/- 232876
2nd Prize Rs.7000/- 75628
3rd Prize Rs.3500/-
14742 29284 33435 41640 52700
69973 83305 91295 93693 97577
4th Prize Rs.200/-
0045 1015 2302 2748 3774 3856 5265
5722 6981 7688
5th Prize Rs.100/-
1928 2939 3306 4077 4929 5532 6104
6187 7373 9616
6th Prize Rs.50/-
0044 1689 2730 4455 5824 7029 9425
0194 1727 2809 4507 5982 7082 9512
0446 1749 2814 4561 6000 7407 9714
0474 1783 2857 4613 6043 7493 9741
0606 1826 2933 4978 6139 7519 9759
0636 1909 3012 5052 6151 7614 9773
0654 1936 3097 5060 6243 7674 9802
0780 2201 3455 5082 6393 7827 9883
0869 2251 3491 5223 6477 7911 9886
1072 2393 3516 5305 6499 8060 9948
1146 2422 3968 5402 6525 8329
1304 2423 4236 5521 6550 8373
1329 2452 4260 5587 6602 8460
1366 2649 4268 5808 6658 8962
1645 2693 4435 5818 6853 9355

## NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:06/01/23

DAY - NALLANERAM SERIES Dr No:168
1st Prize Rs.50000/- 569507
2nd Prize Rs.7000/- 81817
3rd Prize Rs.3500/-
04939 16771 25425 40592 47393
47541 51116 91676 96020 98273
4th Prize Rs.200/-
0765 1467 2133 3647 5553 6637 7194
7355 7699 7834
5th Prize Rs.100/-
0819 2347 2829 3481 6965 7310 7824
7863 7865 8269
6th Prize Rs.50/-
0006 0880 2235 3996 4752 6486 8742
0016 0910 2399 4101 4825 6647 8911
0130 1094 2423 4107 4841 6906 9052
0183 1132 2441 4206 4926 7098 9100
0265 1277 2621 4276 4942 7118 9120
0273 1289 2627 4323 4982 7125 9216
0278 1413 2712 4344 5472 7317 9329
0311 1485 2763 4439 5485 7505 9365
0361 1548 2820 4477 5539 7706 9673
0365 1575 3020 4518 5591 7997 9831
0368 1682 3043 4531 6002 8004
0431 1832 3405 4561 6112 8346
0606 1899 3507 4640 6207 8545
0649 2053 3601 4676 6289 8582
0807 2177 3603 4704 6349 8682

DAY - MANI SERIES Dr No:27
1st Prize Rs.50000/- 741789
2nd Prize Rs.7000/- 50724
3rd Prize Rs.3500/-
03762 33675 50692 68155 71673
73336 77259 78811 83784 98426
4th Prize Rs.200/-
0032 0792 1199 1395 3230 3588 3948
7159 7489 8107
5th Prize Rs.100/-
1553 1699 3885 4148 5283 5507 6249
6735 7592 8484
6th Prize Rs.50/-
0122 1148 2536 3780 5152 6818 8821
0123 1253 2588 3805 5165 7289 8873
0189 1433 2684 3975 5208 7437 8887
0213 1467 2703 4020 5363 7727 9116
0262 1522 2881 4037 5491 7728 9643
0378 1788 2940 4038 5582 7736 9650
0574 1832 3112 4061 5901 8073 9733
0599 1839 3264 4079 5957 8208 9825
0603 1970 3381 4230 5980 8289 9862
0669 2099 3617 4345 6292 8311 9938
0693 2135 3618 4364 6422 8323
0747 2258 3635 4528 6476 8325
1043 2392 3639 4737 6488 8353
1081 2406 3685 4997 6689 8708
1127 2495 3734 5027 6804 8816

## KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:06/01/23

DAY - KUMARAN SERIES Dr No:168
1st Prize Rs.50000/- 632200
2nd Prize Rs.7000/- 45192
3rd Prize Rs.3500/-
03686 03778 07014 07105 25944
48474 49188 52459 74510 86046
4th Prize Rs.200/-
0698 3536 3539 3691 4064 4382 6858
7097 7211 8507
5th Prize Rs.100/-
1176 2655 3374 5138 5333 5496 6051
6544 7113 8851
6th Prize Rs.50/-
0068 1912 2944 4482 6069 7987 9074
0270 2159 3237 4598 6079 8042 9175
0540 2311 3286 4602 6165 8057 9287
0569 2313 3355 5001 6196 8155 9332
0744 2541 3421 5036 6256 8181 9507
0831 2558 3623 5041 6508 8213 9527
0915 2564 3809 5052 6694 8265 9573
1175 2681 3925 5065 6746 8375 9631
1230 2697 4027 5098 7060 8458 9832
1273 2699 4063 5285 7215 8475 9838
1286 2753 4129 5354 7237 8524
1475 2787 4193 5481 7250 8624
1651 2789 4194 5655 7255 8938
1778 2796 4356 5710 7405 8980
1800 2826 4455 5792 7799 9042

DAY - VISHNU SERIES Dr No:168
1st Prize Rs.50000/- 256277
2nd Prize Rs.7000/- 67700
3rd Prize Rs.3500/-
14300 16703 30938 34149 43257
44876 46047 60250 79384 91117
4th Prize Rs.200/-
1809 2944 3384 3535 4013 5361 6189
7217 7585 8917
5th Prize Rs.100/-
0305 0469 2336 4113 6245 6456 6909
8013 9207 9225
6th Prize Rs.50/-
0150 1975 3213 4842 6069 6988 8651
0243 2031 3302 4863 6117 6989 8741
0485 2108 3313 4873 6244 7026 8903
0502 2149 3415 4882 6276 7150 8923
0590 2437 3736 4949 6300 7490 9009
0787 2491 4007 5047 6326 7741 9150
1224 2653 4047 5101 6475 7799 9266
1271 2669 4097 5240 6513 7932 9638
1277 2722 4174 5254 6563 7945 9674
1554 2767 4206 5435 6565 8179 9774
1651 2768 4288 5503 6650 8236
1670 2861 4343 5658 6690 8241
1760 2945 4603 5870 6778 8384
1836 3114 4700 5891 6880 8488
1947 3180 4807 5998 6923 8581

## SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:06/01/23

SWARNALAXMI SERIES Dr No:168
1st Prize Rs.50000/- 948739
2nd Prize Rs.7000/- 61699
3rd Prize Rs.3500/-
15543 26940 37718 48116 59338
61220 72548 83428 83666 94225
4th Prize Rs.200/-
0238 0763 0792 1331 1473 1584 1816
5960 8389 8691
5th Prize Rs.100/-
0407 0476 2312 4645 4802 5522 6249
7287 9153 9159
6th Prize Rs.50/-
0136 1314 2966 4562 6218 8055 9039
0147 1355 2993 4722 6285 8065 9264
0206 1497 3023 4919 6484 8080 9297
0242 1557 3031 4964 6553 8244 9429
0391 1578 3184 5173 6962 8255 9512
0562 1601 3236 5474 7017 8416 9660
0621 1655 3269 5574 7026 8458 9701
0751 1711 3290 5596 7290 8472 9839
0936 1780 3435 5601 7537 8489 9847
1029 1786 3456 5719 7567 8513 9954
1088 1866 3940 5728 7849 8568
1114 2125 4077 6018 7855 8585
1176 2269 4218 6095 7904 8619
1219 2647 4235 6195 7924 8749
1237 2769 4305 6197 8001 8927

DAY - LION SERIES Dr No:27
1st Prize Rs.50000/- 836462
2nd Prize Rs.7000/- 58238
3rd Prize Rs.3500/-
14284 14915 25676 47273 58779
69427 71346 71801 82188 93738
4th Prize Rs.200/-
1012 3907 4852 5358 6461 6680 6868
8938 8988 9202
5th Prize Rs.100/-
1359 2522 2788 3681 5292 5912 6717
7494 7518 9192
6th Prize Rs.50/-
0094 1484 3177 4347 5867 7259 8674
0113 1577 3480 4348 5984 7533 8777
0206 1614 3504 4689 6030 7652 8935
0264 1835 3528 4698 6089 7663 8997
0287 1887 3600 4857 6149 7704 9149
0655 1927 3602 4941 6150 8068 9286
0716 2004 3604 4973 6233 8072 9398
0770 2018 3620 5008 6535 8085 9548
0813 2043 3705 5134 6657 8192 9716
0906 2128 3901 5399 6663 8278 9809
0994 2133 3984 5486 6719 8309
1015 2176 4048 5501 6863 8410
1069 2484 4090 5624 6872 8514
1207 2659 4158 5737 7057 8638
1295 3097 4294 5797 7256 8654



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర మున్సిపల్‌శాఖ స్పెషల్ సీఎస్ శ్రీలక్ష్మి

## విశాఖలో జి-20 వర్కింగ్ గ్రూప్ ఏర్పాటుపై సమావేశం

**సచివాలయం, జనవరి 6 ప్రభాతవార్త:** జి-20 అధ్యక్ష దేశంగా భారత్ బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో ఈ సంవత్సరం సెప్టెంబర్ 9,10 తేదీల్లో ఢిల్లీలో సదస్సు జరగనుంది. దీనిలో భాగంగా సీఏంజిసీఏ ఆదేశం మేరకు విశాఖపట్నంలో 2023 మార్చి 28, 29 తేదీలలో జరగనున్న జి20 దేశాల వర్కింగ్ గ్రూప్ మీటింగ్ నిర్వహించనున్నదైనందున రాష్ట్ర మున్సిపల్ శాఖ స్పెషల్ సీఎస్ శ్రీలక్ష్మి సచివాలయంలో అన్నారు. ఇక ఈ సదస్సుకు వేలాది మంది విదేశీ, స్వదేశీ ప్రతినిధులు హాజరు కానున్నారని విశాఖ వేదికగా జరనున్న ఈ సన్నాహక సదస్సులో వివిధ దేశాల ఆర్థిక మంత్రులు, సెంట్రల్ బ్యాంకు గవర్నర్లు పాల్గొంటారన్నారు. దీనికి తగ్గట్టుగా విశాఖ కేంద్రంగా అధికారులు అన్ని ఏర్పాట్లు చేసేందుకు విశాఖ ప్రభుత్వ అధికారులతో సచివాలయంలో సమావేశం నిర్వహించి ప్రభుత్వ శాఖల అధికా రులకు ఆదేశాలు జారీ చేశామని శ్రీలక్ష్మి అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అర్జెంటీనా, యునైటెడ్ కింగ్‌డం, బ్రెజిల్, కెనడా, అమెరికా, ఇటలీ, ఫ్రాన్స్, జర్మనీ, ఇండోనేషియా, సౌత్‌ఆఫ్రికా, జపాన్, మెక్సికో, సౌదీ అరేబియా, ఆస్ట్రేలియా మరి కొన్ని దేశాలు పాల్గొంటాయని తెలిపారు. ఈ సదస్సులో అన్ని దేశాల భావాలు తెలుగులోకి అనువదించి విదంగా ఏర్పాట్లు చేస్తున్నామని జాతీయ, విదేశీ మీడి యాకు సదస్సు జరుగుప్రాంతంలో తగుఏర్పాట్లు చేసేందుకు అధికారులకు సూచన లు చేసినట్లుతెలిపారు. ఈ సమావేశంలో టూరిజంశాఖ స్పెషల్ సీఎస్ రజత్‌భార్గవ్, విశాఖ నగర కమిషనర్ రాజబాబు తదితర ముఖ్య అధికారులు పాల్గొన్నారు.

# కక్షలు కార్పణ్యాలు తప్ప..వైఎస్సార్సీ పాలనలో సాధించిందేంటి?

### రాజకీయ కక్ష సాధింపుల్లో భాగంగానే 'గీతం' పై రాద్ధాంతం: అచ్చెన్నాయుడు



**మంగళగిరి, జనవరి 6, ప్రభాతవార్త:** గత మూడున్నర సంవత్సరాలుగా విశాఖలోని ప్రైవేటు,ప్రభుత్వ ఆస్తుల్ని చెప్పుచేతల్లో పెట్టుకుంటున్న జగన్‌రెడ్డి..ఆయనలో భాగ గానే గీతం విద్యాసంస్థలపై ఆరోపణలుచేస్తూ ఆస్తి ధ్వం సాలకు పాల్పడుతున్నారని కింజరాపు అచ్చెన్నాయుడు విమర్శించారు.గతంలో గీతం యూనివర్సిటీ ప్రభుత్వ భూములను ఆక్రమించుకుందని చెప్పి ఏమీ తేల్చలేదు.ఇప్పుడు మరోసారి ఆక్రమణల ఆరోపణలతో గీతం వర్సిటీ భూముల్ని స్వాధీనం చేసుకు నేందుకు ప్రయత్ని స్తున్నారని ఆరోపించారు. జగన్‌రెడ్డి వతనం ప్రారంభం భూములు, ప్రజల్లో తీవ్ర మైన వ్యతిరేకత వచ్చిందన్నారు.తెలుగుదేశం పార్టీకి ప్రజల్లో మద్దతు పెరగడంతో జగన్‌రెడ్డి ఫ్రస్టేషన్‌ప్పీక్‌కు చేరిందని చెప్పారు.విశాఖలో వేలకోట్ల విలువైన ప్రభు త్వ,ప్రైవేటు భూముల్ని కబ్జా చేసిన జగన్‌రెడ్డి ఇప్పుడు ప్రత్యర్థుల భూముల్ని కూడా సొంతం చేసేందుకు ఏకంగా అధికారులను వాడుకుంటు న్నాడని విమర్శించారు.గీతం యూనివర్సిటీపై చేసే ఆరోపణలు ముమ్మాటికి రాజకీయ కక్షసాధింపు వర్గంలో భాగంగా చేసినవేనే అని స్పష్టంచేశారు.నిజంగా ఆక్ర మణలు ఉంటే నోటీసులిచ్చి తర్వాత చర్యలకు దిగాలి.నోటీసులు కూడా ఇవ్వకుండా సర్వేలు చేయడం,కంచెలు వేయడం రాజకీయ కక్ష సాధింపులే అన్నారు.రాజధాని పేరుతో ప్రశాంత విశాఖను ఫ్యాక్షన్ కేంద్రంగా మార్చారని,భూ కబ్జాలు,ఆక్రమణలు, సెటిల్‌మెంట్లకు కేంద్రంగా తయారుచేశారన్నారు.జీవో నెం.1 పేరుతో ప్రజాస్వామ్య స్ఫూర్తికి జగన్‌రెడ్డితూట్లు పొడుస్తూ చేస్తున్న అప్రజాస్వామిక,నియంతృత్వ పాల నపై ప్రజల్లో తిరుగుబాటు మొదలైందన్నారు.జీవో పేరుతోచంద్రబాబు నాయుడు సభల ను అడ్డుకోవడం,వైసీపీ నేతల సభలు,ర్యాలీలకు రెడ్ కార్పెట్‌వేయడంపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత మొదలైందని చెప్పుకొచ్చారు.ఈ అరాచక పాలనకు ప్రజల దృష్టి మరల్చడంకోసమే ఈరోజు గీతంవర్సిటీపై పడ్డారని తెలిపారు.జగన్ రెడ్డి.ఇలాంటి ఎన్నిఆరోపణలు చేసినా,నిందలేసినా వచ్చేఎన్నికల్లో నిన్నూ,నీ పార్టీని కట్టకట్టిబంగాళాఖాతంలో పడేయడం తధ్యమని అచ్చెన్నాయుడు అన్నారు.

# న్యాయవ్యవస్థకే ప్రతిష్టాత్మకం మంత్రి కాకాణి కేసు

## మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

**నెల్లూరు, జనవరి 6, ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరా ములు నెల్లూరు జిల్లా కోర్టులో మంత్రి కాకాణి గోవ ర్ధన్‌రెడ్డిపై ఉన్న కేసుకు సంబంధించిన ఫైలు దొంగతనం ఘటన న్యాయ వ్యవస్థకే ప్రతిష్టాత్మ కంగా మారిందని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఇచ్చిన రాతపూర్వక సమాధానం తీసుకుంటున్నా మన్నారన్నారు. పాత ఇనుము దొంగతనానికి వచ్చా రని, కుక్కలు మొరిగాయని, వాటి అరుపులకు భయపడిన దొంగలు కోర్టు భవనంలోకి వెళ్లి కాకాణి


శుక్రవారం నెల్లూరులో మీడియాతో మాట్లాడుతున్న మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

నెల్లూరు నగరంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశ చరిత్రలోనే తొలిసారి ఈ కేసులో సీబీఐ న్యాయం చేస్తుందని తాను నమ్ముతున్నానన్నారు. 17 కోర్టులు, 15వేలకు పైగా ఫైళ్లు, పదుల సంఖ్యలో బీరువాలు, వాటిలో వందల సంఖ్యలో ఫైళ్లు ఉండగా గంజాయి తాగి రోడ్డు పక్కన నిద్రించే వాళ్లు కాకాణి గోవర్ధన్‌రెడ్డి కేసు ఫైలును మాత్రమే ఎత్తుకెళ్లారని అని చెప్పారు. సామాన్య మానవునికి కూడా ఈ దొంగతనం ఎవరు చేయించారో స్పష్టంగా అర్ధమవుతోం దన్నారు. కోర్టులో సాక్ష్యాధారాలను మాయం చేసిన వారు చేయించిన వారు శిక్ష అనుభవించక తప్పదని పేర్కొన్నారు. చెన్నై నుంచి వచ్చిన సీబీఐ ఎస్పీ నిర్మలాదేవి, ఏఎస్పీ అనంతకృష్ణన్ తనను పిలిపించి గంట పది నిమిషాల పాటు మాట్లాడారని కోర్టులో జరిగిన ఫైల్ దొంగతనం, నకిలీ డాక్యు మెంట్ల విషయంలో వారి అనుమానాలను నివృత్తి చేశానని చెప్పారు. తనను సోమవారం లేదా మంగళవారం మళ్లీ పిలిచి అధికారికంగా నోటీసులు

కేసు ఫైలు ఎత్తేశారని ఎస్పీ విజయరావు చెప్పడం హాస్యాస్పదమని చెప్పారు. గంజాయి సేవించి రోడ్డు పక్కన మార్జిన్‌లో నిద్రించే నిరక్షరాస్యులు కోర్టులోని వేలాది ఫైళ్లలో కేవలం కాకాణి ఫైల్‌ను మాత్రమే తీసుకుని పోయారని అని వ్యంగాస్త్రాలు విసిరారు. ఇంత ముఖ్యమైన కేసులో ఫైలు దొంగ తనం జరిగితే నెల్లూరు పోలీసులు కనీసం వేలి ముద్రలు, పాదముద్రలు సేకరించలేదని, డాగ్ స్క్వాడ్‌ను పిలిపించలేదని సాక్షాత్తు జిల్లా న్యాయ మూర్తి హైకోర్టుకు ఇచ్చిన నివేదికలో పేర్కొన్నారు. ఈ విషయం విచారణ జరిపిన పోలీసులకు సిగ్గుచేటని అన్నారు. ఇది రెండుపార్టీల మధ్య, ఇద్దరు వ్యక్తుల మధ్య కేసు కాదు, న్యాయస్థానానికి, నిందితులకు మధ్య జరుగుతున్న ప్రతిష్టాత్మక కేసు అని పేర్కొ న్నారు. ఢిల్లీలో ఉపహార్ థియేటర్ కేసు తరహాలో అసలు నేరం కన్నా సాక్ష్యాధారాలు మాయం చేసి నందుకే ఎక్కువ శిక్ష పడుతుందని తాము గట్టిగా నమ్ముతున్నామని చెప్పారు. కోర్టులో సాక్ష్యాధారాల ను మాయం చేయడం ద్వారా తప్పు చేసినోళ్లను

ఎవరూ కాపాడలేరని స్పష్టం చేశారు. తన కుటుంబ పరువు ప్రతిష్టలను దెబ్బ తీసేందుకు అప్పుడు నకిలీ పత్రాలు తయారు చేయించారు. ఇప్పుడు సాక్ష్యాధారాలు మాయంచేశారని, కోర్టులోనే సాక్ష్యా లు మాయమైతే ఇక రక్షణ ఎక్కడ ఉంటుందని ప్రశ్నించారు. సామాన్యుడు తనకు అన్యాయం జరి గితే దేవస్థానం లాంటి కోర్టును ఆశ్రయిస్తారు. ఆ కోర్టులోనే సాక్ష్యాలు ఎత్తేస్తే ఇక దేవుడే దిక్కని చెప్పారు. జిల్లా కోర్టు సముదాయంలో 17 కోర్టులు ఉన్నాయి. అందులో 15వేల నుంచి 20వేల వరకు ఫైళ్లు ఉంటాయి. కుక్కలు అరవగానే కాకాణి కేసు ఫైలు ఉన్న కోర్టు భవనంలోకే దొంగలు వెళ్లడం.. అక్కడ అనేక బీరువాలు ఉన్నా ఆ ఫైలు ఉన్న బీరువానే ఓపెన్ చేయడం, ఆ బీరువాలోనే అనేక ఫైళ్లు ఉన్నా కాకాణి ఫైలు మాత్రమే టచ్ చేయడం, అంతా మిస్టీరియస్‌గా ఉందన్నారు. ఒక రాజకీయ ప్రత్యర్థిని శత్రువుగా భావించి ఆయనకు మంత్రి పదవి రాకూడదనే కుట్రతో ఏకంగా కుటుంబంపైనే తప్పుడు పత్రాలతో ఆరోపణలు చేయడం దేశ చరిత్రలో ఇదే ప్రథమమన్నారు.

ప్రజా ప్రతినిధు లపైన ఉన్న కేసుల విచారణను త్వరితగతిన పూర్తి చేయాలని సుప్రీం కోర్టు ఆదేశించింది. ఈ క్రమంలో విచారణ మొదలై శిక్ష పడుతుందనే భయంతోనే కుక్కలు మొరిగాయి.. దొంగలు పడ్డారు విచారణ ఫైలు లేకపోయింద న్నారు. కాకాణి గోవర్ధన్‌రెడ్డికి ఇలాంటివి మామూలేనని, గతంలో నకిలీ మద్యం కేసులో ఆయన సహ నిందితులంతా జైలుకెళ్లారని ఆయన తప్పించుకున్నారు. నకిలీ డాక్యుమెంట్ల కేసు లోనూ అంతే నంబరు, నకిలీ మద్యం కేసులో ఇం టర్నేషనల్ స్మగ్లర్ అప్పా కాకాణికి సహనింది తుడు. కాకాణి కేసుకు సంబంధించిన రిమాండ్‌లో ఉంటూ చనిపోయాడని గుర్తు చేశారు. ఆ కేసులో మిగిలిన నిందితులు కూడా పాండిచ్చేరి, బెంగ ళూరు, గోవాలో మద్యం మాఫియా డాన్లు, పెద్ద పెద్ద మాఫియా డాన్లకు సహ నిందితుడైన కాకాణి అత్యంత శక్తివంతుడన్నారు.

# విద్యారంగంలో జవహర్ భారతికి ప్రత్యేకత స్థానం


మాట్లాడుతున్న కొమ్మినేని శ్రీనివాసరావు

**కావలి(నెల్లూరు), జనవరి 6 ప్రభాతవార్త:** విద్యా రంగంలో శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని కావలి జవహర్ భారతి విద్యాసంస్థలు ప్రత్యేకతను సంతరించుకున్నాయని రాష్ట్ర ప్రెస్ అకాడమి చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం కావలి జవహర్ భారతిజూనియర్ కళాశాలలో ఏర్పా టు చేసిన విద్యార్థుల ముఖాముఖి కార్యక్రమం లో పాల్గొన్నారు. విశ్వోదయ, జవహర్ భారతి విద్యా సంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ దొడ్ల రామ చంద్రారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివా ళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డారు. ఎంతో ఘన చరిత్ర కలిగిన కావలి జవహర్ భారతి విద్యాసంస్థల్ని సందర్శించడం చాలా సం తోషంగా వుందన్నారు. డాక్టర్ వైఎస్ఆర్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ పురస్కారం ఈ కళాశాలకు లభించడం ఎంతైనా అభినందనీయమన్నారు. విశ్వోదయ, జవహర్ భారతి రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ వంద ఎకరాలు స్థలంలో బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల, రెండు ఇంజనీరింగ్ కళాశాలలతో జవ హర్ భారతి విద్యాసంస్థలు విద్యార్థులకు సేవలందిస్తున్నాయన్నారు.

**సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో విలువైనది:** సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో విలువైన దని, ఎటువంటి పక్షపాత ధోరణి లేకుండా వాస్త వాలు ప్రతిబించేలా వార్తలు రాయాలని రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు తెలి పారు. శుక్రవారం ఆయనను కావలిలో కలిసిన జర్నలిస్టులతో మాట్లాడారు. జర్నలిజం పేరుతో వ్యక్తిగత విధ్వంసకర దాడి సరికాదన్నారు. సమా జంలో స్వచ్ఛందంగా సేవ చేసే సేవకులు జర్న లిస్టులు అని కొనియాడారు. కొంతమంది జర్నలి స్టులు తమకు జీతాలు లేవని, ప్రభుత్వ పథకాలు అందడంలేదని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. జీతా లు ఇవ్వకపోతే ఎందుకు పనిచేస్తున్నారని ఆయన ఎదురుదాడి చేశారు.

# కన్నుల పండువగా నటరాజస్వామికి షోడషాభిషేకాలు

## శ్రీకాళహస్తీశ్వరాలయంలో అరుద్ర అభిషేకాలు

**శ్రీకాళహస్తి,జనవరి 6 ప్రభాతవార్త:** ముల్లోకాల్ని ఏలే ముక్కంటీశుని జన్మనక్షత్రం సందర్భంగా శుక్రవారం శ్రీకా ళహస్తీశ్వరాలయంలో విశేష పూజలతో స్వామిఅమ్మవార్లను భక్తులు దర్శించుకున్నారు. సాధారణంగా ప్రతి ఏడాది ముక్కోటికి తరువాతే ఆరుద్రనక్షత్రం' వస్తుంది.ఈ ఏడాది దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి ప్రీతి పాత్రమైన శుక్రవారం రావటంతో విశేషత చోటు చేసుకుంది. సాధా రణంగా శుక్రవారం ఆలయం భక్తులతో కిట కిట లాడు తుంది. ఆరుద్ర రావటంతో స్థానిక భక్తులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు. ఆరుద్ర రోజున ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు.

**ఉద్దిపిండి లింగానికి నేయ్యాభిషేకం:** శ్రీకాళహస్తీశ్వరా లయంలో వెలసిన స్వయంభువు వాయులింగేశ్వరుని జన్మదిన సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు ఏర్పాటు చేసారు. ఈ రోజు మహాశివరాత్రికన్నా ప్రాధాన్యత సంత రించుకుంది. వేకువ జామున స్వామి గర్భాలయంలో ఉద్దిపిండితో అర్చకులు లింగాకారాన్ని తీర్చి దిద్దారు. భక్తిశ్ర ద్దలతో ఉద్దిపిండి లింగానికి నేతితో అభిషేకాలు జరిపారు. ఆరుద్ర సందర్భంగా స్వామి అమ్మవార్లకు భక్తుల అభిషేక సేవల్ని రద్దు చేశారు. దేవస్థానమే సేవల్ని నిర్వహించింది. ఉదయం నుంచి ఆలయంలో భక్తులు సంబరాలు జరు పుకున్నారు. వేకువ జాము 3గంటలకు జే గంట, 3.30 గంటలకు మంగళవాయిద్యాలు నిర్వహించారు. 3.45 గంటలకు తిరుమంజనం, 4గంటలకు గోపూజను నిర్వ హించి భక్తులకు సర్వదర్శనానికి అనుమతించారు. 4.30


అభిషేకాల అనంతరం హారతి ఇస్తున్న దృశ్యం. పాల్గొన్న ఆలయ చైర్మన్, ఆర్డీవో తదితరులు

గంటలకు స్వామి గర్భగుడిలో లింగోద్భవ అభిషేకం నిర్వ హించారు.ఈ అభిషేకం మహాశివరాత్రి నాడు నిర్వహించే 11వ కాలాభిషేకం దర్శనం కన్నా శ్రేష్టమని అర్చకులు తెలి పారు. తరువాత స్వామి గర్భగుడిలో వెలసిన మూలవి రాట్టుకు నైవేద్యదీపారాధనలు జరిపారు. ఇఓ వికె సాగర్ బాబూ సూచనలతో ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరుతారక శ్రీనివాసులు, శ్రీకాళహస్తి ఆర్డీవో కెఎస్.రామారావు పూజల్లో పాల్గొ న్నారు.ఏర్పాట్లను ఎఇఓ సతీష్‌మాలిక్,శ్రీనివాసులు రాజు టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్ పర్యవేక్షణలో కార్యక్ర మాలు జరిగాయి.


**నటరాజునికి షోడషాభిషేకాలు:** శివుడు అభిషేక ప్రియు డు, నాట్యప్రియుడంటారు.అందుకే కైలాసనాధునికి నట రాజు అనే పేరుకూడా ఉంది. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన శివకామి సమేత నటరాజస్వామికి ఆరుద్రనక్షత్రం సందర్భంగా అర్చకులు సూరి గురుకుల్ సారథ్యంలో షోడషాభిషేకాలు నిర్వహించారు.ఆలయ అభిషేక గురు కుల్ డాక్టర్ స్వామినాధన్ శాస్త్రోక్తంగా పూజలు నిర్వహి స్తుండగా ఉప ప్రధానార్చకులు కరుణాకరుగురుకుల్ సహకరించారు. ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి వేదమంత్రాలను పఠించారు. మొదట పాలాభిషేకం, తరు వాత గంధం, పన్నీరు. పెరుగు, టెంకాయనీళ్ళు, పసుపు, విభూది ఇలా 16 రకాల అభిషేకాల్ని సూరి గురకుల్ పర్యవేక్షణలో నిర్వహించారు. వేదపండితులు వేదమం త్రాల్ని చదువుతూ సంకల్పం చేయగా శనీశ్వరస్వామి ఆలయం ఎదురుగా నటరాజస్వామికి షోడషాభిషేకాలు నిర్వహించారు.ఈ కార్యక్రమాలకు స్థానిక భక్తులే కాకుండా పొరుగురాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు కూడా పాలొ న్నారు. అనంతరం చక్కగా శివకామిని సమేత నటరాజ స్వామిని అలంకరించి ఆలయంలోనే ఊరేగించారు.ఈ కార్యక్రమాలను ఆలయ అభిషేక గురుకుల్ డాక్టర్ స్వామినాధన్ హోమాలు నిర్వహించగా ఆలయ ఉపప్ర ధానార్చకులు సంబంధ గురుకుల్, కరుణాకర్‌ల పర్యవే క్షణలో నిర్వహించారు.సూపరింటెండెంట్ లోకేష్‌రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్, దఫేదార్ తదితరులు హాజరయ్యారు.

**ఉయ్యాల సేవ:** ఆరుద్ర నక్షత్రం సందర్భంగా ఆలయంలో స్వామి అమ్మవార్లకు వేడినీళ్ళ అభిషేకమే కాకుండా అమ్మవారి సన్నిధిలో ఉత్సవర్లకు ఉయ్యాల సేవను నిర్వహించారు. తరువాత నిత్యఉత్సవాన్ని ఆలయం చుట్టూ నైవేద్యాల్ని సమర్పించారు. మధ్యాహ్నం ఉచ్చికా లాభిషేకం నిర్వహించారు. సాయంత్రం ప్రదోష కాలా భిషేకం దీపారాధన జరిపారు.ఈ కార్యక్రమాలను ఆల యార్చకులు కరుణాకర్ గురుకుల్ సారథ్యంలో నిర్వహించారు.

# నాలుగో రోజు తగ్గిన వైకుంఠద్వార దర్శనం భక్తులు

## 29,900మంది దర్శనం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** వైష్ణవాలయాలలో అత్యం త పవిత్రమైన, ఎంతో ప్రాధాన్యత ఉన్న వైకుంఠద్వార దర్శనానికి భక్తులు భారీగా తరలిరావడం జరుగుతుంది. ఇదే తరహాలో తిరుమల ఆలయం లోనూ వైకుంఠద్వార దర్శనం కోసం సామాన్యభక్తులేగాక ప్రముఖులు కూడా భారీగా కొండపైకి వచ్చి పవిత్రమైన ఘడియల్లో సాక్షాత్తు శ్రీవేంకటేశ్వరస్వామి మూలవిరాట్టుతోబాటు వైకుంఠ దర్శనం చేసుకోవడం పరిపాటి. గత ఏడాది నుండి తిరు మల ఆలయంలోనూ వైకుంఠద్వార దర్శనం పదిరోజులు పాటు భక్తులకు టిటిడి అధికారులు అమలుచేస్తున్నారు. ఈ ఏడాది కూడా అదే విధానాన్ని అమలుచేస్తూ వైకుంఠ దర్శనాలకోసం ముందుగానే ఆన్‌లైన్‌లో రోజుకు 27వేల టిక్కెట్లు వరకు 300రూపాయలు(25వేలుటిక్కెట్లు), శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్(రూ.10,500వేలు ) 2వేలు టిక్కెట్లు, ఆఫ్‌లైన్‌లో రోజుకు 50వేల ఉచిత టైమ్‌స్లాట్ టోకెన్లు జారీ జరిగింది. ఈ టిక్కెట్లు, టోకెన్లు అందుకున్న భక్తులు కలియుగవైకుంఠం తిరుమలకొండకు చేరుకుని వైకుంఠ ద్వార దర్శనం చేసుకోవాలి. కానీ టిటిడి అధికారుల అం చనాలకు(రోజుకుసరాసరి 80వేలమంది భక్తులకు దర్శనం) భిన్నంగా గత రెండురోజులుగా వెంకన్న భక్తుల నుంచి



స్పందన లేకపోతోంది. పదిరోజుల వైకుంఠద్వార దర్శనా లకు సంబంధించి జనవరి 2వతేదీ తొలిరోజు వైకుంఠ ఏకాదశిన 69,414మంది భక్తులను అనుమతించి, దర్శ నం చేయించగా 2వ రోజు వైకుంఠ ద్వాదశిరోజు 71,924 మంది భక్తులు పవిత్రమైన వైకుంఠద్వార దర్శనం చేసు కున్నారు. 3వరోజు 4వతేదీ 61,116మంది, 5వరోజు 5వతేదీ వైకుంఠదర్శనం చేసుకున్న భక్తుల సంఖ్య 47,781మంది మాత్రమే నమోదుకావడం కొసమెరుపు. ఇదిలా ఉండగా శుక్రవారం సాయంత్రం 6గంటల వరకు 29,900మంది భక్తులు మాత్రమే ఆలయంలోనికి చేరు కుని వైకుంఠద్వార దర్శనం చేసుకోగలిగారు. అర్ధరాత్రి వరకు సరాసరి గంటకు 4వేలమందిని అనుమతించి దర్శనం కల్పించినా మరో 25వేలమంది వరకు భక్తులకు వైకుంఠ దర్శనం కల్పించగలుగుతారు. సరాసరి 55వేల మంది వరకు ఉండవచ్చని టిటిడి వర్గాల అంచనా వేస్తు న్నారు. అయినా రోజుకు 80వేల మంది భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం చేయించేలా టిటిడి అధికారులు అంచనా వేసి తదనుగుణంగా ఏర్పాట్లు చేసినా భక్తుల నుంచి స్పం దన కనిపించకపోవడం మాత్రం టిటిడి వర్గాలను ఆలోచన చేయిస్తోంది.ఇప్పటికే ఐదురోజులకు భక్తుల సంఖ్య తగ్గడం గమనిస్తే 11వతేదీ వరకు మరో ఐదురోజులు తిరుమలకు చేరుకోనున్న భక్తుల సంఖ్య ఎలా,ఎంతమంది ఉంటుం దనేది కూడా టిటిడి అంచనా వేయలేకపోతోంది. దీనికి తగ్గట్లు అన్ని రకాల దర్శనాలు రద్దు చేయడం, ప్రత్యేకించి సిఫార్సులేఖలపై విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు, శ్రీవాణి బ్రేక్ దర్శనాలు రద్దు చేయడంతో చాలావరకు భక్తులు చాంతాండంత బారులు తీరిన క్యూలైన్లలో నిలబడి దర్శన టోకెన్లు పొందడానికి సుముఖత చూపకపోవడం కూడా తెలుస్తోంది. ఈ పదిరోజులు జనవరి 11వరకు టిక్కెట్లు, టోకెన్లు ఉన్న వారికే వడ్డీకాసులవాని మూలవిరాట్టు దర్శ నంతో బాటు వైకుంఠ ద్వారదర్శనం చేసుకునే అవకాశం ఉండటం మరో విశేషం. ఈ నేపథ్యంలో టిటిడి వర్గాలు తీసుకున్న నిర్ణయాలతో భక్తులు కొండకు రాలేకపోతు న్నారా!? లేక గంటలుగంటలు నిరీక్షణకు వెనుకడుగువేసి వైకుంఠద్వార దర్శనాలపై ఆసక్తిచూపడం లేదా??అనేది అంచనావేయలేకపోతున్నారు. ఏది ఏమైనా ఈ ఏడాది 78వేల వరకు ముందుగానే జారీ చేసిన ఆన్‌లైన్‌లో టిక్కె ట్లు, ఆఫ్‌లైన్‌లో టోకెన్లు అందుకున్న భక్తులు తిరుమలకు చేరుకోలేకపోవడం వెనుక టిటిడి వర్గాలు ఆలోచన చేయా ల్సిన అవసరం ఏర్పడింది. వైకుంఠద్వార దర్శనాలు తొలి సారిగా పదిరోజులు పాటు తెరచి భక్తులను అనుమం తిచేలా గత ఏడాది టిటిడి పెద్దలు నిర్ణయం తీసుకున్నారు. గత ఏడాది కరోనా ప్రభావంతో రోజుకు పరిమితంగానే ఆన్‌లైన్‌లో టిక్కెట్లు,ఆఫ్‌లైన్‌లో టోకెన్లు జారీచేశారు. అప్ప టిపరిస్థితుల్లో భక్తుల్లో కూడా అంతంతమాత్రంగానే దర్శ నాలు చేసుకోవడంపై పెదవి విరిచారు. ఈ ఏడాది పూర్తిగా అందుకుభిన్నంగా వైకుంఠదర్శన టిక్కెట్లు అన్నీ దర్శనాలు కలిపి ముందుగానే 78వేల వరకు జారీచేసినా అందుకున్న భక్తులుకొండకు చేరుకోలేకపోతుండటం అధ్యయనం చేయా ల్సిన అవసరం ఉందనేది పలువురి అభిప్రాయం.



## 9న రూ.300 ప్రత్యేక దర్శనాల కోటా విడుదల

**తిరుమల ,జనవరి 6ప్రభాతవార్తప్రతినిధి:** ఏడు కొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనాలకు సంబం ధించి తిరుమల తిరుపతి దేవస్థానం ఈనెల 12వతేదీ నుంచి 31వరకు, తిరిగి రానున్న ఫిబ్ర వరి నెలకు సంబంధించిన 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశదర్శనాల టిక్కెట్లను 9వతేదీ సోమ వారం ఉదయం 10గంటలకు ఆన్‌లైన్‌లో విడు దల చేస్తోంది.రోజుకు 25వేల దర్శన టిక్కెట్లు భక్తులు ఆన్‌లైన్‌లోనే బుక్ చేసు కుని తమకు ఇష్టమైన రోజు దర్శనానికిరావాలనిటిటిడి విజ్ఞప్తి చేస్తోంది. ఇప్పటికే పది రోజుల వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి ఆన్‌లైన్‌లో జనవరి 11వ తేదీ వర కు ముందుగానే విడుదల చేసేసిన విషయం తెలిసిందే.భక్తులు 'తిరుపతి బాలా జీ.ఏపి.జివోవి,ఇన్'వెబ్‌సైట్‌ద్వారా బుక్‌చేసుకోవాలి.

**నేడు దివ్యాంగులు,వృద్ధులు దర్శనాల టిక్కెట్లు:** ఇదిలా ఉండగా జనవరి 12వతేదీ నుంచి పున:ప్రారంభించే వృద్ధులు, దివ్యాంగులు, వ్యాధులతో బాధపడేభక్తులకు కల్పించే ప్రత్యేక దర్శనాల టోకెన్లు శనివారం(నేడు)ఉదయం 9గంటలకు టిటిడి ఆన్ లైన్‌లో విడుదల చేస్తోంది. రోజుకు వెయ్యిమందిలెక్కన అనుమతినిస్తారు. ఈ టోకె న్లు ఆన్‌లైన్‌లో బుక్‌చేసుకునే సదుపాయం కల్పించారు.




# భక్తులకు అందుబాటులో గదులు

### తిరుమలలో ఆప్కాన్స్ అతిథి గృహం ప్రారంభం

**తిరుమల,జనవరి 6ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు విచ్చేసే భక్తులకు మరిన్ని గదులు అందుబాటులో తీసుకురావడానికి చూస్తున్నామని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి తెలిపారు. ఇప్పటికే కొండపై విశ్రాంతి గదులు, కాటేజీ గదులు ఆధునీకరణ పూర్తవుతోందని అన్నారు. తాజాగా శుక్రవారం తిరుమలలో పద్మావతి విశ్రాంతి ,విచారణ కార్యాలయం భవనా ల ప్రాంగణంలో ఆప్కాన్స్ సంస్థ నిర్మించిన అతిథిగృహాన్ని ఛైర్మన్ సుబ్బారెడ్డి ప్రారంభించారు. ఇందులో 12గదులు ఉన్నాయని, ఇవన్నీ భక్తులకు అందుబాటు లోకి వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టేట్ ఓఎస్‌డిమల్లికార్జున, రెవెన్యూ ఎఇఓ నారాయణ చౌదరి, ఆప్కాన్ సంస్థ మేనేజర్ రంగస్వామి పాల్గొన్నారు.

**నారాయణగిరి గదుల అద్దె పెంపు:** తిరుమలలో సామాన్యభక్తులు బసచేసే నారా యణగిరి విశ్రాంతి భవనాలు 1,2,3లోని అద్దె గదులను ఇటీవల టిటిడి ఆధునీకరిం చింది. తాజాగా గత ఐదురోజుల నుంచి ఇందులోని గదులకు అద్దెను భారీగా పెం చుతూ టిటిడి ఆదేశించి, అమలుచేస్తోంది. గత ఏడాది వరకు సామాన్యభక్తులకు అం దుబాటులో ఉన్న నారాయణగిరి విశ్రాంతి భవనాలు (ఎన్‌జిజిఐహెచ్)గదుల అద్దె 150 రూపాయలు నుంచి జిఎస్టీతో కలిపి పదిరెట్లు పెంచుతూ 1,700 రూపాయలు, నారాయణగిరి విశ్రాంతి భవనం4లో 750 రూపాయలు అద్దెఉన్న ఒక్కోగది 1,700 రూపాయలకు పెంచారు. కార్నర్ సూట్ గదులు 2,200 రూపాయలు అద్దెగా నిర్ణ యించారు. స్పెషల్ టైప్ కాటేజీలో గదుల అద్దెలను కూడా 750రూపాయల నుంచి 2,200రూపాయలకు టిటిడి పెంచింది. ఈ గదుల్లో గీజర్లు, మంచాలు, పరుపులు కూడా అన్నీ ఆధునికంగానే ఏర్పాటు చేశారు.




# తాతయ్యగుంట గంగమ్మ ఆలయ పునఃనిర్మాణానికి భారీ విరాళాలు

**తిరుపతి,జనవరి6ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి నగర గ్రామదేవతగా విరాజిల్లు తున్న తాతయ్యగుంట గంగమ్మ ఆలయ పునఃనిర్మాణం పనులు మొదలయ్యాయి. కొన్నివందలసంవత్సరాలచరిత్ర ఉన్న తాతయ్యగుంట గంగమ్మ సాక్షాత్తు శ్రీవేంకటే శ్వరస్వామి చెల్లెలుగా భావిస్తుంటారు. అంతటి మహిమాన్వితమైన గంగమ్మ ఆలయ పునఃనిర్మాణపనులకు భక్తులు తమవంతుగా విరాళాలిస్తున్నారు. తాజాగా శుక్రవారం ఉదయంఎంకె రుషిత 4.50లక్షలు రూపాయలు, సాయిరితేష్ 50వేల రూపాయలు విరాళాలు తిరుపతి ఎమ్మెల్యేభూమన కరుణాకర్‌రెడ్డి ద్వారా ఆలయానికి అందిం చారు.ఆలయ పునఃనిర్మాణ పనులకు ఈ విరాళాలను వినియోగించుకోవాలని దాత లు ఆలయ ఛైర్మన్ గోపీయాదవ్, ఆలయ ఇఓ ఎం.మునికృష్ణయ్యకు తెలిపారు.

# హెచ్‌ఆర్‌సికి సంక్రాంతి సెలవులు

కర్నూలు, జనవరి 6, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌కు సంక్రాంతి సెలవులను కమిషన్ కార్యదర్శి మరియు ముఖ్యకార్యనిర్వహణ అధికారి సంపర వెంకటరమణమూర్తి నోటిఫికేషన్ జారీ చేశారు, సంక్రాంతి వెకేషన్ కాలంలో కూడా కమిషన్, కర్నూలు నందు వెకేషన్ బెంచ్లు నిర్వహించటం జరుగుతుంది. తదనుగుణంగా బెంచ్లు నిర్వహించుతేదీలు తెలియపరిచారు. చైర్మెన్ జస్టిస్ మాం ధాత సీతారామమూర్తి 10,11, 12 తేదీలలో విచారణలు చేపడతారు. కమిషన్ సభ్యులు (జుడిషియల్) 12,13వ తేదీలలో దండే సుబ్రమణ్యం, 17వతేదీ గౌరవ కమిషన్ సభ్యులు (నాన్ జుడిషియల్) డాక్టర్. శ్రీనివాసరావు గోచిపాత విచారణలు చేపడతారు. కమిషన్ కార్యకలాపాలు ఉదయం 10.30కి ప్రారంభం అవుతాయి.



# దుర్గమ్మను దర్శించుకున్న మంత్రి బొత్స

**విజయవాడ, జనవరి 6, ప్రభాతవార్త:** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైన శ్రీదుర్గామల్లేశ్వర స్వామివార్లను రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ దంపతులు రాగా, వారికి ఆలయ ఇవో దర్భముళ్ల భ్రమ రాంబ ఆలయ మర్యాదలతో స్వాగతించారు. వారికి స్వామి అమ్మవార్ల దర్శనా నం తరం వేదపండితులు ఆశీర్వచనం చేయగా ఆలయ ఇవో అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రాన్ని అందచేశారు.

తెలంగాణ రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ
టెండరు ప్రకటన

టెండర్ నోటీస్ నెంబర్ AME-1(Comp.)/OPRS(1)/2023-IT, తేది: 06.01.2023

తెలంగాణ రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ కొరకు ఆన్‌లైన్ ప్రయాణీకుల రిజర్వేషన్ సిస్టమ్ (ఓ.పి.ఆర్.ఎస్) మరియు ఐటిఎస్ సాఫ్ట్‌వేర్ ఐదు సంవత్సరముల కాలపరిమితికి అమలు పరుచుటగాను బిడ్స్ కోరడమైనది. టెండర్లను 01.02.2023న ఉదయము 10.30 నుండి మధ్యాహ్నము 2.00 గంటల వరకు బస్ భవన్ బి-బ్లాక్ మొదటి అంతస్తులోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లోని టెండర్ బాక్స్ నందు వేయవలయును. పూర్తి వివరములు కలిగిన RFP ని http://tsrtc.telangana.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకొనగలరు.

DIPR.No.11046-PP/CL/Advt/1/2022-23 తేది: 06.01.2023 సం/- చీఫ్ ఇంజనీర్ (ఐటి), టి.ఎస్.ఆర్.టి.సి, హైదరాబాద్-20.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION VIZAG

❖Tender Notice No : 06/2022-23/SE(PL&C)/EE (PL&C)/GVMC, Dt:30-12-2022 (Item-1 to 4)
❖Number of Works : 04, Value of Work: Rs.5,36,11,486/-
❖Downloading Dt : 30-12-2022 @ 10.00 PM, Closing Date:19-01-2023 @3.30PM
❖Further details at : http://www.apeprocurement.gov.in
O/o the EE (PL&C), GVMC. Cell No.8501949467

Sd/- For Commissioner GVMC

వార్త


ప్రదేశం, పరిస్థితులు గాక, మనసు ఒక్కటే మానవునికి ఆనందాన్ని కాని, బాధలను కాని తెస్తుంది.

-లా ఎస్ట్రేంజ్

# వెట్టిచాకిరిలో రక్షక భటులు!

అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పుడు భూమ్యాకాశాలు దద్దరిల్లేటట్లు ఆవేశాలు, ఆవేదనతో ఆందోళనకు నడుం కట్టడం, ఆ తర్వాత మరిచిపోవడం సర్వసాధారణమైంది. అలాంటి సంఘటనలపై పాలకులు నిర్మాణాత్మకంగా వ్యవహరించకుండా ఏదో వాచావాత్సల్యం చూపి పెద్దపెద్ద ప్రకటనలు చేయడం, దర్యాప్తులకు ఆదేశించడం, విచారణ పేరుతో కాలంగడిపి ఆ తర్వాత ఆ నివేదికలను అటకెక్కించడం మామూలుగా మారింది. ఇదేదో కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనో, అటు ఆంధ్రప్రదేశ్ వైస్సార్సీపీ, ఇటు తెలంగాణలో టిఆర్ఎస్ (బిఆర్ఎస్) అధికారంలోకి వచ్చిన తర్వాతనో ప్రారంభమైందని చెప్పడం లేదు. ఇది ఏనాటి నుంచో కొనసాగుతున్నది. ఎన్నో విచారణ కమిటీల నివేదికలు వెలుగు చూడకుండానే మిగిలిపోతున్నాయి. అందుకే కొన్ని దురాచారాలు నిరాటంకంగా కొనసాగుతున్నాయి. అందుకు పోలీసుశాఖలో దశాబ్దాల తరబడి సాగుతున్న వెట్టిచాకిరికి సజీవ సాక్ష్యంగా చెప్పొచ్చు. ఆర్డర్లీ వ్యవస్థ అన్నా, మరే పేరుతో పిలిచినా ఎంతో కాలంగా ఈ దుస్సంప్రదాయం వర్ధిల్లుతూనే ఉన్నది. 1857నాటిప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం తర్వాత భారత్‌పై తమ పట్టును మరింత విధించేందుకు నాటి ఆంగ్లేయులు 1861లో భారత్ పోలీసు చట్టాన్ని ప్రవేశపెట్టారు. నేటికీ అదే అమలవుతోంది. ఆ చట్టప్రకారం పోలీసు ఉన్నతాధికారులకు సహకరించేందుకు అప్పట్లో ఆర్డర్లీ వ్యవస్థను బ్రిటిష్ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఇన్ని దశాబ్దాలు గడిచినా ఆ చట్టాన్ని ఏదోఒక రూపంలో కొనసాగిస్తూనే ఉన్నారు. దేశమంతా ఈ వ్యవస్థ కొనసాగుతూనే ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నోసార్లు ఈ విషయం పాలకుల దృష్టికి వచ్చింది. 1979లో ఆనాటి ముఖ్యమంత్రి మర్రిచెన్నారెడ్డి ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి ఈ వ్యవస్థను రద్దు చేస్తూ సెప్టెంబరు 19న జీవోనెం.612 ద్వారా ఉత్తర్వులు జారీ చేశారు. ప్రత్యామ్నాయంగా ఈ ఆర్డర్లీ వ్యవస్థను ఉపయోగించుకుంటున్న అధికారులకు కాంపెన్సెటరీ అలవెన్సు కింద రూ.125 నుండి రూ.150 అదనంగా చెల్లించాలని ఆదేశించారు. అయితే ఒకటి, రెండు నెలలు తాత్కాలికంగా ఈ వ్యవస్థ ఆగిపోయినా ఆ తర్వాత యధావిధిగా కొనసాగించారు. అటు ప్రభుత్వం ఇచ్చే కాంపెన్సెటరీ అలవెన్సు తీసుకుంటూనే మరొకపక్క ఆర్డర్లీని నియమించుకోవడంతో అటు డబ్బుపోతున్నది, ఇటు ఆ వ్యవస్థను నియంత్రిం చలేకపోవడంతో 1988 అక్టోబరు 31న కాంపెన్సెటరీ అలవెన్సును నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అలవెన్సును రద్దు చేయడంతో ఆర్డర్లీలను నియమించు కునేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లయింది. దీంతో ఈ వ్యవస్థ విచ్చలవిడిగా పెరిగిపోయింది. ఇందువల్ల పోలీసు కానిస్టేబుళ్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారనే విషయం 2004లో ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి దృష్టికి రావడంతో ఆయన తీవ్రంగా స్పందించి రద్దుకు చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించారు. అయినా అది ఆచరణరూపం దాల్చలేదు. సాయుధ దళాల్లో పనిచేసే వారిని ఆర్డర్లీగా నియమించుకోవాలని నిబంధనలు ఉన్నా సివిల్ పోలీసు కానిస్టేబుళ్లను కూడా కొన్ని రాష్ట్రాల్లో వినియోగించుకుంటున్నారు. 2005లో రెండో పరిపాలన సంస్కరణలసంఘం, 2008 మరోవేతన సవరణసంఘం సైతం దాన్ని రూపుమాపాలని సూచించాయి. 2009లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆర్డర్లీగా పనిచేస్తున్న కానిస్టేబుల్ మురళీనాథ్ అనుమానాస్పద మరణం తర్వాత వ్యవస్థరద్దుపై డిమాండ్లు ఊపందుకున్నాయి. అదే యేడాది ఎపి ప్రభుత్వం ఆర్డర్లీ వ్యవస్థను ఎత్తివేసింది. 2013లో అప్పటి రాజ్యసభ సభ్యులు వెంకయ్యనాయుడు నేతృత్వంలో పార్లమెంటరీ స్థాయీ సంఘం కూడా ఆర్డర్లీ వ్యవస్థను రద్దు చేయాలని అభిప్రాయపడింది. కేరళ, కర్ణాటక, తదితర రాష్ట్రాల్లో ఆర్డర్లీ వ్యవస్థను రద్దుచేస్తూ గతంలో ఉత్తర్వులు వెలువడ్డాయి. తమిళనాడు ప్రభుత్వం 1979లోనే ఆర్డర్లీ వ్యవస్థ రద్దుకు ఉత్తర్వులు జారీ చేసినా కొనసాగిం చడం పట్ల మద్రాసు హైకోర్టు ఇటీవల ఆగ్రహంవ్యక్తం చేసింది. మాజీ పోలీసు అధికారి మాణిక్యవేల్ దాఖలు చేసిన ప్రజాప్రయోజనాల వ్యాజ్యంపై విచారణ సందర్భంగా నాలుగునెలల్లో ఆర్డర్లీ వ్యవస్థను పూర్తిగా రద్దు చేయాలని ఆదేశించింది. ఇలా ఎన్నిసార్లు పాలకులు పదేపదే ప్రకటించినా, అధికారులను హెచ్చరించినా ఆర్డర్లీవ్యవస్థమాత్రం దూరం కాలేదు. గతంలో ఉన్నత చదువులు చదివినవారు ఈ కానిస్టేబుల్ ఉద్యోగానికి ఇష్టపడేవారు కాదు. ప్రస్తుతం నిరుద్యోగ రక్కసి ప్రబలి జీవనాధారం లేక ఇదే పదివేలు అనుకుంటూ కానిస్టేబుల్ ఉద్యోగాలకు డిగ్రీ చదివినవారే కాదు పోస్టుగ్రాడ్యుయేషన్ అభ్యసించిన వారు కూడా క్యూలు కడుతున్నారు. అటువంటి వారితో ఇంటి పనులు చేయించడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలి. లక్షలాది రూపాయలు ప్రజాధనం వెచ్చించడమే కాకుండా ఆయుధాల వినియోగం, శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో పూర్తిశిక్షణ ఇచ్చి సంఘవిద్రోహ శక్తులపై తుపాకులు ఎక్కుపెట్టాల్సిన చేతులతో ఇంటి పనులు చేయించడం ఎంతవరకు న్యాయమోపెద్దలు మనసుపెట్టి ఆలోచించాలి. అంతచదువు చదివి ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న వారు ఆత్మాభిమానం చంపుకొని ఇలాంటి పనులు చేయాల్సిరావడంతో వారు పడుతున్న మనోవేదన అంతా ఇంతా కాదు. ఆర్డర్లీ అనే పేరుతో అన్నిశాఖల్లో లేకపోయినా ఇది ఏరూపంలో, ఏ శాఖలో ఉన్నా కూకటివేళ్లతో పెరికి వేయాలి. వారూ ప్రభుత్వ ఉద్యోగులే, సాటిమానవులు అన్న విషయం ఎప్పుడూ విస్మరించరాదు. అందరిలాగా వారికీ ఆత్మగౌరవం ఉంటుంది. దానికి భంగం కలగకుండా కాపాడుకునే అవకాశం కల్పించాల్సిన బాధ్యత పాలకుల కనీస కర్తవ్యం.

పువ్వును కాని, సీతాకోక చిలుకను గాని రూపాన్ని బట్టి నిర్ణయించు. కాని మనిషి విషయంలో మాత్రం అలా చేయకు.



రవీంద్రనాథ్ ఠాగూర్

గతాన్ని సమీక్షించుకొనని వాడు, వర్తమానాన్ని ఆలోచించని వాడు, భవిష్యత్తుపై ఆశ లేనివాడు మనిషిగా మనలేడు.



పింట్రో

## ప్రజావాక్కు

### బాల్యాన్ని చిదిమేస్తున్న కేన్సర్

మనదేశంలో చాపకింద నీరులా కేన్సర్ భూతం విస్తరిస్తుండడంఆందోళనకర పరిణామం. ఈవిషయంలో భారత ప్రభుత్వం మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రభుత్వానికి గట్టి హెచ్చరికలు జారీ చేసింది. ఒకప్పుడు గొప్పింట్లో కనిపించే కేన్సర్ భూతం ఇప్పుడు పేద, ధనిక, పట్టణ, గ్రామీణ ప్రాంతాలనే భేదం లేకుండా బాల్యాన్ని కూడా మింగేస్తోంది. లుకేమియా, మెదడుకేన్సర్, లింఫోమా, న్యూరో బ్లాస్టోమా, విల్మ్స్ ట్యూమర్ వంటికేన్సర్లు చిన్నారులను నులిపెడుతున్నాయి. బలహీన ఆరోగ్యవ్యవస్థ కలిగినతక్కువ, మధ్య ఆదాయ దేశాల్లోనే బాల్య కేన్సర్ల భారం అధికంగా ఉంది. మనదేశంలో మొత్తం కేన్సర్ కేసుల్లో 1.6 నుంచి 4.8 శాతం వరకుపదిహేనేళ్ల కంటే తక్కువవయస్సు పిల్లల్లో కనిపిస్తోంది. ప్రతి యేటా సుమారు 75వేల మంది పిల్లలు కేన్సర్‌కు గురవుతున్నట్లు ప్రపంచఆరోగ్య సంస్థ తెలిపింది. సరైన అవగాహన, నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ ద్వారా కేన్సర్ సమస్యని అధిగమించవచ్చని అయితే ఈ దిశగా ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలని ఆరోగ్య నిపుణులు తెలియచేస్తున్నారు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఖాళీపోస్టుల భర్తీ ఎప్పుడు?

తెలంగాణలో కొలువులు పుష్కలం, వందలాది పోస్టులకు నాలుగు నోటిఫికేషన్‌లు అని పతాక శీర్షికలో వార్త వెలువడింది. సంతోషమే. కొంచెం ఆలోచనచేస్తే ఇప్పుడున్న ప్రభుత్వ సిబ్బంది మొత్తానికి నెల మొదటి రోజు వేతనం చెల్లించే స్తోమత ప్రభుత్వం ఎప్పుడో కోల్పోయింది. ప్రతిపక్షాలు సైతం ఈ పోస్టులు ఎప్పటినుంచి ఖాళీగాఉన్నాయో తెల్పమని అడిగే విజ్ఞత వారి మేధస్సుకు అందడం లేదు. పదవీ విరమణ చేస్తే ఉద్యోగికి చెల్లించాల్సివచ్చే కోట్ల రూపాయలు, పదవీ విరమణ తాలూకు పైకం చెల్లించే స్తోమత లేకనే విరమణ వయసును ప్రభుత్వం పెంచేసింది.

-వి.ఆర్.ఆర్.ఎ.రాజు, హైదరాబాద్

### కేసుల పరిష్కారం ఎప్పుడు?

ప్రజాప్రతినిధుల అవినీతిబాగోతాలు, వారిపై కేంద్ర దర్యాప్తు, నిఘా సంస్థలఅభియోగాల నమోదు నిత్యం మీడియాలో వస్తున్నాయి. అయినా, దశాబ్దాలు గడిచినా, కేసులు పరిష్కారం కావడంలేదు. పరిస్థితి ఎక్కడి వరకు వచ్చిందంటే ఇలాఅవినీతికి పాల్పడి, అభియోగాలను ఎదుర్కొంటున్న వారుచట్టానికి భయపడడంలేదు. నిజానికి ఇది మన ప్రజాస్వామ్యవ్యవస్థకు ప్రమాదకర హెచ్చరికని చెప్పాలి.

-జి.అరవింద్, జగిత్యాలజిల్లా

### ప్రతిపక్షాలది గురివింద గింజ నైజం

టిఆర్ఎస్ స్థాపించిన మొదట్లో కెసిఆర్‌పై ఎన్నో విమర్శలు చేశాయి ప్రతిపక్షాలు. ఒక్కోడని, బలంలేనోడని టిఆర్ఎస్ పార్టీతో తెలంగాణ సాధించడం ఆయనవల్ల కాదని, తోకముడిచి వెనక్కి పోవలసిందేనని. టిఆర్ఎస్‌లో తెలంగాణసాధించి ముఖ్యమంత్రి అయ్యాక కూడా కెసిఆర్‌ను విమర్శిస్తున్నాయి. ఆ విమర్శలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్‌గా మార్చాక దానిపై విమర్శలు గుప్పిస్తున్నాయి ప్రతిపక్షపార్టీలు. భారత రాష్ట్రసమితి కాదని బందిపోట్ల రాష్ట్రసమితి అని ఒకరు, బిఆర్ఎస్‌తో కెసిఆర్ విఆర్ఎస్ తీసుకోక తప్పదని మరొకరు. ప్రజలను వంచించడానికే బిఆర్ఎస్ అని ఇంకొకరు. తెలంగాణనే పాలించలేని కెసిఆర్ దేశాన్ని ఎలా పాలిస్తారని ఇలా ఎన్నో విమర్శలు. ప్రతిపక్షాలన్నీ ఏకమై ముకుమ్మడిగా కెసిఆర్‌పై విమర్శల దాడి చేస్తున్నాయి. ఈ విమర్శలకు ప్రజలే తగిన సమాధానం చెబుతారు.

-మిథునం, హైదరాబాద్

### దీనావస్థ ప్రజలదే

చంద్రబాబు దీనావస్థ అంటూ కొంత మంది వెకిలి వ్యాఖ్యలు చేయడం సరికాదు. నిజానికి దీనావస్థ ప్రజలదే చంద్రబాబుకి అధికారం పోతే ఆయనకు వచ్చిన నష్టం ఏమీ లేదు. తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి చెందాయంటే అది చంద్రబాబు కృషి మాత్రమే. ఆ వాస్తవం గ్రహించిన ప్రజలు ఇప్పుడు ఆయనకు బ్రహ్మరథం పడుతున్నారు. నగరాల్లో కూర్చుని చంద్రబాబుపై వెకిలి వ్యాఖ్యలు చేస్తున్నవారికి శునకానందం. గ్రామాల్లో రైతులు, పట్టణాల్లో ఉద్యోగుల బాధలు వర్ణనాతీతం. మహిళలకు రక్షణ లేదు. యువతకు ఉద్యోగాలు లేవు. నిజానికి దీనావస్థ ప్రజలదే. చంద్రబాబుది కాదు.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### మెరుగైన సేవలు అందించాలి

తపాలశాఖ మరిన్ని మెరుగైన సేవలు ప్రజలకు అందించాల్సినఅవసరం చాలాఉంది. 75సంవత్సరాల స్వాతంత్ర్య భారతదేశంలో చాలా పోస్టాఫీసుల్లో ఇప్పటివరకు మెరుగైన మౌలిక వసతులు కల్పించకపోవడం విచారకరం. చాలా పోస్టు ఆఫీసులలో మనియార్డర్, రిజిస్టర్‌పోస్టు, రిజిస్టర్ పార్సిల్ చేసే సౌకర్యం లేదు. మండల కేంద్రాలలో ఉండే పోస్టాఫీసులలో కూడా సౌకర్యాలు లేవు. ఈ కారణంతో చాలామంది ప్రైవేట్ కొరియర్‌లవైపు మొగ్గుచూపుతున్నారు. తపాల కార్యాలయాలను పూర్తిస్థాయిలో అన్నివిధాలా కంప్యూటరీకరించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# గ్రామస్వరాజ్యం వట్టిమాటే!

**ప్రజా ఒత్తిడి తట్టుకోలేక వడ్డీకి అప్పుతెచ్చి పనులుచేసి అవితీర్చే మార్గం లేక ఆత్మహత్యలు చేసుకొన్న సంఘటనలు కూడా చోటు చేసుకొన్నాయి. తాజాగా కేంద్రం తమకు పంపిన నిధులను తమకు తక్షణం ఇవ్వాలంటూ సర్పంచులు రోడ్లెక్కాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇక ఆంధ్రప్రదేశ్‌లో అయితే సర్పంచుల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. గ్రామ వలంటీర్ల వ్యవస్థ ప్రజలకు కొంత మేరకు ఉపయోగపడుతున్నాదేమోకానీ సర్పంచులను మాత్రం ఉత్సవ విగ్రహాలుగా మార్చేసింది. రాష్ట్రాలకు మరిన్ని అధికారాలు కావాలని, చట్ట ప్రకారం తమకు ఇవ్వాల్సిన నిధులు ఇవ్వాలని కేంద్రంపై గావుకేకలు పెట్టే రాష్ట్రాల అధినేతలు, స్థానిక సంస్థలకు చట్ట ప్రకారం ఇవ్వాల్సిన నిధులు, అధికారాలు ఇవ్వడానికి వెనుకాడడం ఎంతవరకు సమంజసమో ఆత్మపరిశీలన చేసుకోవాలి.**

దామెర్ల సాయిబాబా

మొక్కులు, కానుకలు, దక్షిణతాంబూలాలు అన్నీ సమర్పించుకున్న తర్వాత కూడా దైవం కోరిన వరాలు ఇవ్వకపోతే, కోరికలు తీర్చకపోతేపోయావు, తాము చెల్లించిన కానుకలు, దక్షిణలు తిరిగి ఇవ్వాలంటూ 'మాదన్నమాకీ రాజన్నదేవుడా...' అంటూ భక్తులు వేములవాడలోని రాజరాజేశ్వరి స్వామిని వేడుకోవడం అనాదిగా వస్తున్న సంప్రదాయం. భక్తులు సమర్పించిన కానుకలు చెల్లించడానికి ఆయన దగ్గర లక్ష్మీ ఉండదుకనుక ఏదో ఒక వరం ఇచ్చి పంపుతారనేది భక్తుల ప్రగాఢవిశ్వాసం. ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలస్తంభాలైన స్థానిక సంస్థల ప్రతినిధుల (సర్పంచుల) పరిస్థితి అందుకు అద్దంపడుతున్నది. పంచాయతీలకు నిధులు, విధులు ఇస్తాం, చట్టాలు తెచ్చాం, తెస్తున్నాం, స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి పాలకులు ప్రకటనల మీద ప్రకటనలు గుప్పిస్తూనే ఉన్నారు. కొత్త అధికారాల మాట దేవుదెరుగు ఉన్న అధికారాలకే ఎసరు పెడుతున్నారు. కేంద్రం ఇచ్చిన నిధులకు కూడా మోకాలొడ్డుతున్నారు. అందుకే అయ్యా మాకేమీ కొత్త చట్టాలు చేసి అదనంగా అధికారాలు, నిధులు ఇవ్వాల్సిన అవసరం లేదు. రాజ్యాంగసవరణ ద్వారా కల్పించిన ముప్పై తొమ్మిది ప్రభుత్వ శాఖలను గ్రామస్థాయిలో తమకు అప్పగించి కేంద్రం ఇచ్చే నిధులు దారిమళ్లించకుండా ఉంటే అదే పదివేలు అని వారు ఎంతోకాలంగా వేడుకుంటున్నారు. ఇప్పటివరకు రాజ్యాంగం కల్పించిన 29 అధికరణల్లో కేవలం 13 మాత్రమే ఇచ్చారు. ఆ 13కూడా అధికశాతం కాగితాలకే పరిమితం చేశారు. మహాత్ముడు ప్రవచిం చిన గ్రామస్వరాజ్యం లక్ష్యంలో స్థానిక సంస్థల పటిష్టత అన్నది ఒక ముఖ్య అంశం. భారత రాజ్యాంగంలో కూడా స్థానిక సంస్థలకు అవసరమైన అధికారాలు, నిధులు ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని స్పష్టంగా సూచించారు. నిధులు, విధులు అప్పగించడంలో ఈపార్టీ, ఆపార్టీ అని కాదు. ఎవరు అధికారంలో ఉన్నా మోకాలొడ్డుతూనే ఉన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 2018లో కొత్తచట్టానికి రూపకల్పన చేశారు. స్థానిక సంస్థల రూపురేఖలే మారిపోతాయని, స్థానిక సంస్థల ప్రతినిధులకు చట్టప్రకారం ఇవ్వాల్సిన అధికారాలు ఇస్తున్నామని కూడా చెప్పారు. కానీ ఇప్పటికీ అమలుకు నోచుకోలేదనే చెప్పొచ్చు. వాస్తవంగా పంచాయతీరాజ్ వ్యవస్థకు తొలినాళ్లలో ఎన్నో అధికారాలు, నిధులు ఉండేవి. కానీ రానురాను ఒక వ్యూహం ప్రకారం స్థానిక సంస్థలను నిర్వీర్యం చేశారని చెప్పొచ్చు. అధికారంలో పార్టీలు మారినప్పుడు, చివరకు ముఖ్యమంత్రులు మారినప్పుడు పంచాయతీరాజ్ వ్యవస్థలో మార్పులు చేయడం ఆనవాయితీగా మారిపోయింది. పంచాయతీరాజ్ వ్యవస్థను మరింతపటిష్టం చేసేందుకే చర్యలు తీసుకుంటున్నట్లు చెప్తూనే మరొకపక్క సర్పంచులను ఉత్సవవిగ్రహాలుగా తయారు చేయడం ఏనాటి నుంచో ఆరంభమైంది. ఎన్నో కమిటీలు వేశారు. ఆ కమిటీలు దేశవ్యాప్తంగా పర్యటించి క్షేత్రస్థాయిలో పరిస్థితులను అధ్యయనం చేసి స్థానిక సంస్థలను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని గుర్తించి స్పష్టమైన సిఫార్సులు చేశాయి. కానీ వాటిని అటకెక్కించారు. వాస్తవ పరిస్థితులను పరిశీలిస్తే పార్టీలతో ప్రమేయం లేకుండా పంచాయతీరాజ్ వ్యవస్థను అందరూ అంతోఇంతో పాడుపెట్టినవారే. తమ అధికారాలకు, ప్రాబల్యానికి దెబ్బతగులుతుందని భయమేఇందుకు కారణం. అన్నింటికంటే బాధాకరమైన విషయం ఏమిటంటే ఈ పంచాయతీరాజ్ వ్యవస్థ ద్వారానే రాజకీయ ప్రవేశంచేసి ఉన్నత స్థాయికి చేరిన కొందరునాయకులు కూడా పంచాయతీని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నించడం విచారకరం. వాస్తవానికి దేశంలోకానీ, తెలుగురాష్ట్రాల్లో కానీ పాత తరంలో సమర్థవంతంగా పేరు తెచ్చుకున్న నాయకుల్లో అధికశాతం పంచాయతీరాజ్ వ్యవస్థ నుంచి పైకి వచ్చినవారే. సర్పంచులుగా, సమితి అధ్యక్షులుగా, జిల్లాపరిషత్ అధ్యక్షులుగా పనిచేసినవారే. ప్రజాసమస్యలు, ముఖ్యంగా గ్రామీణ సమస్యల పట్ల మంచి అవగాహన ఉంటుంది. అప్పట్లో సర్పంచులకు, సమితి అధ్యక్షులకు విశేషమైన అధికారాలు ఉండేవి. రోడ్లు, విద్య, వైద్యం, ఒకటేమిటి గ్రామీణాభివృద్ధికి సంబంధించిన అన్ని కార్యక్రమాలు వారి పర్యవేక్షణలోనే జరిగేవి. ఆ శాఖలకు సంబంధించిన ఉద్యోగులు జీతభత్యాలు, బదలీలు, సర్వం సమితి అధ్యక్షుని పరిధిలోనే ఉండేవి. సమితి అధ్యక్షుడు అంటే ఆయన పరిధిలోని గ్రామాలకు సర్వంఆయనే అన్నట్టుగా ఉండేది. శాసనసభ్యులు ఉన్నా అప్పట్లో సమితి అధ్యక్షులకు ఉన్నవిలువ,

ఒక్క మాట

ప్రాబల్యం ఉండేదికాదు. అందుకే కొందరు నాయకులు రాష్ట్ర స్థాయిలో పదవులు ఇస్తామన్నా, చివరకు శాసనసభ్యుడిగా ఎంపిక చేసే అవకాశం వచ్చినా సమితి అధ్యక్షుని పదవిని వదిలిపెట్టేందుకు ఇష్టపడేవారుకాదు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాత అలాంటి సంఘటనలు ఎన్నో ఎదురుకావడంతో అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీరామారావు విస్తుపోయారు. పార్టీతరఫున శాసనసభకు పోటీ చేయాలని అనేక మంది ఉబలాటపడుతూ తెలుగు దేశం పార్టీ టిక్కెట్ కోసం తీవ్రమైనపోటీ ఉన్నతరుణంలో నల్గొండజిల్లా భువనగిరి సమితి అధ్యక్షుడుగా ఉన్న ఎలిమినేటి మాధవరెడ్డిని పిలిపించి శాసనసభ్యుడిగా పోటీ చేయమంటే సమితి అధ్యక్ష పదవిని వదిలి రాలేనని సున్నితంగా తిరస్కరించారు. స్థానిక సంస్థలు అనేవి ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చినవి కాదు. దాదాపు రెండువేల సంవత్సరాలకుపైగా చరిత్ర ఉంది. చంద్రగుప్తుడి కంటే ముందే గ్రామాలు, గ్రామవ్యవస్థ అమలులో ఉన్నట్లు ఆధారం ఉంది. అప్పుడు కూడా గ్రామసభలు ఉండేవి. సాధారణంగా గ్రామసభల నిర్ణయాలే అమలు చేసేవారు. వాటి నిర్ణయాలకు ఆనాటి రాజరికపు వ్యవస్థ ఎంతోప్రాముఖ్యత ఇచ్చేది. ప్రాచీన కాలం నుండి గ్రామవ్యవస్థ ఏదోఒక రూపంలో మనదేశంలో కొనసాగుతున్నది. 1882లో బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధి లార్డ్‌రిప్పన్ స్థానిక సంస్థలకు ఒక ప్రతిపత్తిని కల్పించారు. స్వాతంత్ర్యం తర్వాత మన నేతలు కూడా ఆవైపు దృష్టిసారించారు. 1952లో మొదటి పంచవర్ష ప్రణాళికలో కేంద్రప్రభుత్వం కమ్యూనిటీ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు ప్రారంభించింది. అవి ఏమేరకు అమలు అవుతున్నాయో, గ్రామీణులకు ఉపయోగపడుతున్నాయా? లేదా? వాటిని ప్రజలకు మరింత దగ్గర చేసేందుకు ఇంకా ఏమైనా మార్పులు అవసరమా? ఎలాంటి మార్పులు? తదితర అంశాలపై అధ్యయనం చేసేందుకు బలవంతరాయ్ మెహతా అధ్యక్షతన వేసిన కమిటీ 1958లో ఒక నివేదికను సమర్పించింది. గ్రామీణాభివృద్ధికి నిర్ణయాలు తీసుకునే అధికారాలు, స్వేచ్ఛ స్థానిక సంస్థలకే ఉండాలని, అవి మూడంచెల విధానంలో ఉంటే బాగుంటుందని స్పష్టమైన సూచనలు చేసింది. ఆ సూచనల మేరకే రాజస్థాన్, అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మూడంచెల విధానాన్ని ప్రవేశపెట్టాయి. 1964లో గ్రామపంచాయతీల చట్టాన్ని తీసుకువచ్చారు. ఆ తర్వాత ఎన్నో కమిటీలు, అధ్యయనాలు, నివేదికల పరంపర కొనసాగింది. ఇక దేశవ్యాప్తంగా ఒకేతరహా పంచాయతీరాజ్ వ్యవస్థ అమలులో ఉండాలన్న ఉద్దేశ్యంతో 73వ రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటు ఆమోదించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి 1994 మే 30తేదీ నుండి ఈచట్టం అమలులోకి వచ్చింది. ఈ చట్టంప్రకారం రాష్ట్రంలో ఐదంచెల విధానాన్ని ప్రవేశపెట్టారు. ప్రాదేశిక నియోజకవర్గాలకు ఎంపిటీసీ లు, జెడ్పిటీసీలు అంటూ కొత్త పదవులు సృష్టించారు. ఈ ఐదంచెల విధానంవల్ల ఓవర్‌లాపింగ్ అవుతుందని, ఎంతమంది ఎన్ని రకాలుగా చెప్పినా ఆనాటి పాలకుల చెవికెక్కలేదు. వీరు ఎవరికి ప్రాతినిధ్యం వహిస్తారో, అసలు వారు ఏం చేయాలో, ప్రజలకే కాదు ఇప్పటికీ వారికే తెలియకుండా పోయింది. మరొకపక్క విద్యాకమిటీలు, సాగునీటి సంఘాలు, తదితర కమిటీలతో పంచాయతీలకు సమాంతరంగా ఏర్పాటు చేసి సర్పంచులను ఉత్సవవిగ్రహాలుగా మార్చారు. గ్రామాభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషిచేయాలనే తపనతో వచ్చి సర్పంచులుగా ఎన్నికైన ఎందరో విద్యావంతులైన యువతీయువకులు క్షేత్రస్థాయిలో పరిస్థితులను చూసి నిరుత్సాహంతో నీరుగారిపోతున్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించలేక, ముఖ్యంగా నిధులులేక, కేంద్రం ఇచ్చినా అవి తమకు అందక అడకత్తెరలో పోకచెక్కలా నలిగిపోతున్నారు. మరి కొందరు ప్రజా ఒత్తిడి తట్టుకోలేక వడ్డీకి అప్పుతెచ్చి పనులుచేసి అవితీర్చే మార్గం లేక ఆత్మహత్యలు చేసుకొన్న సంఘటనలు కూడా చోటు చేసుకొ న్నాయి. తాజాగా కేంద్రం తమకు పంపిన నిధులను తమకు తక్షణం ఇవ్వాలంటూ సర్పంచులు రోడ్లెక్కాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇక ఆంధ్రప్రదేశ్‌లో అయితే సర్పంచుల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. గ్రామ వలంటీర్ల వ్యవస్థ ప్రజలకు కొంతమేరకు ఉపయోగపడుతున్నాదేమోకానీ సర్పంచులను మాత్రం ఉత్సవ విగ్రహాలుగా మార్చేసింది. రాష్ట్రాలకు మరిన్ని అధికారాలు కావాలని, చట్ట ప్రకారం తమకు ఇవ్వాల్సిన నిధులు ఇవ్వాలని కేంద్రంపై గావుకేకలు పెట్టే రాష్ట్రాల అధినేతలు, స్థానిక సంస్థలకు చట్ట ప్రకారం ఇవ్వాల్సిన నిధులు, అధికారాలు ఇవ్వడానికి వెనుకాడడం ఎంతవరకు సమంజసమో ఆత్మపరిశీలన చేసుకోవాలి. స్థానిక సంస్థల ప్రతినిధులు కొత్త చట్టాలు, కొత్త అధికారాలు, అదనపు నిధులు అడగడంలేదు. తమ చట్టం కల్పించిన అధికారాలతోపాటు నిధులు ఇవ్వాలని 'మాదన్నమాకీ రాజన్నదేవుడా' అంటూ ఆవేదనతో చేస్తున్న అభ్యర్థనలను పాలకులు అర్థం చేసుకోవాలి. ●

# మహిళా స్వేచ్ఛ కాగితాల్లోనేనా?

బి. లలితానంద ప్రసాద్

కాల ప్రవహంలో మరో సంవత్సరం గడిచిపోయింది. అదిమిగిల్చిన ముద్రలు మిగిలిపోతూనే ఉంటాయి. ఒక్కోసారి వీడకుండా వెన్నంటి పీడిస్తూనే ఉంటాయి. వాటిలో మరోసారి భయపెడుతున్న కరోనా -19, ఉక్రెయిన్, రష్యా యుద్ధం లాంటివి, వాటి పర్యవసానాలు. జపాన్, బ్రిటన్, అమెరికా లాంటి దేశాల్లో గత 40సంవత్సరాల్లో ఎన్నడూ లేనంత ద్రవ్యోల్బణం లాంటివి కీలకమైనవి. ఇవిగాక ఆయా దేశాల్లోని ప్రభుత్వాల నిర్వాహకాల వలన అక్కడి ప్రజలు పడే అవస్థ అంతా ఇంతా కాదు. ఇందుకు దాఖలాలు అనేకం. వీటిలో అత్యంత కీలకమైనది అఫ్ఘానిస్థాన్‌లో అక్కడి తాలిబన్ల పాలకుల కారణంగా మహిళలు ఎదుర్కొంటున్న వివక్షత మానవాళి అంతటినీ నివ్వెరపోయేలా చేస్తుంది. 2021లో అమెరికా అఫ్ఘాన్ నుండి అర్థాంతర నిష్క్రమణ అనంతరం అధికారానికి వచ్చిన తాలిబన్లు మరింత ఆధునికంగా ఉండునట్లు వాగ్దానం గావించారు. కానీ అది ఏమీ జరగలేదు. ఆ ప్రకటన అనంతరం అక్కడ యువతులకు మూసిన ద్వారాలు, అన్ని దార్లకు అడ్డంకులు కల్పించే తాలిబన్లు అంతటా దర్శనమిచ్చారు. ఎందరో ఆశావాహులు అఫ్ఘాన్ విద్యావంతులు అమెరికా వెళ్లిన అనం తరం మిగిలిన వారు ఇప్పుడు ఎగిరిపోవడానికి సంసిద్ధులై ఉన్నారు. కానీ వారందరికీ వీసాలకు సంబంధించిన అడ్డంకులు ఎన్నో ఉన్నాయి. కాలానుగుణంగా ప్రతిఘటనలన్నీ గతంలో అణచివేశారు. ఈ యూనివర్సిటీ నిషేధాలు పునరుద్ధరింప లేనివిగా ఉన్నాయి. యూనివర్సిటీ అధ్యాపకుడు అక్టివిస్ట్ హూయి రాఖ్ అదేరి బిబిసితో అన్న మాటల్లో ' అఫ్ఘాన్ మహిళలకు దేశం కాదు, అదొక పంజరం' అన్న మాటల్లో ఎంతో వాస్తవం దాగి ఉంది. తాలిబన్ల ఈ అసంబద్ధ కర్కశ నిర్ణయం ముస్లింలు మెజారిటీగా ఉన్న టర్కీ, సౌదీ, అరేబియాలలో ఖండించడం గమనార్హం. డిసెంబరు 24న తాలిబన్లు మరో తిరోగమనంలో అడుగు ముందుకేశారు. అక్కడి మహిళలు ప్రభుత్వేతర సంస్థలలో దేశంలోగాని, విదేశాల్లోగాని పనిచేయరాదని ప్రకటించారు. అఫ్ఘాన్‌లో తాలిబన్ల పాలన మధ్య యుగాల వైపు వేగవంతంగా అడుగులేస్తోంది. అక్కడ ప్రైవేట్ సంస్థల్లో మహిళలను నిషేధించడానికి కారణం అక్కడ కొందరు తల నుండి పాదాల వరకు బురకాలు ధరించలేదనేది సాకు. వారికి ఈ ఆదిమకాలం బంధనాల నుండి విముక్తి ఎప్పటికీ? అక్కడ వారి జీవితాలు ఏమైపోవాలి? సమాజంలో సగభాగమైన వారి నిర్వీర్యంగావిస్తే ఆ సమాజం ఏమైపోవాలి? మన స్త్రీవాద సాహితీవేత్తలు వారిని ఆకాశంలో అర్థభాగంగా అభివర్ణిస్తుంటారు. నిజానికి వారు పూర్ణ ఆకాశమే. అలాంటి ఆకాశమంతా అక్కడ ఇప్పుడు పంజరంలో విలవిల్లాడుతుంటే గిలగిలాకొట్టుకుంటూ ఉంటే ప్రపంచం మొత్తం నివ్వెరపోయి చూస్తూ ఉంది. ప్రపంచమంతా ముక్తకంఠంతో వీటిని ఖండించడం వారికి సంఘీభావం తెలపడం ఈ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరి కర్తవ్యం కావాలి. ఇలాంటివి అక్కడేకాదు ఎక్కడ, ఎవరు, ఏ రూపంలో మహిళా వివక్షతకు లేక ఇతర పలు రూపాల్లో వివక్షతలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా ఏ మాత్రం క్షమార్హులుకారు. విజ్ఞత, వివేకం, విచక్షణ గలవారికి ఎవరికైనా ఒకే పని ఎవరు, ఎప్పుడు ఎక్కడ, ఏ రూపంలో అయినా ఒకరు చేస్తే మంచి మరొకరు చేస్తే చెడు ఏమాత్రం కాదు. ద్వంద్వ నీతులు, రీతులు, ప్రమాణాలు, కపటం, వంచన, దగా, మోసాలు, లాంటివన్నీ మానవాళి సమస్త సంక్షోభాలకు ముఖ్యకారణాలు. వీటిని సమైక్యంగా సమిష్టిగా వ్యతిరేకించ డమే మానవీయత. ఈ నూతన సంవత్సరంలో అలాంటి మానవీయత సర్వత్రా వెల్లివిరియాలి. అందుకు తగిన సమష్టి కార్యాచరణకు ఉపక్ర మించడం తక్షణ అవసరం. అది భవిష్యత్తు రక్షణ కవచం. ●

# ప్రత్యేక చట్టాలకు నోచుకోని ఆదివాసీలు



రాము కిష్టయ్య
సంగన భట్ల

దేశంలో తమ హక్కుల సాధన కోసం ఆదివాసీ సమాజాలు ఉద్యమించిన సందర్భాలు అనేకం ఉన్నాయి. బ్రిటిష్ చట్టాలకు వ్యతిరేకంగా బిర్సా ముండా, సంతాల్‌లు, తిరుగుబాటు చేశారు. జల్ జంగల్, జమీన్ కోసం సాయుధ పోరాటాలు చేశారు. తమపై సాగుతున్న అన్నిరకాల దోపిడీ, పీడనలను ఎదిరించారు. అనేకసార్లు ఓటమి చెందినా తమ ఉనికే ప్రశ్నార్థకంగా మారుతున్న పరిస్థితులలో, తమ అస్తిత్వంకోసం అలుపెరుగని పోరాటాలు నేటికి కొనసాగిస్తూనే ఉన్నారు. జీవన పోరాటంలో ఆరి తేరిన వారు ఆదివాసీలు. వారు నివసించే ప్రాంతాలు పుష్కలమైన సహజ వనరులతో కళకళలాడుతుండేవి. సాటి మానవులుగా అనేక దేశాలలో వారికి తగిన గుర్తింపు, రక్షణ లేదు. ఆయా దేశాలలో కనీసపు చట్టాలు, హక్కులు కూడా లేవు. నాగరిక సమాజపు కొత్త పోకడలకు దూరంగా తమ కట్టు, బొట్టు, ఆచార వ్యవహారాలు, సంస్కృతి సంప్రదాలను కాపాడుకుంటూ తరతరాలుగా, భావి తరాలకు అందిస్తున్నారు. యేడాది పొడవునా వారు జరుపుకునే పండుగలు, వేడుకల్లో వారి సంస్కృతి ప్రతిబింబిస్తుంది. ప్రొఫెషనల్ అసిస్టెన్స్ ఫర్ డెవలప్‌మెంట్ యాక్షన్ ఏప్రిల్‌లో ప్రచురించిన స్టేటస్ ఆఫ్ ఆదివాసీ లైవ్లీహుడ్ రిపోర్టు 2021 ప్రకారం, భారతదేశంలోని ఆదివాసీ జనాభా ఆదివాసీయేతర జనాభాతో పోలిస్తే పేద జీవన ప్రమాణాలను కలిగి ఉంది. దేశజనాభాలో 8.6శాతం మంది షెడ్యూల్డ్ తెగలు ఉన్నారు. వారిలో ఎక్కువమంది కొండలు, అడవులు తెగలుగా వర్గీకరించబడ్డారు. ఆదివాసీలు ఒడిశా, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, బీహార్, జార్ఖండ్, పశ్చిమబెంగాల్, మిజోరం, అండమాన్ నికోబార్ దీవులలో ఎక్కువగా జీవిస్తున్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 244 ఆదివాసీ సంఘాలు అధికంగా నివసించే ప్రాంతాలను గుర్తించాలని రాష్ట్రాన్ని ఆదేశిస్తుంది. ఈ ప్రాంతాలలో వారిని, వారి గుర్తింపును పెంపొందించడానికి, వారిని అభివృద్ధిప్రక్రియలో ఏకీకృతం చేయాలని నిర్దేశిస్తుంది. ఆర్టికల్ 275 రాష్ట్రాలకు ఆర్థిక కేటాయింపులు చేయడానికి స్పష్టమైన నిబంధనలను చేస్తుంది. ఆర్టికల్ 275 కింద నిధులతో కేంద్ర మద్దతు ఉన్న గిరిజన ఉప ప్రణాళికలతోపాటు గిరిజన ప్రజల సంక్షేమాన్ని ప్రోత్సహించడానికి అనేక నిర్దిష్ట కార్యక్రమాలు రూపొందించి అమలు చేయబడ్డాయి. అయితే ఈ ప్రయత్నాల ఫలితాలపై చాలాతక్కువ సమాచారం అందుబాటులో ఉందని నివేదిక ఎత్తి చూపింది. మనదేశంలో సుమారు 600



ఆదివాసీ తెగలు గుర్తించబడ్డాయి. భారత రాజ్యాంగం వీరికి చట్టపరమైన రక్షణలుకల్పించింది. 1874లోనే ప్రత్యేక షెడ్యూల్డ్ జిల్లాల చట్టం చేయబడింది. 1917లో ఆదివాసీ తెగల నివాస ప్రాంతాలలో ఉమ్మడి భూమి హక్కులు ఇవ్వబడ్డాయి. ఆదివాసీ తెగలకు అటవీ భూములపై హక్కులుకల్పిస్తూ 2006లో చట్టం చేయబడింది. చట్టంప్రకారం అటవీ భూమిపై ఆధారపడిజీవిస్తున్న ప్రతి గిరిజన కుటుంబానికి 10ఎకరాల వరకూ పట్టాఇవ్వవచ్చు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు కావస్తున్నా ఆదివాసీ తెగలు తమ సంప్రదాయపు భూముల నుంచి అటవీప్రాంతం నుంచి నెట్టివేయబడుతున్నారు. అవిభక్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1/70చట్టం అమలులోఉన్నది. గిరిజనుల సాంప్రదాయక భూములు గిరిజన తెగలకే దక్కాలి. గిరిజనేతరులకు షెడ్యూల్డ్ భూమిపై ఎట్టిహక్కు లేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో షెడ్యూల్డ్ ప్రాంతంలో 48 శాతం సంప్రదాయక గిరిజన భూములను గిరిజనేతరులు ఆక్రమించున్నారు. ఆదివాసీ తెగలవాయిద్య పరికరాలు, వారి నృత్యాలు ప్రభుత్వం ప్రోత్సాహం లేక అంతరించిపోతున్నాయి. ఆదివాసీ ప్రాంతాలలోకి పర్యాటకం ప్రవేశించాక ఆదివాసీ కళలు వ్యాపార సరుకులుగా మారిపోయాయి. స్వాతంత్ర్యం వచ్చి యేళ్లుగడుస్తున్నా అభివృద్ధికి నోచుకోని గిరిపల్లెలు నేడు ఉన్నాయి. విద్య, వైద్య, రవాణా విషయంలో గిరిజన గూడాలు, తండాల్లో నేటికీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నడవడానికి రోడ్డు, తాగటానికినీటి సౌకర్యం కూడా లేని పల్లెలున్నాయి. ఇప్పటికీ పోడు భూముల సమస్య, అటవీ భూములకు పట్టాలు, ప్రభుత్వ అజమాయిషీ కాకుండా గ్రామసభల ద్వారా స్వయం పాలన, ఉద్దేశిత పీసాచట్టం అమలు కోసం గిరిజన ప్రాంతాల్లో ఆదివాసీ సంఘాలు పోరాటాలను కొనసాగిస్తూనే ఉన్నాయి. తెలంగాణలో కెసిఆర్ ప్రభుత్వం వీరిస్వయం పరిపాలనే లక్ష్యంగా ప్రత్యేక గ్రామపంచాయతీలు ఏర్పాటు చేసి ప్రత్యేక నిధులు కేటాయించింది కూడా. పోడు భూముల విషయంలోనూ ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తున్నది. పోడు చేసుకుంటున్న ఆదివాసీలపై, పోడు భూముల్లో ఆదివాసీలు వేసుకున్న గుడిసెలను అటవీశాఖ అధికారులు తొలగించడం, దాడులు చేయడం, తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం, తమ గుడిసెలు తొలగించవద్దంటూ అధికారులను అడ్డుకునే ప్రయత్నం చేయడం అక్కడక్కడా చోటు చేసుకుంటున్నాయి. 1/70 పీసా, అటవీ హక్కుల చట్టం అమలు చేయాలని, ఏజెన్సీలో భూ దురాక్రమణపై కమిటీ వేయాలని, ఏజెన్సీ ప్రాంతాన్ని ఒక యూనిట్‌గా కలిపి స్వయం పాలన కల్పించాలని, ట్రైబల్ సబ్ ప్లాన్ నిధులు సంపూర్ణంగా ఆదివాసీలకే కేటాయించాలని, గొండు, కోయ వారికి పదో తరగతి వరకు వారి మాతృభాషలోనే బోధన చేయాలని, జి.ఒ.నెం.3ని అమలు చేయాలని ఆదివాసీలు చేసే డిమాండ్ల పరిష్కారం కోసం ప్రభుత్వం కృషిచేస్తూ గిరిజన అభివృద్ధికి ఇతోధిక సంక్షేమ కార్యక్రమాల అమలు అనివార్యంగా, అత్యవసరంగా చేయాల్సి ఉంది. ●

# డయల్ యువర్ కమీషనర్

**విజయవాడ క్రైం, జనవరి 6, ప్రభాతవార్త**



ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న డయల్ యువర్ కమీషనర్ కార్యక్రమంలో సిపి క్రాంతి రాణా టాటా శుక్రవారం 10 ఫిర్యాదులను అందుకున్నారు. వీటిలో ట్రాఫిక్ సమస్యలు, ఆసాంఘిక శక్తులు, కుటుంబ కలహాలు, ఆర్థిక నేరాలు, స్థలం తగాదాలు తదితర సమస్యలకు సంబంధించిన కాల్స్‌ను ఆయన అందుకున్నారు. ఆయా అధికారులతో మాట్లాడి చట్టపరిధిలో వాటిని పరిష్కరించాలని ఆదేశించారు.

# సూయెజ్ ట్రీట్మెంట్ ప్లాంట్‌లో పంపింగ్ హౌస్‌కు పెయింటింగ్ వేయాలి

**: మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**

**విజయవాడ కార్పొరేషన్, జనవరి 6, ప్రభాతవార్త** 16వ డివిజన్, రామలింగేశ్వరనగర్ లోని 10 యంఎల్‌డి సూయెజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ లోపల ఉన్న పంపింగ్ స్టేషన్ లోపలన పంపింగ్ హౌస్‌కి పెయింటింగ్స్ వేయాలని, లోపల ఉన్న వేస్ట్ చెత్తను బయట వేసి గ్రీనరీని ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. నగర పర్యటనలో భాగంగా ఆయన శుక్రవారం ప్లాంట్ నందు నూతనంగా నిర్మిస్తున్న టాయిలెట్స్, కాంపౌండ్‌వాల్ నిర్మాణం, ప్లాంట్‌లో తలుపులు, కిటికీలను మార్చడం తదితరాలను అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం సర్కిల్-3 పరిధి లోని 15వ డివిజన్ వెలగపూడి సుబ్బారావు క్రాస్ రోడ్స్‌లో సిసి రోడ్లను పరిశీలించారు. 15వ డివిజన్ వెలగపూడి సుబ్బారావు క్రాస్ రోడ్స్‌లో నూతనంగా వేసిన సిసి రోడ్ల నాణ్యతను రీబౌండ్ హ్యామర్‌తో పరిశీలించారు. రోడ్డు లోతు పరిమాణం నిబంధనల ప్రకారం ఉందీ లేనిదీ స్వయంగా ఆయన పరిశీలించారు. రోడ్ల బిల్లులను తనిఖీ చేశారు. 15వ డివిజన్ లోని పార్క్‌లో అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులను పరిశీలించారు. పర్యటనలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు చంద్రశేఖర్, ఏఎస్ఎన్ ప్రసాద్, ఏడిహెచ్ శ్రీనివాస్ ఇతర అధికారులతో పాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# దాళ్వా సాగుకు రంగం సిద్ధం

**చాట్రాయి, జనవరి6, ప్రభాతవార్త** చాట్రాయి మండలంలో దళ్వా సాగుకు రైతులు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. ఇప్పటికే నార్లు నాటు వేసే దశకు రావటంతో నాట్లు వేసేందుకు పరుగులు పెడుతున్నారు. సార్వా సాగు షుమారు 25వేల ఎకరాల వరకు ఉండగా దాళ్వా మాత్రం పది వేల ఎకరాల వరకు ఉండవచ్చునని అధికారులు అంచనాలు వేస్తున్నారు. మెట్ట ప్రాంతమైన చాట్రాయి మండలంలో దాళ్వా వరి సాగు కంటే మొక్కజొన్న వైసే మక్కువ చూపుతుండటంతో దాళ్వా సాగు గణనీయంగా తగ్గుతుంది. అయితే ఈ ఏడాది వర్షాలు అధికంగా పడటంతో చెర్వుల నిండా నీరు ఉండటంతో సాగుకు ఎటువంటి ఇబ్బంది ఉండదనే అభిప్రాయంలో రైతులు ఉన్నారు. అయితే అధిక వర్షాల వల్ల సార్వా పంట దిగుబడి గణనీయంగా తగ్గిపోయి ఎకరాకు 40 బస్తాల వరకు అవ్వాల్సిన వరి కేవలం 25 నుండి 30బస్తాలతోనే సరిపెట్టుకోవల్సిన పరిస్థితి ఏర్పడింది. దీనితో రైతులకు సార్వా పంట వల్ల నష్టాలను ఎదుర్కొన్నారనే చెప్పక తప్పదు. అయితే ప్రభుత్వం మెలక వచ్చిన ధాన్యం కూడా కొనుగోలు చేస్తామని సాక్షాస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రకటన చేసినప్పటికీ చాట్రాయి మండలంలో అధికారులు రైతులకు అండగా లేరని అన్నదాతలు ఆరోపిస్తున్నారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ అనేక ఆంక్షలు పెట్టి రైతుల వద్ద నుండి కొనుగోలు చేయకపోవటంతో దళారుకే ధాన్యాన్ని అమ్ముకోవల్సిన పరిస్థితి ఏర్పడింది. అందువల్ల దాళ్వా వరి సాగు కాకుండా మొక్కజొన్ననే రైతులు ఎంచుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే నార్లు వచ్చాయని మరో పది, ఇరవై రోజుల్లో నాట్లు మొత్తం పూర్తి అయ్యే అవకాశాలు ఉన్నాయని రైతులు తెలియచేస్తున్నారు. ఎన్ని నష్టాలు వచ్చినా రైతులు మాత్రం సాగు చేయక తప్పదని ప్రభుత్వాలు రైతుల పక్షపాతి అని చెప్పుకోవటమే కాని వారికి న్యాయం చేయటం లేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# బెజవాడలో సెక్షన్ 30 పోలీస్ యాక్ట్

**విజయవాడ క్రైం, జనవరి 6, ప్రభాతవార్త**

బెజవాడలో శాంతి భద్రతలకు విఘాతం కల్గకుండా ఉండేందుకు గాను సెక్షన్ 30 పోలీస్ యాక్ట్‌ను విధించినట్లు నగర పోలీస్ కమీషనర్ క్రాంతిరాణా టాటా తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు అమలులో ఉన్న సమయంలో పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఎటువంటి సభలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నా కార్యక్రమాలకు ముందస్తుగా పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని పేర్కొన్నారు. నిషేధాజ్ఞలు అతిక్రమించి నిర్వహించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

# ఆర్టీసి బస్సుల్లో సురక్షితంగా సుఖవంతంగా ప్రయాణించండి

**.. ఎమ్మెల్యే రక్షణనిధి వెల్లడి**

**ఎ కొండూరు, జనవరి 6, ప్రభాతవార్త :**

ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు ఆర్టీసి డిపో నుండి కొత్త రూట్లలో డిపో మేనేజర్ ఎం.వేణు ప్రవేశపెట్టిన బస్సులను స్థానిక ఎమ్మెల్యే కె.రక్షణనిధి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ డిపో నుండి హైదరాబాద్, మియాపూర్, ద్వారక తిరుమల (చిన తిరుపతి), మధిర రూట్లకు అధికారులు ప్రవేశపెట్టడం జరిగిందని ప్రతి ఒక్కరు ఆర్టీసి బస్సుల్లో ప్రయాణించి సురక్షితంగా సుఖవంతంగా గమ్యానికి చేరుకోవాలని అన్నారు. ప్రైవేటు బస్సుల్లో ప్రయాణం సురక్షితం కాదని ఆర్టీసి బస్సుల్లో ప్రయాణించి సంస్థకు సలహాలు, సూచనలు ఇస్తూ తమ సహకారం అందించాలని అధికారులు, సిబ్బంది ప్రయాణీకులతో సఖ్యతగా మెలగాలని, సంస్థకు ప్రయాణీకులే ఆయువుపట్టు అని ఎమె మ్మెల్యే రక్షణనిధి పేర్కొన్నారు. సిబ్బంది పాల్గొన్నారు.




# విజయవాడ వార్త

# సిబార్‌లో ఆయుర్వేదం, జీవనవిధానంపై సెమినార్

**పెదకాకాని, జనవరి. 6, ప్రభాతవార్త:** సిబార్ దంత కళాశాలనందు ఆయుర్వేదం, జీవన విధానం అంశంపైన శుక్రవారం సెమినార్ నిర్వహించాటం జరిగింది. ఈ సెమినార్‌కు ముఖ్యఅతిధిగా ఆయుర్వేదప్రభుత్వ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డా॥కూరపాటి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈసందర్భంగా అయిన మాట్లాడుతూ ఆయుర్వేద వైద్యం యొక్క ప్రాశస్త్యం, అన్నిరకాల వ్యాధులలో ఆయుర్వేద వైద్యం యొక్కప్రాముఖ్యతమరియు ఆయుర్వేదవైద్యం పై ప్రజల్లో ఉన్న అపోహలు మొదలగు వాటపై సవివరంగా ప్రసంగించారు, ఈకార్యక్రంలో కళాశాల డీన్. డా॥యల్. కృష్ణప్రసాద్, ఇతర అధ్యాపకులు మరియు హౌస్‌సర్జన్స్ పాల్గొన్నారు.



# ఘనంగా ప్రారంభమైన రాష్ట్ర మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలు

**గుంటూరు స్పోర్ట్స్, జనవరి 6, ప్రభాతవార్త :** స్థానిక ఎన్టీఆర్ మున్సిపల్ క్రీడాప్రాంగణంలో శుక్రవారం 40వ ఆంధ్రప్రదేశ్ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలు ఏపి మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమయ్యాయని సంఘ అధ్యక్షులు షేక్ లాల్ వజీర్ తెలిపారు. ఈ పోటీలకు రాష్ట్ర నలుమూలల నుండి సుమారు 600మందికి పైగా క్రీడాకారులు మరియు అధికారులు పాల్గొన్నట్లుగా ఆయన తెలిపారు. కార్యక్రమాన్ని 5కిలోమీటర్ల పరుగు పందెంతో ముఖ్యఅతిధి ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ వయస్సు పైబడినప్పటికీ ఎంతో ఉత్సాహంగా క్రీడాకారులు వివిధ క్రీడల్లో పాల్గొంటున్నారని వారిని ఆదర్శంగా తీసుకొని యువత కూడా ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఆయన తెలిపారు. ఆ తర్వాత జరిగిన మార్చ్‌ఫాస్ట్ నందు రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన క్రీడాకారులతో మార్చ్‌ఫాస్ట్ నిర్వహించగా గౌరవాతిథులు క్రీడావందనాన్ని స్వీకరించారు. అనంతరం సంఘ అధ్యక్షులు షేక్ లాల్ వజీర్ ఏపి మాస్టర్ అథ్లెటిక్స్ జెండాను ఎగురవేశారు. వివిధ జిల్లాల క్రీడాకారులతో క్రీడా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు లాల్ వజీర్ మాట్లాడుతూ కరోనా తర్వాత ఈ పోటీలను మన గుంటూరులో నిర్వహించడం ఎంతో ఆనందదాయకమని, ఈ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులు ఫిబ్రవరిలో హర్యానా రాష్ట్రంలోని కురుక్షేత్రంలో జరగబోయే జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి కె.రవి మాట్లాడుతూ ఈ క్రీడల పోటీల వలన వయస్సు పైబడిన క్రీడాకారులకు తమ యొక్క ఆరోగ్యంపై దృష్టి పెట్టే ప్రయత్నంగా సాగుతూ ఉన్నారు. ఈ రోజుల్లో చిన్న వయస్సులోనే వస్తున్నటువంటి షుగర్, బిపి, హార్ట్ స్ట్రోక్ నుంచి తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాటిబండ్ల సీతారామయ్య స్కూల్ విద్యార్థులచే చేయించినటువంటి ఎన్‌సిసి మార్చ్‌ఫాస్ట్ ఆహుతులను ఎంతగానో అలరించింది. ఈ కార్య క్రమంలో సంఘ కోశాధికారి సాంబశివరావు, మద్దిలేటి రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ నజీర్, జాయింట్ సెక్రటరీ కాలేషావలి, వై లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.






# ఘనంగా ఎబిఎస్‌టిఏ దర్బార్‌లో సాబిర్‌పాక్, బొగ్దాది బాబా వారి తేర్‌వి షరీఫ్

**వేమూరు, జనవరి 6, ప్రభాత"వార్త" :**

నఖీబుల్ ఔలియా హజరత్ మొహమ్మద్ అతావుల్లా షరీఫ్ షాతాజ్ ఖాదరీ బొగ్దాది బాబా (బాబె-ఎ-బొగ్దాద్ షరీఫ్, చీమలపాడు) హజరత్ అలీ అహ్మద్ సాబిర్ కలియరీ (ర.అ.) (కలియర్ షరీఫ్) వారి తేర్‌వి షరీఫ్‌ను సాంప్రదాయ బద్ధంగా, భక్తిశ్రద్ధలతో శుక్రవారం వేమూరు మండలం జంపని ఎబిఎస్‌టి దర్బార్‌లో నిర్వాహకులు అతా మొహమ్మద్ నిజాముద్దీన్ నిజామిషాతాజ్ ఖాదరీ వారు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం 7 గంటలకు ఎబిఎస్‌టిఏ దర్బార్‌లో నిరతాన్నదాత, నఖీబుల్ ఔలియా అతావుల్లా బాబా బొగ్దాది బాబా వారి దివ్య ఆశీస్సులతో కులమతాల కతీతంగా ప్రసాదం పంపిణీ చేససినట్లు 'నిజాంబ' తెలిపారు.




# జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారుడు నాగరాజు

**- క్రీడా దుస్తులు అందచేసి ప్రోత్సహించిన ఎంపిపి**

**ఎ కొండూరు, జనవరి 6, ప్రభాతవార్త :**

ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం కంభంపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి పి.నాగరాజు అండర్-19 త్రోబాల్ పోటీల్లో రాష్ట్రస్థాయిలో అత్యంత ప్రతిభ కనపర్చి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ వెంపాటి నూతన్ ప్రసాద్ శుక్రవారం ప్రభాత'వార్త'కు తెలిపారు.

గత నెల 22, 23, 24 తేదీల్లో విశాఖపట్నంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో అత్యంత ప్రతిభ కనపర్చి ఆంధ్ర రాష్ట్ర జట్టు తరపున జాతీయ స్థాయికి ఎంపికైనట్లు త్వరలో ఢిల్లీలో జరగబోయే జాతీయ స్థాయి పోటీల్లో కూడా నాగరాజు అత్యంత ప్రతిభ కనపర్చి కళాశాలకు, మండలానికి ఎన్‌టిఆర్ జిల్లాకు మంచిపేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థి నాగరాజుకు ప్రిన్సిపాల్ నూతన్ ప్రసాద్, సిబ్బంది అభినందించి తమ ఆశీస్సులు తెలిపారు. ఎ కొండూరు ఎంఇపి కాలసాని నాగలక్ష్మి, చెన్నారావు (రాడ్) దంపతులు క్రీడాకారుడు నాగరాజుకు క్రీడా దుస్తులు అందచేసి ప్రోత్సహించారు.




# అర్హులందరికీ ఇళ్లు

**చాట్రాయి, ప్రభాతవార్త**


ఆంధ్రప్రదేశ్ ఆరష్టంలో అందరికీ విద్య వైద్యం అందించటంతోపాటు పేదలందరికీ ఇళ్ల స్థలాలు, ఇళ్లుకే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని నూజివీడు శాసనసభ్యులు మేకా ప్రతాప్ అప్పారావు చెప్పారు. ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చాట్రాయి మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జగనన్న సంపూర్ణ గృహహక్కు పథకం కింద పట్టాల పంపిణీ మేగా మేళా సందర్భంగా లబ్దిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తుంటే తెలుగుదేశం నేతలు ఓర్వలేకపోతున్నారని అందువల్లే కోర్టులకు వెళ్లి ఏదోవిధంగా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా దోచుకోవటానికే సమయం సరిపోయిందని పేదల సంక్షేమం గురించి ఏనాడూ పట్టించుకున్న దాఖలాలు లేవని చెప్పారు. గత ఎన్నికలలో కోలుకోలేని దెబ్బతిన్నప్పటికీ ఇళ్లస్థలాలతో అడ్రస్సు గల్లంతు అవుతుందనే భయం చంద్రబాబుకు కల్గిందని ఆయన ఆరోపించారు. పార్టీలతో సంబందం లేకుండా పారదర్శంగా పాలన అందిస్తున్న ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని గతంలో జన్మభూమి కమిటీలు పెట్టి పచ్చచొక్కాలకు ఎటువంటి ప్రయోజనాలు చేశారో అందరూ చూశారని అందుకే 23సీట్లుతో సరిపెట్టారని ఆయన దుయ్యపట్టారు. జగన్మోహన్‌రెడ్డి భాద్యతలు చేపట్టిననాటినుండి పాదయాత్రలో చేసిన హామీలు నెరవేర్చటమే లక్ష్యంగా పెట్టుకున్నారని చెప్పారు. వైద్యం విషయానికి వస్తే ప్రతి గ్రామంలో ఆసుపత్రి ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఉందని చెప్పారు. అర్హత ఉండి ప్రభుత్వ పథకాలు ఎవరికైనా రాకుంటే తమ దృష్టికి తీసుకురావాలని తక్షణమే పరిష్కారాం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనిన్ చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధితో పాటు ప్రజలకు అందుతున్న సంక్షేమ ఫలాలలను చూసి తెలుగుదేశం నాయకులు ఓర్వలేకపోతున్నారని ఆయన ఆరోపించారు. ధాన్యం కొనుగోలు చేసినప్పటికీ లారీల కొరత వల్ల ఎగుమతి ఆలస్యం అవుతోందని చెప్పారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకుంటే దళారులు దోచుకుతినేవారని చెప్పారు. అందువల్ల నిజాయితీగా పనిచేస్తున్న ఎమ్మెల్యే ప్రతాప్ నాయనకు, ముఖ్యమంత్రి జగన్‌కు అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోఎం.పి.పి. లంకా నిర్మల, తహిశిల్దారు విశ్వనాధరావు, ఎం.డి.ఓ. మురళీమోహన్, ఎపిఎం శేఖర్, ట్రాన్స్‌కో ఎ.ఇ. సంజయ్, మండల వైసిపి నాయకులు మిద్దె బాలకృష్ణ., చెలికాని సత్యధర్మారావు, దామెర ప్రసాద్‌బాబు, కారంగుల శ్రీనివాసరావు, పర్సా చెన్నారావు, చళ్లగుళ్ల రాజా, చింతకుంట్ల వేంకటేశ్వరరావు, నర్సింహరావు, పామర్తి నాగేశ్వరరావు, పుచ్చకాయల అప్పిరెడ్డి , ఉప్పాల శోభన్‌బాబు. మిద్దె శివాజీ పాల్గొన్నారు.



# అక్రమ మైనింగ్‌ను అడ్డుకొంటాం - ప్రభుత్వ వనరులు దుర్వినియోగం కానివ్వం

- ఎమ్మెల్యే కిలారి కనుసన్నల్లోనే అక్రమ మైనింగ్
- చోద్యం చూస్తున్న అధికారులు
- మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రుమార్

**పొన్నూరు, జనవరి 6, ప్రభాతవార్త:** అక్రమ మైనింగ్‌ను అడ్డుకొంటామని, ప్రభుత్వ వనరులను దుర్వినియోగం కానివ్వబోమని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. చేబ్రోలు మండలంలో సుద్దపల్లి గ్రామంలోని క్వారీల్లో అక్రమంగా జరుగుతున్న గ్రావెల్‌ను శుక్రవారం స్వయంగా వెళ్ళి అడ్డుకొన్నారు. అక్రమ మైనింగ్‌ను అడ్డుకోలేని ప్రభుత్వ యంత్రాంగం మైనింగ్ దోపిడీని అడ్డుకొంటున్న టిడిపి నాయకులను పోలీసుల అండదండలతో అడ్డుకొంటుందన్నారు. మైనింగ్ అక్రమాలకు పాల్పడుతున్న వ్యక్తులపై లక్షలాదిరూపాయాలు జరిమానాలు విధించామని అధికారులు చెప్తున్న మాటల్లో వాస్తవం లేదన్నారు. ఏ ఒక్కరినీ అరెస్టు చేసిన దాఖలాలు కూడా లేవన్నారు. తాజాగా వీరానాయకునిపాలెం సమీప ప్రాంతాల్లో 100నుండి 150అడుగుల లోతులో అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు జరుగుతున్నా మైనింగ్, పోలీసు, రెవెన్యూ అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. స్థానిక ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య కనుసన్నల్లోనే అక్రమ మైనింగ్ జరుగుతోందనడానికి అధికారుల దొంగ నిద్రే సాక్ష్యం అన్నారు. క్వారీ ప్రాంతానికి వెళ్ళిన ధూళిపాళ్ళ నరేంద్రకుమార్‌ను, కార్యకర్తలను, అభిమానులను అక్కడి నుండి పంపించేందుకు పొన్నూరు, చేబ్రోలు, తెనాలి పోలీస్ స్టేషన్ల నుంచి సిబ్బందిని తెప్పించడం ఆశ్చర్యం కలుగుతుందన్నారు. ఇప్పటికైనా మైనింగ్, రెవెన్యూ, పోలీసు అధికారులు అక్రమ మైనింగ్‌ను అడ్డుకొంటారా లేదా, గతంలో మాదిరిగానే తాత్కాలిక విరామం ప్రకటించి చేతులు దులపుకొంటారో వేచి చూడాల్సి ఉంది. నరేంద్రకుమార్‌ను అరెస్టు చేసి పోలీసు జీపులో ఎక్కించి ఎమ్మెల్యే స్వగ్రామం చింతలపూడి ఆయన స్వగృహంలో నిర్భంధించారు.



అధికారులు-నరేంద్రకుమార్ మధ్య వాగ్వివాదం



క్వారీల్లో పర్యటించి వివరాలను తెలుసుకొంటున్న నరేంద్రకుమార్

# సాంప్రదాయాలను ప్రోత్సహించేందుకే ముగ్గుల పోటీలు

**- రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు**

**రాజుపాలెం, జనవరి 6 ప్రభాతవార్త :** రాజకీయాలకతీతంగా మహిళలతో మమేకమయ్యేందుకు, సాంప్రదాయాలను ప్రోత్సహించేందుకే నియోజకవర్గ స్థాయి వైఎస్సార్ గ్రామీణ ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నామని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు అన్నారు. శుక్రవారం సత్తెనపల్లి పట్టణంలోని 13,14 వార్డులలో, రాజుపాలెం మండలంలోని అంచులవారిపాలెం గ్రామంలో జరిగిన ముగ్గుల పోటీల్లో ఆయన పాల్గొని పరిశీలించారు. పట్టణంలో 182 మంది, అంచులవారిపాలెం గ్రామంలో 317 మంది పోటీల్లో పాల్గొన్నారు. గత ఏడాది కంటే అత్యధిక మంది మహిళలు ఈ పోటీల్లో పాల్గొనడం వల్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. నిత్యం రాజకీయాలతో యాంత్రికంగా జీవించే స్థితి నుంచి ఎక్కువ మంది మహిళలతో కలిసి పని చేసేందుకు, వారిలో నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఈ పోటీలు ఉపయోగపడు తున్నాయన్నారు. ఈ ఏడాది నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతున్న పోటీల్లో పది వేల మందికి పైగా పాల్గొనే అవకాశం ఉందని వివరించారు. పాల్గొన్న ప్రతి ఒక్క మహిళకు పార్టీ నుంచి బహుమతి అందిస్తున్నామన్నారు. ప్రతి ఏడాది నియోజకవర్గస్థాయి విజేతల్లో ఇద్దరిని లక్షాధికారులను చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉమెన్స్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ డైరెక్టర్ డాక్టర్ గీతా హసంతి, 13వ వార్డు కౌన్సిలర్ బండి రాజ్యలక్ష్మి, నాయకులు మల్లికార్జున్‌రెడ్డి, 14వ వార్డు నాయకులు గద్దం వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్, అంచులవారిపాలెం సర్పంచ్ అంచుల రామాంజనేయులు, రాజుపాలెం మండల కన్వీనర్ ఏపూరి శ్రీనివాసరావు, వైస్ ఎంపిపి హరిసూరమ్మ, నాగేశ్వరరావు, వైస్ సర్పంచ్ గలభ ధనలక్ష్మి, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కోపల్లె, బుర్రిపాలెం గ్రామాల్లో ఆలపాటి రచ్చబండ

**తెనాలి, జనవరి 6, ప్రభాత వార్త :** మండల పరిధిలోని కోపల్లె, గుడివాడ గ్రామాల్లో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ శుక్రవారం రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలతో మమేకమై ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను దుయ్యబట్టారు. నీటిపన్నులు, ఇంటి పన్నులు, బస్సు చార్జీలు, విద్యుత్ చార్జీలతో పాటు నిత్యావసరాల ధరల పెరుగుదలపై ప్రజలు అనుభవిస్తున్న సమస్యలను ఎకరువుపెట్టారు. ఆలపాటికి ఆయా గ్రామాల్లో అపూర్వ ఆదరణ లభించింది. రానున్న ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వాన్ని ఇంటికి పంపించాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం యువగళం పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో గ్రామాల ప్రజలు, అభిమానులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బ్యాట్‌మెంటన్‌లో బంగారు పతకాలను సాధించిన ఎఎస్ఎన్ విద్యార్థులకు అభినందనలు

**తెనాలి, జనవరి 6, ప్రభాత వార్త :** గత ఏడాది డిసెంబర్ 29,30తేదీల్లో ఆచార్య నాగార్జున యూనివర్శిటీ అంతర్ కళాశాలల పురుషుల బాల్, బ్యాట్‌మెంటన్ పోటీల్లో ఎఎస్ఎన్ డిగ్రీ కళాశాల విద్యార్థులు టీమ్ ఛాంపియన్ షిప్‌ను కైవసం చేసుకుని బంగారు పతకాలను సాధించారు. ఇంతే కాకుండా మెమోరియల్ రోలింగ్ ట్రోఫీని గెలుచుకున్నారు. తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ శుక్రవారం పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.



# చెంచుపేటలో గడప గడపకు మన ప్రభుత్వం

**తెనాలి, జనవరి 6, ప్రభాత వార్త :** చెంచుపేట 27వ వార్డులో శుక్రవారం ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ప్రభుత్వ ఆదేశాల మేరకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. 27వ వార్డు సమన్వయ కర్త రావి ప్రశాంత్‌కు వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొనగా ఎమ్మెల్యే శివకుమార్ మాట్లాడుతూ వైఎస్ఆర్ పెన్షన్ కానుక పెంపుదల, ఆసరా, భరోసా, విద్యాదీవెన, చేదోడు, అమ్మఒడి, ఫీజు రీయంబర్స్‌మెంట్, రైతు భరోసా, ఆరోగ్యశ్రీ సేవలు, పేదలందరికి ఇళ్ళు, జలయజ్ఞం, మనబడి, నాడునేడు, కంటి వెలుగు, వైఎస్ఆర్ భీమా తదితర పథకాలను లబ్ధిదారులకు అందతున్నాయో, లేదో ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అర్హత కలిగిన వారికి పథకాలు అందకపోతే తమ దృష్టికి తేవాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పరిశుద్ధరావుకు సత్కారం

**తెనాలి, జనవరి 6, ప్రభాత వార్త :** ఎన్టీఆర్ శత జయంతి మహోత్సవాల్లో భాగంగా రంగస్థల కళాకారుడు కొమ్మతోటి పరిశుద్ధరావును తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కె.రాజా, శెట్టి చంద్రం, యోహాను, దుర్గాప్రసాద్, దాసరి సుభాకర్, నాగేశ్వరరావు, రైల్వే నాగరాజు, పెమ్మసాని పోతురాజు, ఈదర శ్రీనివాసరావు, గుమ్మడి ప్రసాద్, ఎన్టీఆర్ జగన్, ముప్పానేని రాఘవరావు, దాసరి ముత్తయ్య, అప్పయ్య, జి.యోహాను, శ్రావణ్, నల్లూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# తమ్మినేని తన పంథా మార్చుకోవాలి

### టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగ అధికార ప్రతినిధి ఈదర వెంకట పూర్ణచంద్

**తెనాలి, జనవరి 6, ప్రభాత వార్త :** శవ రాజకీయాలు చేస్తుంది వైసిపియేనని రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉండి బాధ్యత మరచి నోటికి ఎంత వస్తే అంత మాట్లాడుతున్న స్పీకర్ తమ్మినేని సీతారామ్ తన పంథా మార్చుకోవాలని టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగ అధికార ప్రతినిధి ఈదర వెంకట పూర్ణచంద్ అన్నారు. శుక్రవారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రిని శవాన్ని గుర్తుగా పెట్టుకోమని మాట్లాడటం అవివేకమన్నారు. శవ రాజకీయాలు వైసిపికి బ్రాండ్ అంబాసిడర్‌గా మారాయన్నారు. బాబాయిని చంపి అది అడ్డం పెట్టుకొని ఇతర పార్టీల మీద నిందలు వేస్తూ కాలయాపన చేస్తున్నది ఎవరో ప్రజలకు తెలుసన్నారు. కందుకూరు, గుంటూరు ప్రమాదాలకు రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత వహించాలన్నారు. ఒక ప్రతిపక్ష నాయకుడు సభకు అవసరమైన భద్రతా ప్రమాణాలు పాటించకుండా వారి మృతికి కారణమైంది ప్రభుత్వమేనన్నారు. శుక్రవారం కందుకూరులో పరామర్శకు వెళ్ళిన తమ్మినేనికి జరిగిన పరాభవమే దీనికి నిదర్శనమన్నారు. ఇకనుంచైనా ప్రభుత్వం శవ రాజకీయాలు మానుకొని ప్రజా సంక్షేమానికి కృషి చేయాలని ఆయన హితవు పలికారు.



# మాట తప్పని సీఎం జగన్మోహనరెడ్డి

### - ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య

**పొన్నూరు, జనవరి 6,ప్రభాతవార్త:** ప్రజా సంకల్పయాత్రలో ప్రజలను దగ్గరగా చూసిన జగన్మోహనరెడ్డి ఆయా వర్గాలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిస్థాయిలో కృతకృత్యులయ్యారని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. పట్టణంలోని 22వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఇంటింటికి తిరిగి ఆయా కుటుంబాలకు జగన్మోహనరెడ్డి పాలనలో అందించిన లబ్ది గురించి వివరించారు. ఈ సందర్భంగా గత పాలకులు ప్రజా సంక్షేమాన్ని విస్మరించారన్నారు. జన్మభూమి కమిటీలను అడ్డుగా పెట్టి దోచుకో...దాచుకో..అనే విధంగా ప్రజా ధనాన్ని స్వాహా చేశారన్నారు. జగన్మోహనరెడ్డి అధికారంలోకి వచ్చాక సంక్షేమం అంటే ఏ విధంగా ఉంటుందో అమలు చేసి చూపించారన్నారు. జగన్మోహనరెడ్డి అమలు చేస్తున్న పథకాలన్నీ అప్పట్లో ఏమయ్యాయని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ డాక్టర్ నలమలపు రాధ, మునిసిపల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ యక్కటి హనుమాన్ ప్రసాద్, ఆకుల వెంకటేశ్వరరావు, నాగసూరి ప్రతాప్‌కుమార్, వట్టిప్రోలు రంగారావు, దాసరి నారాయణరావు, షేక్ మహమ్మద్(మాము), షేక్ సైపుల్లా, షేక్ వలిబాషా, ఆరేటి మధు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఏపీ ఫార్మసీ కౌన్సిల్‌లోకి విజ్ఞాన్ ఫార్మసీ అధ్యాపకురాలు

**పొన్నూరు, జనవరి 6,ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్ ఫార్మసీ కళాశాల అధ్యాపకురాలు ప్రొఫెసర్ పులిపాటి సౌజన్య ఏపీ ఫార్మసీ కౌన్సిల్‌లో నామినేటెడ్ మెంబర్‌గా ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.శ్రీనివాసబాబు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భారతదేశ ఔషధ రంగాన్ని పరీక్షించి, పరిరక్షించే భారత ఫార్మసీ కౌన్సిల్ అనుసంధానంగా నడిచే ఏపి ఫార్మసీ కౌన్సిల్ విభాగంలో సభ్యులుగా డాక్టర్ పులిపాటి సౌజన్యని నామినేటెడ్ మెంబర్‌గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు. ఆమె16ఏళ్ళుగా విజ్ఞాన్స్ ఫార్మసీ కళాశాలలో అధ్యాపకురాలిగా సేవలందిస్తున్నారని కొనియాడారు. ఫార్మసీ విద్యకు ఆమె పరిశోధనలతో పాటు ప్రచురించిన మ్యాగజైన్లు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఈ పదవిలో ఐదు సంవత్సరాలపాటు పనిచేసే అవకాశం ఇచ్చిందన్నారు. నామినేటెడ్ మెంబర్‌గా ఎంపికైన పులిపాటి సౌజన్యను ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసబాబు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది అభినందించారు.



# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# సంక్షేమం అభివృద్ధి వైసిపి ఏజెండా

**బాపట్ల,జనవరి6,ప్రభాతవార్త:** ఇంటింటికి సంక్షేమం ప్రతి ఒక్కరు అభివృద్ధి ముఖ్యమంత్రి జగన్మోహాన్‌రెడ్డి ప్రధాన ఏజెండా అని మాజి డిప్యూటీ స్పీకర్ కోనా రగుపతి అన్నారు. బాపట్ల మండలం అడవి-1 పంచాయితి లో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అడవిపల్లిపాలెం పంచాయితి లో పర్యటించి లబ్ధిదారులకు అందిన సంక్షేమ పథకాలవివరాలకు సంబందించిన కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కోనా రఘుపతి మాట్లాడుతూ ప్రతి ఇంటికికూడా సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి జగన్మోహాన్‌రెడ్డి అందజేశారన్నారు. వాటికి సంబందించిన కరపత్రాలను లబ్ధిదారులకుఅందజేశారు. సంక్షేమం అభివృద్ధిని రెండు కళ్లుగా బావించి ప్రతి ఒక్కరికి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌కే దక్కుతుందన్నారు. గ్రామాలో అన్ని మౌళిక వసతులుఏర్పాటుకు సిఎం కృత నిచ్చయంతో ఉన్నారన్నారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉనాన్నయో లేదో అని ఈ గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమం ద్వారా ముందుకు తీసుకెళుతూ పరిష్కరిస్తున్నామన్నారు. అనంతరం లబ్ధిదారులతో ఆయన ప్రత్యేంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చిన్నపోతుల హారిబాబు, మండల పార్టీ అధ్యక్షులు కోకి రాఘవరెడ్డి, డెవిడ్, నక్కా వీరారెడ్డి, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# రైతులు అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలి

**బాపట్ల,జనవరి6,ప్రభాతవార్త :** రైతులు అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి అదాల విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. బాపట్ల వ్యవసాయ కళాశాలలో రెండు రోజుల పాటు జరుగనున్న 52వ పరిశోధన, విస్తరణ సలహా మండలి కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంబించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్య అతిదిగా పాల్గొన్న ఉప కులపతి అదాల విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ రైతులకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని అధునాతన సాగు పద్దతులను అధిక దిగుబడులు ఇచ్చే వంగడాల రూపకల్పనకు అచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం నిరంతరం కృషి చేస్తుందన్నారు. విశ్వవిద్యాలయం డ్రోన్ టెక్నాలజీ లో పేటెంట్ సాధించి వ్యవసాయ పాలిటెక్నిక్ విద్యార్థులకు శిక్షణ ఇస్తుందన్నారు. విశ్వవిద్యాలయం రూపొందించిన వరి వంగడాలు జాతీయ స్థాయిలో అత్యధిక శాతం వినియోగంలో ఉన్నాయన్నారు. పూర్వఉపకుపతి పి.రఘవరెడ్డి మాట్లాడుతూ వాతావరణ పరిస్థితులను అనుసరించి పంటలసాగును చేపట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు ఐ.తిరుమలరెడ్డి మాట్లాడుతూ రైతులు రసాయినిక ఎరువులను వాడకుండా సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గు చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ డీన్ వి.శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ జి.రామారావు, అసోసియేట్ డైరెక్టర్ అఫ్ రిసెర్చ్ జి.రామారావు, మాజి డీన్, ఎన్ శ్రీరామరెడ్డి, కృషి విజ్ఞానకేంద్రం, ఏరువాక కేంద్రం వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్తలు, సలహా మండలి సభ్యులు, వ్యవసాయ పారిశ్రామిక వేత్తలు, తదితరులు పాల్గొన్నారు.



# అత్యంత వైభవంగా ఆరుద్రమహోత్సవం

**బాపట్ల,జనవరి6,ప్రభాతవార్త :** బాపట్ల పట్టణంలో వేంచేసియున్న గంగా పర్వతవర్దనీ సమేత శ్రీరామలింగేశ్వర స్వామి అలయంలో గురువారం అర్ధరాత్రి నుంచి శుక్రవారం తెల్లవారు జాము వరకు అరుద్రమహాత్సవాన్ని అత్యంత ఘనంగా, వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అలయ అర్చకులు నెమలికంటి హానుమంతరావు మాట్లాడుతూ శివ ముక్కోటి సందర్భంగా అత్యంత వైభవంగా స్వామివారికి భారీగా 315 లీటర్ల ఆవుపాలు, ఆవు పెరుగు 108 లీటర్లు, ఆవునెయ్యి 54కేజీలు, తేనె54 కేజీలు, పంచదార 108 కేజీలు, విభూతి108కేజీలు, గంధం 45 కేజీలు, కొబ్బరి నీళ్ల 306 బొండాలు, 9 రకాల పండ్ల రసాలు, పన్నీరు 27లీటర్లు, వివిధ పుణ్య నదీ జలాలతో పాటు గంగాజలం 27 లీటర్లు, సుంగంద ద్రవ్యజలం 27 లీటర్లు, 108 కేజిల బియ్యపు అన్నంతో ఏడాదిఒక్కసారి జరిపే అన్నాభిషేకం కార్యక్రమాన్ని పరిశర ప్రాంతాల్లో ఎక్కడా జరగని విధంగా అత్యంత భారీ ఎత్తున శోభాయమానంగా నిర్వహించటం జరిగిందన్నారు. ఉదయం 5గంటలకు విశేష అలంకరణ లో స్వామి వారు ఉత్తద్వార దర్శనం ఇచ్చారన్నారు. ఉత్తర ద్వారంలో స్వామివారిని దర్శించుకుంటే అన్నపానాదులలకు, అష్టైశ్వర్యములు, అయురారోగ్యాలు కలుగుతాయన్నారు. సమస్త దోష పరిహారార్థాం లింగోద్భవ దర్శనం యోగ్యమని శాస్త్ర ప్రమాణం అని అన్నారు. అనంతరం గ్రామోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించామని ఆయన తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో అలయ దర మ్మకర్త అదూరి హారినారాయణ, అర్చకులు కొల్లిపరప్రసాద్‌స్వామి, గూడూరు చిట్టిబాబు, పంగులూరి కౌండిన్య, భీమవరపు సురేష్‌శర్మ, భువనగిరి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



# భవిష్యత్‌తో మరెన్నో పతకాలు సాధించి దేశం గర్వించే స్థాయికి ఎదగాలి

### ఆశోక్‌కు రూ.2లక్షల50వేలు ఆర్థిక సహాయాన్ని అందించిన గుండ్రెడ్డి శివ

**బాపట్ల,జనవరి6,ప్రభాతవార్త :** భవిష్యత్‌తో మరెన్నో పతకాలను సాధించి దేశం గర్వించే స్థాయికి ఎదగాలని మైత్రైబాక్సింగ్ ఇంటర్‌నేషనల్ చాంపియన్ షిప్ గేమ్‌లో రజిత పతకం సాధించిన కొల్లాటి అశోక్‌ను జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అభినందించారు. స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో బాక్సింగ్ ఇంటర్‌నేషనల్ చాంపియన్ షిప్ గేమ్‌లో రజిత పతకం సాధించిన కొల్లాటి అశోక్‌ను జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ప్రత్యేకంగా అభినందించి ప్రత్యేకంగా మెడల్‌ను తన చేతుల మీదుగా అందించారు.. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 2022 డిసెంబర్‌లో యునైటెడ్ మైత్రె అసోసియేషన్ ఇండియా(యూఎంఎ) అద్వర్యంలో అగర్తలిలో నిర్వహించిన చాంపియన్ షిప్ పోటీలలో అత్యంత ప్రతిభ కనపర్చి రజత పతకం సాధించటం అభినందనీయమన్నారు. బాపట్ల జిల్లాలోని నిజాంపట్నంకు చెందిన కోల్లాటి అశోక్ రానున్న రోజుల్లో మరెన్నో పతకాలు సాధించి ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. త్వరలో నేపాల్‌లో జరగనున్న మైతి ఇంటర్‌నేషనల్ షిప్ టెస్ట్ మ్యాచ్‌లో కూడా పతకం తీసుకురావాలన్నారు. 2025లో జరిగే ఒలంపిక్ క్రీడలకు భారత్ తరుపున పాల్గొనాలన్నారు. అదే విధంగా ప్రతిభ ఉన్నప్పటికి తగిన ఆర్థిక సహాయం లేక అశోక్ ఇబ్బందులు పడుతున్న సమయంలో ప్రముఖ వ్యాపార వేత్త, బిల్డర్ గుండ్రెడ్డి శివ ఆర్థిక సహాయం చేసి ప్రోత్సహించటం గొప్ప విషయమన్నారు. గ్రామ స్థాయిలో ఉన్న ఎంతో మంది ప్రతిభావంతులు వివిధ కారణాల చేత వారి ప్రతిభను గ్రామస్థాయిలోనే అగిపోతుందని అటువంటి వారిని ప్రోత్సహిస్తే దేశానికి మంచి పేరు తీసుకువస్తారన్నారు. క్రీడాకారుడు ఆశోక్‌కు ఆర్థికసహాయాన్ని అందించిన గుండ్రెడ్డి శివ మాట్లాడుతూ ఎంతో మంచి భవిష్యత్ ఉన్న కొల్లాటి అశోక్ లోని ప్రతిభ ఆర్థిక కారణంగా నష్టపోకూడదనే ఉద్ధేశ్యంతో తాను రూ.2లక్షల 50వేల నగదు అందించి పోటీలకు ప్రోత్సహించటం జరిగిందన్నారు. ఈ నెల 20వ తేదిన నేపాల్‌లో జరిగే ఇంటర్‌నేషనల్ టెస్ట్ మ్యాచ్‌కు ఎంపికయ్యారన్నారు.. ఆశోక్ తన కెరియర్‌లోసౌత్ ఏషియన్ ఒల్లంపిక్ లో గోల్డ్ మెడల్, బూటాన్‌లో జరిగిన ఇంటర్నేషనల్ చాంపియన్‌షిప్ లో గోల్డ్ మెడల్, తాయిలాండ్ ఓల్డ్ చాంపియన్ షిప్‌లో గోల్డ్ మెడల్, గోవా ఇంటర్‌నేషనల్ చాంపియన్ షిప్‌లో గోల్డ్ మెడల్ సాధించటం జరిగిందన్నారు. ఇంటర్ నేషనల్ చాంపియన్ షిప్‌లో మొత్తం 6 బంగారు పతకాలు, ఒక రజిత పతకం సాధించాడన్నారు. రానున్న రోజుల్లో పుట్టిన ఊరికి, జిల్లాకు, దేశానికిమంచి పేరు తీసుకురావాలని కోరుకుంటున్నానని ఆయన తెలిపారు



# శివాలయంలో ఘనంగా "శివ ముక్కోటి"

**మంగళగిరి, జనవరి 6, ప్రభాతవార్త :** మంగళగిరి తాడేపల్లి నగర పరిధిలోని శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో శుక్రవారం శివముక్కోటిని పురస్కరించుకొని స్వామివారు ఉత్తరద్వారా దర్శన మహోత్సవం ఘనంగా జరిగింది. శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరుడు ఉత్తరద్వారం ద్వారా భక్తులకు దర శ్నమిచ్చారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు దాతలు భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం స్వామివారి గ్రామోత్సవం జరిగింది. గ్రామోత్సవం దేవస్థానం వద్ద నుండి ప్రారంభమై మిద్దెసెంటర్‌కు చేరుకొని, తిరిగి పెదకోనేరు మీదుగా దేవాలయానికి చేరుకుంది. దేవస్థాన ప్రదాన అర్చకులు టి.మహేష్‌కుమార్ శర్మ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ లక్ష్మీ మ్రాధిక దంపతులు, ట్రస్టు బోర్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు. దేవస్థానం కార్యనిర్వాహణాధికారి జె.వి.నారాయణ పర్యవేక్షించారు.



# వైసిపి ప్రభుత్వ హయాంలోనే గ్రామాలలో అభివృద్ధి

**కొల్లూరు, జనవరి 6, ప్రభాతవార్త:** గ్రామాలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయటమే వైసిపి ప్రభుత్వ ధ్యేయమని సాంఘీక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. శుక్రవారం కొల్లూరు మండలంలోని క్రాప గ్రామంలో సిసి రోడ్ నిర్మాణానికి మంత్రి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ నిధులతో సిసి రోడ్ల నిర్మాణాలను, మౌలిక సదుపాయాలను, నాడు నేడుతో పాఠశాలల అభివృద్ధి, విద్యార్థులకు, మహిళలకు ఎంతోమందికి పలు సంక్షేమ పథకాలను అందించే ప్రభుత్వమన్నారు. క్రాప రోడ్ నిర్మాణానికి రూ.2కోట్లు అందిస్తున్నదన్నారు. 1వ తేదీనే పింఛన్ అందించే ప్రభుత్వం వైసిపి అన్నారు. గ్రామాలలోని ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు రాకుండా వాలంటీర్ల ద్వారానే పని చేసుకునే విధానం వైసిపి చేస్తుందన్నారు. ప్రజల అండదండలు తమ ప్రభుత్వానికి ఉంటే ఇంకా ఎన్నో అభివృద్ధి పనులు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి మురాల రాంబాబు, జిల్లా నాయకులు కూచిపూడి మోషే, మండల కన్వీనర్ సూర్యదేవర రామకృష్ణ, జడ్పిటిసి చొప్పర సుబ్బారావు, ఎంపిటిసిలు, పాల్గొన్నారు.



# హిందూ స్మశానవాటిక అభివృద్ధికి రూ.లక్ష విరాళం

**అమృతలూరు, జనవరి 6, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన అమృతలూరు హిందూ స్మశానవాటిక అభివద్ధికి రూ.లక్ష విరాళం అందజేశారు. శుక్రవారం అమృతలూరులో మాజీ ఎంపిపి మైనేని రత్నప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తుమ్మల శ్రీరామభద్రగిరిరావు జ్ఞాపకార్థం ఆయన సతీమణి కృష్ణకుమారి రూ.లక్ష ఆర్థిక సహకారం అందించారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహకకార్యదర్శి గొట్టిపాటి భానుగంగాధర్, దొడ్డపనేని సుధీర్ చేతులమీదుగా స్మశానవాటిక అభివృద్ధి కమిటీ నిర్వాహకులు గుత్తికొండ శాంతకుమారికి రూ.లక్ష నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో దొడ్డపాటి రాధాకష్ణ, పచ్చ సుధాకర్, క్రొత్తపల్లి భాస్కరరావు, నన్నపనేని అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# వృద్ధురాలి హత్య కేసులో ముగ్గురు అరెస్ట్

**కొల్లూరు, జనవరి 6, ప్రభాతవార్త:** వృద్ధురాలిని చంపిన హత్య కేసులో ముగ్గురిని అరెస్ట్ చేసి కోర్టుకు హాజరు పర్చనున్నట్లు వేమూరు సిఐ కె వెంకటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం ఆయన కొల్లూరు పోలీస్‌స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల 1 తేదీన చినపులివర్రు గ్రామంలో గుడిపల్లి లక్ష్మీవిలాసం హత్య కేసులో నిందితుల కోసం గాలింపు చేపట్టగా అదే గ్రామానికి చెందిన మాతంగి రత్నకుమార్, సముద్రాల సురేంద్ర, మాతంగి సైలేష్‌బాబులు హత్య చేశారని విచారణలో తేలటంతో ముగ్గురిని అరెస్ట్ చేసి కోర్టుకు హాజరుపరుస్తున్నట్లు సిఐ తెలిపారు.



# కొల్లిపరలో ఉత్సాహభరితంగా ఒంగోలు జాతి ఎడ్ల బల ప్రదర్శన పోటీలు

**కొల్లిపర, జనవరి 7 ప్రభాతవార్త:** మండల కేంద్రం కొల్లిపర చెంచల రామిరెడ్డి ఇటుక పరిశ్రమలో డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి, అన్నాబత్తుని సత్యన్నారాయణ, గుదిబండి వెంకటరెడ్డి మెమోరియల్ ఆద్వర్యంలో జాతీయ స్థాయిలో నిర్వహించనున్న ఒంగోలు జాతి వృషభరాజముల బండ లాగుడు బల ప్రదర్శన పోటీలు ఉత్కంఠభరితంగా కొనసాగిస్తున్నాయి. ఆరుపళ్ళ విభాగంలో పాల్గొన్న ఎడ్ల జత నువ్వా..నేనా అన్నట్లుగా ఉండటంతో బలప్రదర్శన పోటీలు ఉత్సాహభరితంగా మారాయి. ఆరుపల్ల విభాగంలో పత్తిపాడు మండలం పాలమల్లయపాలెం గ్రామానికి చెందిన సిద్దంశెట్టి సామ్రాజ్యం ఎడ్ల జత ప్రధమస్థానంలో నిలవగా పుచ్చకాయల శేషాద్రి చౌదరి రెండవ స్థానంలో వజ్రాల తేజస్విరెడ్డి ఎడ్లజత మూడవస్థానంలో సోమంఇశెట్టి ఆంజనేయులు ఎడ్ల జత నాల్గవ స్థానంలో మొండ్రు జీవన్‌ప్రసాద్ ఎడ్లజత ఐదవస్థానంలో బత్తుల చిన్నబ్బాయి యాదవ్ ఎడ్ల జత ఆరోస్థానంలో పమిడి అంజయ్యచౌదరి ఎడ్ల జత ఏడోస్థానంలో కంచుపాటి శ్రీనివాసరావు ఎడ్లజత ఎనిదివ స్థానంలో నెల్లూరు అన్విత చౌదరి ఎడ్ల జత తొమ్మిదవ స్థానంలో వెంకటగిరి హేమలతనాయుడు ఎడ్ల జత పదవస్థానంలో నిలిసాయి. వీరికి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ఏపి హ్యూమన్‌రైట్స్ కమీషన్ జడ్జిజి.శ్రీనివాసరావు, విద్యా నికేతన్ విద్యాసంస్థల సీఈఓ తుమ్మల గోపాలరావులు మున్నంగి శివకుమార్‌రెడ్డి, మున్నంగి సుబ్బారెడ్డి అందజేసిన రూ.3 లక్షల 30 వేలను శుక్రవారం బహుమతులుగా అందజేసారు. కార్యక్రమంలో అవుతు కృష్ణారెడ్డి, ఈమని హరికోటిరెడ్డి, ఆరిగ చంద్రశేఖర్‌రెడ్డి, పెర్ల కుటుంబరెడ్డి, ఉయ్యూరు ఉమామహేశ్వరరెడ్డి, జొన్నల శివారెడ్డి, ఈదా హర్షవర్ధనరెడ్డి, అల్లం బాపిరెడ్డి, అవుతు హర్షవర్ధనరెడ్డి, గుదిబండి కృష్ణ కిషోర్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



# పేదల సొంతింటి కల నెరవేర్చాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

**కొల్లిపర, జనవరి 7 ప్రభాతవార్త:** పేదల సొంతింటి కల నెరవేర్చాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని హౌసింగ్ ఈఈ వై.భాస్కరరావు పేర్కొన్నారు. మండల కేంద్రం కొల్లిపరు మండల పరిషత్ సచివాలయ సిబ్బందితో అధికారులు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ వైఎస్సార్ జగనన్న కాలనీల్లో లబ్ధిదారులు అందరూ గృహాలు నిర్మించుకోవాలన్నారు. ఎంపిడిఓ శ్రీనివాసులు మాట్లాడుతూ వైఎస్సార్ జగనన్న కాలనీల్లో ప్రభుత్వం అనేక మౌళిక వసతులు కలించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో తహశీల్దార్ నాంచారయ్య, హౌసింగ్ డీఈ రఫీఉల్లాఖాన్, ఏఈ సుబ్బారావు, పీఆర్ఏఈ రవిశంకర్, ఏపిఎం ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.



# కొల్లూరులో ఘనంగా శివముక్కోటి

**కొల్లూరు, జనవరి 7 ప్రభాతవార్త:** శివముక్కోటి సందర్భంగా కొల్లూరులో ఉదయం స్వామి వారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం తదుపరి అన్నాభిషేకం జరిగాయి. తదుపరి స్వామి వారిని ఉత్తర ద్వారం ద్వారా దర్శనానికి అందుబాటులో ఉంచారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారిని దార్శించి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమాన్ని ఆలయ కార్య నిర్వహణ అధికారులు దర్శకర్తల మండలి వారు పర్యవేక్షించగా ఆలయ అర్చకులు కొమ్మూరు వెంకట శివప్రసాద్, కొమ్ముూరు భవద్వాజ నిర్వహించారు.



# పేద ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

### ఎమ్మెల్యే పీఆర్కే

**మాచర్ల, నవంబరు 30 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పేద ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణంలోని 8 వార్డులో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పీఆర్కే ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ వైసీపీ ప్రభుత్వంలో లబ్ధి చేకూరుతుందన్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. ఇందుకోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. ప్రతి తల్లిదండ్రులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరి సంక్షేమం కోసం ప్రభుత్వం పాటుపడుతుందన్నారు.



**ప్రజలు ఎంతగానో ఆదరిస్తున్నారు**

నియోజకవర్గంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం 100 రోజులు పూర్తయిందన్నారు. ప్రజలంతా ఆ కార్యక్రమంలో తమను ఎంతగానో ఆదరించారన్నారు. ప్రతి చోటా తమకు పూలవర్షం కురిపిస్తూ ఘనంగా స్వాగతం పలికారన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని నరిశెట్టి కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను ఎమ్మెల్యే పీఆర్కే కట్ చేశారు. అనంతరం 2 వేల మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి, బోయ రఘురామిరెడ్డి, మారం ప్రసాద్, సంతోష్, అనిల్, పోలా శ్రీను, సత్యం, గోపవరపు నాగేశ్వరరావు, మారం ప్రసాద్, జలీల్, లెనిన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## చీకటి చట్టాన్ని రద్దు చేసే వరకు పోరాటం

**మాచర్ల, జనవరి 6 ప్రభాతవార్త:** ప్రభుత్వం తీసుకొచ్చిన చీకటి జీవోను రద్దు చేసే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని ఆ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి అన్నారు. ప్రభుత్వ జీవో 1ను రద్దు చేయాలని కోరుతూ శుక్రవారం మండల రెవెన్యూ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షాలను అణచివేసేందుకు ప్రభుత్వం నల్ల జీవోను తీసుకొచ్చిందన్నారు. ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తోందన్నారు. జీవో నంబరు 1ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి జీవీ సత్యనారాయణ, మాచర్ల మండల అధ్యక్షుడు గాదె పుల్లారెడ్డి, బీసీ సెల్ నేత వంగపాటి నాగరాజు, కొమ్ము కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## అదుపుతప్పి బోల్తా పడిన స్కూల్ బస్సు

### 30 మంది విద్యార్థులకు స్వల్ప గాయాలు

**గురజాల, జనవరి 6 ప్రభాతవార్త:** పట్టణంలోని గుడ్ న్యూస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ బస్సు శుక్రవారం మండలంలోని పులిపాడు-గంగవరం మధ్య గల రాళ్ల వాగు వద్ద అదుపుతప్పి రోడ్డు పక్కన బోల్తా పడింది. ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని తప్పించే క్రమంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. అయితే స్కూల్ బస్సులో ఉన్న 30 మంది విద్యార్థులు స్వల్ప గాయాలతో బయటపడడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. పులిపాడు, గంగవరం, దైద గ్రామాలకు చెందిన విద్యార్థులను స్కూల్‌కు తీసుకొస్తుండగా ఈ సంఘటన జరిగింది.



## రైలు కింద పడి వ్యక్తి మృతి

**గురజాల, జనవరి 6 ప్రభాతవార్త:**

రైలు కింద పడి వ్యక్తి మృతి చెందిన మండలంలోని పల్లెగుంత సమీపంలో శుక్రవారం జరిగింది. మాచర్ల - గుంటూరు వెళ్తున్న రైలు కింద పడి ఆవ్యక్తి మృతిచెందాడు. విషయం తెలుసుకున్న రైల్వే పోలీసులు సంఘటనా ప్రాంతానికి చేరుకొని పరిశీలించారు. మృతుడు పల్లెగుంత గ్రామానికి చెందిన షేక్ మౌలాలి (65)గా గుర్తించారు. మృతునికి భార్య, నలుగురు సంతానం ఉన్నారు. ఈ సంఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## తిరునాళ్ళ పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే పిఆర్కే

**దుర్గి, జనవరి 6, ప్రభాతవార్త :** దుర్గి తిరునాళ్ళ పోస్టర్‌ను మాచర్ల శాసనసభ్యులు,ప్రభుత్వవిప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ నెల 13 నుంచి జరిగే శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వాముల వారి తిరునాళ్ళ మహోత్సవ పోస్టర్‌ను తిరునాళ్ళ నిర్వాహక కమిటి సభ్యులు ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కలసి తిరునాళ్ళ మహోత్సవంలో పాల్గొన్నాలని ఆహ్వానించారు. తిరునాళ్ళకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన చేతుల మీదుగా ఆవిష్కరింపచేశారు. కార్యక్రమంలో మాచర్ల మున్సిపల్ చైర్మన్ బోయా రఘురామిరెడ్డి, మాజీ చైర్మన్ తురకా కిశోర్, పోలేపల్లి సర్పంచ్ అంజిరెడ్డి, దేశం శ్రీనివాసరెడ్డి, వెంకటరెడ్డి, కటకం చిన్నవెంకటయ్య, కటకం రామారావు, కటకం సత్యనారాయణ, కటకం గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## వైకాపా ని ఇంటికి సాగనంపే రోజులు దగ్గర పడ్డాయి

### యరపతినేని శ్రీనివాసరావు

**దాచేపల్లి, జనవరి 6, ప్రభాతవార్త:** వైయస్సార్ కాంగ్రేస్ పార్టీని ఇంటికి సాగనంపే రోజులు దగ్గర పడ్డాయని గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. నారాయణపురంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు సభలకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, జన ప్రవాహన్ని చూసి భయపడి వైయస్ జగన్మోహన్‌రెడ్డి బ్రిటిష్ కాలంనాటి చీకటి జివోను తెరపైకి తెచ్చారని ఎద్దువా చేసారు. మా యువ నాయకుడు నారా లోకేష్ పాదయాత్రతో వైసిపి పార్టీకి చరమగీతం పడతారని ప్రజలు కూడా సిద్దంగా వున్నన్నారు. వైయస్ జగన్మోహన్‌రెడ్డి మన రాష్ట్రనికి ముఖ్యమంత్రిగా వుంటటం దురదుష్టకరమని ,రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, ఓసి, మైనార్టీ ,వ్యాపార, కార్మీక, ఉదోయగులు ప్రతి ఒక్కరూ సాగనంపే రోజులు దగ్గరపడాడయని అన్నారు. ఈ కార్యాక్రమంలో మండల అధ్యక్షులు బెల్లంకొండ చంద్రశేఖర్, తేదేపా నేతలు గుంటుపల్లి నాగేశ్వరరావు, అక్కినపల్లి బాలయ్య, నర్రా పుల్లయ్య, పగడాల భాస్కరరావు తదితర తేదేపా రాష్ట్ర, జిల్లా, మండల స్ధాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.



## శ్రీ రాఘవేంద్ర మల్టీ స్పెషాలిటీ హాస్పటల్స్ నందు ఉచిత వైద్యసేవలు

**నరసరావుపేట, జనవరి 6 ప్రభాతవార్త :** పట్టణంలోని పాత పల్నాడు బస్టాండ్‌లో ఉన్న శ్రీ రాఘవేంద్ర మల్టీ స్పెషాలిటీ హాస్పటల్స్ నందు ఉచిత వైద్యసేవలను అందిస్తున్నట్లు హాస్పటల్ డైరెక్టర్ అనిరుద్ ఫణి భార్గవ్ కనకగిరి శుక్రవారం తెలియజేశారు. వైద్యశాలలో ఎంప్లాయిస్ హెల్త్ స్కీం, డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకాల ద్వారా తమ వైద్యశాలలో ఉచిత వైద్యసేవలను అందించడం జరుగుతుందన్నారు. ఎండోస్కోపి, కీ హోల్, స్పైన్ సర్జరీ, ఆర్థోస్కోపి సర్జరీ, సంతాన సాఫల్యం, డెలివరీ కేసులు, హై రిస్క్ ప్రెగ్నెన్సీ, కీళ్ళ మార్పిడి వంటి అధునాతన సేవలను అందించడం జరుగుతుందన్నారు. యాక్సిడెంట్ కేసులతో పాటు గర్భిణీలలో వచ్చే రక్తహీనత, ఉమ్మనీరు పెరగటం, గర్భసంచి సమస్యలు, బిపి, షుగర్, ఫిట్స్, అండాశయ నీటితిత్తులు తీసి వేయడం తదితర వ్యాధులకు చికిత్స చేయడం జరుగుతుందని, సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ కె.అనిరుద్ ఫణి భార్గవ్ కనకగిరి తెలియజేశారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## పమిడిమర్రులో రూ.6 కోట్లతో సంక్షేమ పథకాలు

**నరసరావుపేట, జనవరి 6 ప్రభాతవార్త :** మండలంలోని పమిడిమర్రు గ్రామంలో రూ.6 కోట్లతో సంక్షేమ పథకాలను గ్రామ ప్రజలకు అందించామని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం గ్రామంలో గడపగడపకు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మఒడి, విద్యాదీవెన, ఆసరా, చేయూత వంటి సంక్షేమ పథకాలను పెద్ద ఎత్తున అందజేయడం జరిగిందన్నారు. అదే విధంగా రూ.కోటి 8 లక్షలతో సచివాలయం, ఆర్‌బికే నిర్మాణం చేస్తున్నామన్నారు. రూ.18 లక్షలతో పాఠశాలలో నాడు - నేడు పనులు నిర్వహించామన్నారు. రూ.92 లక్షలతో జలజీవన్ పథకంలో గ్రామంలో మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు తెలియజేశారు. అదే విధంగా రూ.5 కోట్లతో పమిడిమర్రు గ్రామం నుండి వినుకొండ రోడ్డును కలుపుతున్నట్లు ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.



## ఓటర్ల తుది జాబితా విడుదల

**నకరికల్లు, జనవరి 6 ప్రభాతవార్త :** నకరికల్లు మండలానికి సంబంధించి ఓటర్ల తుది జాబితాను మండల కేంద్రంలో ప్రచురించినట్లు తహాశీల్దార్ ఎస్.సురేష్ శుక్రవారం తెలియజేశారు. నూతన జాబితా ప్రకారం మండలంలో మొత్తం ఓటర్లు 50,921 గాను పురుషులు 25,396 మంది, స్త్రీలు 25,522 మంది, ట్రాన్స్ జెండర్ ముగ్గురు ఉన్నట్లు తెలియజేశారు.

## విక్టరీ డిగ్రీ కళాశాలలో సంక్రాంతి సంబరాలు

**నరసరావుపేట, జనవరి 6 ప్రభాతవార్త :**

స్థానిక రావిపాడురోడ్డులో గల విక్టరీ డిగ్రీ కళాశాలలో సంక్రాంతి సంబరాలను శుక్రవారం ఘనంగా నిర్వహించినట్లు కళాశాల డైరెక్టర్ ఒద్దుల లావణ్య తెలియజేశారు. ఆమె మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని కళాశాలలో ముగ్గుల పోటీలను నిర్వహించామన్నారు. మకర సంక్రాంతి అన్ని కుటుంబాల వారికి సుఖ సంతోషాలను కలుగజేయాలని, రైతన్నలు పాడి పంటలతో సంతోషంగా సంక్రాంతి పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థినులకు నిర్వహించిన ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజశేఖరరెడ్డి, రఘుపతి, కళ్యాణి, స్వప్న, శ్రీదేవి, శివగణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ మానిటరింగ్ మెంబర్ అశోక్‌కు సన్మానం

**రొంపిచర్ల, జనవరి 6 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ మానిటరింగ్ మెంబర్ మల్లెల అశోక్‌ను పార్టీ నాయకులు, న్యాయవాదులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ పటిష్ఠతకు, అభివృద్ధికి కృషి చేసిన అశోక్‌కు సముచిత గౌరవం లభించిందన్నారు. భవిష్యత్తులో ఉన్నతమైన పదవులను అలంకరించాలని వారు ఆకాంక్షించారు. సన్మానగ్రహీత అశోక్ మాట్లాడుతూ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆశీస్సులతో తనకు ఈ అవకాశం లభించిందని తెలియజేశారు. తన సేవలను విజయవంతంగా నిర్వహించేందుకు అందరి సహకారం కోరుకుంటున్నట్లు మల్లెల అశోక్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు సీతారామిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, షరీఫ్, రవి, మైనార్టీ కార్పోరేషన్ ఛైర్మన్ షేక్.ఖాజావలి, పంగులూరి విజయ్‌కుమార్, నేలటూరి మురళి, దేవదానం తదితరులు పాల్గొన్నారు.



## చోరీ చేస్తున్న నిందితులు అరెస్ట్ ...రూ.10 లక్షలకు పైగా నగదు స్వాధీనం

**నరసరావుపేట, జనవరి 6 ప్రభాతవార్త :** అర్ధరాత్రి సమయంలో ఇంట్లో ప్రవేశించి నగదు చోరీ చేసిన దొంగలను అరెస్ట్ చేసి రాజుపాలెం పోలీసులు చోరీ సొత్తును రికవరీ చేశారు. వివరాలను శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి, డిఎస్పీ ఆదినారాయణ, అదనపు ఎస్పీ బిందుమాధవ్, సి.ఐ.ఉమేష్, ఎస్.ఐ.షఫీ తదితరులతో కలిసి తెలియజేశారు. రాజుపాలెం గ్రామంలో ఆగస్టు 17వతేదీన గణేష్ నర్సరీ యజమాని పగడాల సాంబయ్య ఇంట్లోకి అంగడి ప్రకాష్ కత్తితో ప్రవేశించారు. సాంబయ్యను బెదిరించి బీరువాలో ఉన్న రూ.17 లక్షల నగదు, రూ.20 వేల ఖరీదు చేసే మొబైల్‌ను చోరీ చేశాడు. యన్నాబత్తిన శ్రీను, వేముల నాగరాజు, కె.నాగశ్రీను, అంగడి శ్రీనులు ఇంటి బయట కాపలాగా ఉన్నారు. ప్రకాష్‌పై 2020లో ప్రత్తిపాడు, సత్తెనపల్లి, నల్లపాడు పోలీస్‌స్టేషన్‌లలో చోరీ కేసులు ఏడు నమోదై ఉన్నాయి. బాధితుల ఫిర్యాదు మేరకు డిఎస్పీ ఆదినారాయణ, సి.ఐ.ఉమేష్ ఆదేశాల మేరకు ఎస్.ఐ.షఫీ, వారి సిబ్బంది కనకరాజు తదితరులు నిందితులను సత్తెనపల్లి - గుంటూరు రోడ్డులో అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి సుమారు రూ.10 లక్షలకు పైగా నగదును స్వాధీనం చేసుకున్నారు. చోరీ చేసిన నిందితులను అరెస్ట్ చేసిన పోలీస్ సిబ్బందిని ఈ సందర్భంగా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి అభినందించారు.



## వైకాపా పాలనకు చరమగీతం : టిడిపి

**నరసరావుపేట, జనవరి 6 ప్రభాతవార్త :**

రాష్ట్రంలో వైకాపా పాలనకు చరమగీతం పాడతామని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. శుక్రవారం పట్టణంలోని 25వ వార్డు పరిధిలోని పెద్దచెరువులో ఇదేం కర్మ మన




రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని డాక్టర్ అరవింద్‌బాబు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్ళి కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను వారికి వివరించారు. పోస్టర్లను గోడలకు అంటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజాసేవలో పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్రంలో అరాచకపాలన సాగుతుందన్నారు. పేద వర్గాలను ఆదుకునే ప్రభుత్వం చంద్రబాబునాయుడుతోనే సాధ్యమన్నారు. బిసిల వ్యతిరేక పాలన జరుగుతుందన్నారు. బలహీన వర్గాలను అణగదొక్కుతున్నారని ఆరోపించారు. బిసి మంత్రులు నోరు మెదపడం లేదని డాక్టర్ అరవింద్‌బాబు అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీనివాసరావు, గురవయ్య, మస్తాన్‌వలి, విశ్వేశ్వరరావు, దాసరి ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే చుక్కా పీటర్‌పాల్‌కు నివాళులు

**సత్తెనపల్లి, జనవరి 6 ప్రభాతవార్త :** మాజీ ఎమ్మెల్యే చుక్కా పీటర్‌పాల్ శుక్రవారం కన్నుమూశారు. విషయం తెలుసుకున్న సత్తెనపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు గుంటూరులోని పీటర్‌పాల్ నివాసానికి వెళ్ళి ఆయన భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన కుమారుడు చుక్కా చంద్రపాల్‌కు సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో జాన్‌రాజ్‌పాల్, జానీ ఖాజావలి, రామకృష్ణమూర్తి, జెట్టి శేఖర్, కొత్త లక్ష్మయ్య, ఆలీఖాన్, సిద్దల మోహనరావు, కోటపాటి సాంబశివరావు, మంగళపురి శంకర్, రావెల విజయ్‌కుమార్, గజ్జర్లపూడి కన్నా, మాబు సుభాని తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రిలో విజిలెన్స్ అధికారుల తనిఖీలు

**సత్తెనపల్లి, జనవరి 6 ప్రభాతవార్త :** స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఆసుపత్రిలోని రికార్డులను, వసతులు తదితర విభాగాలను పరిశీలించారు. ఈ తనిఖీలలో విజిలెన్స్ తహశీల్దార్ నాగేశ్వరరావు, ఎస్.ఐ. రామచంద్రారెడ్డి, ఎఫ్ఆర్ఓ సైదులు, సిబ్బంది పాల్గొన్నారు.



## భక్తి శ్రద్ధలతో ముగ్గురు రాజుల తిరునాళ్ళ మహోత్సవం

**పెదకూరపాడు, జనవరి 6 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పాటిబండ్ల గ్రామంలో ముగ్గురు రాజుల తిరునాళ్ళ మహోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. క్రైస్తవులు భక్తి శ్రద్ధలతో ఈ మహోత్సవాన్ని జరుపుకున్నారు. బిషప్ చిన్న బత్తిన భాగ్యయ్య పాల్గొని దేవుని వాక్యము ఉపదేశించారు. ఈ లోకంలో ప్రభువైన క్రీస్తును అనుసరించి ఆయన మార్గమును నడిచిన వారు దేవుని ఆశీర్వాదములు పొందుతారని బిషప్ భాగ్యయ్య తెలిపారు. తిరునాళ్ళ మహోత్సవంలో అన్నిశాఖల ఫాదర్లు పాల్గొని ప్రార్థనలు నిర్వహించారు.



## పెంచిన పింఛన్‌తో వృద్ధుల్లో ఆత్మస్థైర్యం

**సత్తెనపల్లి, జనవరి 6 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని జగనన్న ప్రభుత్వం ఈ నెల నుండి పెంచిన పింఛన్‌తో వృద్ధుల్లో ఆత్మస్థైర్యం నెలకొందని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు అన్నారు. పింఛన్ వారోత్సవాలను పురస్కరించుకొని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి అంబటి రాంబాబు పాల్గొని మాట్లాడారు. ప్రతి నెల 1వతేదీన దివ్యాంగులకు, వృద్ధులకు, ఒంటరి మహిళలకు, పింఛన్‌పై ఆధారపడి జీవించే వారికి ఈ పెంపుదలతో ఆత్మస్థైర్యం ఏర్పడిందన్నారు. జగనన్న ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ క్రమం తప్పకుండా పింఛన్ పెంచుతున్నారన్నారు. ఎన్నికలకు వెళ్ళే లోపు మిగిలిన రూ.250లు కూడా పెంచి రూ.3వేల చొప్పున అందిస్తామని, నూతనంగా మండలంలో 350 మందికి పింఛన్లు మంజూరయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బుచ్చయ్యపాలెం గ్రామంలో మాటా - మంతి కార్యక్రమం

**పెదకూరపాడు, జనవరి 6 ప్రభాతవార్త :** వైకాపా ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక ఆరాచక విధానాలను ప్రజలలోకి ముఖ్యంగా మహిళా లోకానికి తెలియజేయాలనే తలంపుతో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రూపొందించిన మాటా - మంతి కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. బుచ్చయ్యపాలెం గ్రామంలో ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర అంగన్‌వాడీ, డ్వాక్రా సాధికార సంస్థ ప్రధాన కార్యదర్శి గంగినేని లీలావతి నిర్వహించారు. రాష్ట్రంలో పెరిగిన నిత్యావసర సరుకుల ధరలతో కూలీలకు పూట గడవటం లేదని వాపోయారు. ప్రజలకు ఉపాధి చూపించడం చేతకాని ఈ ప్రభుత్వం రేట్లు మాత్రం అమాంతం పెంచి కూర్చున్నదని ప్రశ్నిస్తే కేసులు పెట్టి వేధిస్తుందని, తప్పుడు జీవోలతో ప్రతిపక్షాన్ని ప్రజలకు దూరం చేయాలని చూస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు మహిళా కార్య నిర్వాహక కార్యదర్శి ఆరుమళ్ళ సుజాత, పరుచూరి కృష్ణకుమారి, బుచ్చయ్యపాలెంకు చెందిన మహిళా రైతు కూలీలు, శ్రీరామినేని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




## కనుల పండుగగా కాశీవిశ్వేశ్వరునికి అన్నాభిషేకం

**సత్తెనపల్లి, జనవరి 6 ప్రభాతవార్త :** పట్టణంలోని అచ్చంపేటరోడ్డులో వేంచేసియున్న శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామి దేవస్థానంలో నిర్వహించిన అన్నాభిషేకం కనుల పండుగగా జరిగింది. ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకొని స్వామివారికి ఆలయ అర్చకులు పెద్ద ఎత్తున అన్నాభిషేకం నిర్వహించారు. ఈ అభిషేకాన్ని తిలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చారు. స్వామివారికి ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు. గ్రూప్-1 దేవాలయాల అధికారి వెంకటేశ్వరరెడ్డి పర్యవేక్షణలో సిబ్బంది కోటిరెడ్డి, నవీన్‌లు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.



## చీకటి జీవో విరమించుకునే వరకు ఉద్యమం

**పెదకూరపాడు, జనవరి 6 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం బహిరంగ ప్రదేశాలలో సభలు, సమావేశాలు జరగకూడదని తీసుకువచ్చిన చీకటి జీవోను ఉపసంహరించుకునే వరకు ఉద్యమం కొనసాగిస్తామని మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు అర్తిమళ్ళ రమేష్ అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులో అఖిలపక్ష, వామపక్షాల ఆధ్వర్యంలో శుక్రవారం జీవోకు వ్యతిరేకంగా పెదకూరపాడు కచేరి సెంటర్ నందు ర్యాలీ నిర్వహించి జీవో ప్రతులను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం తెచ్చిన చీకటి జీవో ముఖ్యంగా పేదల కోసం అట్టడుగు వర్గాల ప్రజల కోసం వారి సమస్యలను పాలకుల దృష్టికి తీసుకెళ్ళేందుకు ప్రజాస్వామ్యయుతంగా తెలిపే నిరసనలకు పెను విఘాతంగా మారే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మునుగోటి శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం రాకపూర్వం 1861 లో బ్రిటీష్ ప్రభుత్వం భారతీయుల ఆందోళనను అనచడానికి ఈ చీకటి జీవోను తెచ్చిందన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా కొనసాగుతున్న ఆందోళనలు వారికి కునుకు పట్టనీకుండా చేస్తున్నాయన్నారు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని రోడ్ల కూడలి అనుమతి ఇవ్వమని చెప్పడం సరికాదన్నారు. ఒక విధంగా ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాడే వ్యక్తులు శక్తులు నోరు నొక్కడమేనని తెలిపారు. ముఖ్యంగా కలిసి వచ్చే అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు కలుపుకొని ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో క్రోసూరు మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ బెల్లంకొండ రామగోపాలరావు, మండల జనసేన పార్టీ అధ్యక్షులు మల్లెల చలపతిరావు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గంట గోపి, మండల మైనార్టీ లీగల్ సెల్ అధ్యక్షులు ఎస్.కె.మస్తాన్‌వలి, బిజెపి మండల అధ్యక్షులు ఏటుకూరు వెంకటరత్నం, మాల మహానాడు అధ్యక్షులు జాన్‌పాల్, దాసు, సిపిఐ నాయకులు కడియాల శ్రీనివాసరావు, కొమ్మాలపాటి కోటేశ్వరరావు, వెంకటేశ్వరరావు, నాగరాజు తదితరులు పాల్గొని జీవో కాపీలను దగ్ధం చేశారు.



# సేవలోనే నా సంతృప్తి



టీచరమ్మగా పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పుతూనే.. సేవకీ సై అంటున్నారామె. చిన్నతనంలోనే వివాహం, ఆపై కుటుంబ బాధ్యతలు మీదపడ్డా.. సంకల్పం బలంగా ఉంటే ఇవేమీ ఆడవాళ్లను అడ్డుకోలేవు అని నిరూపించారు నర్సారావుపేటకి చెందిన డాక్టర్ సాంబేలు శాంతిబాయి.. తన మనసులోని మాటను తెలుసుకుందాం..

మేం ముగ్గురు అక్కాచెలెల్లం. అమ్మ ఆరోగ్యం బాగాలేదని మాకు ఆరునెలల వ్యశదిలోనే పెళ్లిళ్లు చేశారు. అలా 18 ఏళ్లకే పెళ్లి.. ఆ తర్వాత ముగ్గురాడపిల్లలు. ఇదేనా జీవితం అని నిరాశ పడుతున్న సమయంలో మావారు నరసింహారావు చదువుకొమ్మని, నచ్చిన పనిచేయడానికి వెనకాడొద్దని ప్రోత్సహించారు. ఆయన పోలీస్. అలా ఆయన ప్రోత్సాహంతోనే.. చదువుకుంటూనే.. టైలరింగ్, ఆత్మరక్షణ విద్యలు, లలిత సంగీతం వంటివన్నీ నేర్చుకున్నా. 2008ఎల్పి సెట్‌లో హిందీ భాషలో స్టేట్‌ఫస్ట్ ర్యాంకు సాధించా. ఎంఎ హిందీ, బిఇడి చేశా. 2014లో..హిందీ ఉపాధ్యాయనిగా ఉద్యోగం వచ్చింది. ప్రస్తుతం పల్నాడు జిల్లా మాచర్ల మండలం జమ్మలమడక గ్రామంలో ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో హిందీ టీచర్‌ని.

**అలా సేవలోకి అడుగుపెట్టా...** 2005లో రేపల్లెకు వరదలు వచ్చాయి. ఏకధాటిగా కురిసిన వర్షాలకి ఎంతోమంది పస్తులున్నారు. ఇంటెదురుగా ఉన్నావిడకి వండుకోవడానికి కట్టెలు కూడా లేని పరిస్థితి. అలాంటివారి కోసం ఇంట్లోనే వంట చేసి ఆహారం పొట్లాలు, దుప్పట్లు పంచడం మొదలుపెట్టా. అప్పుడే వరల్డ్ వెల్ బీయింగ్ అనే సంస్థను స్థాపించి.. జీవితాంతం సేవచేయాలని నిర్ణయించుకున్నా. ఆ తర్వాత నాకు వెల్దుర్తి మండంలోని ఓ మారుమూల గ్రామంలో టీచర్‌గా తొలి పోస్టింగ్ వచ్చింది. అక్కడ పాఠశాలలో కనీస వసతులులేవు. సగం మంది పిల్లలు మధ్యాహ్న భోజనం కూర్చుని చేస్తుంటే తక్కినవాళ్లు నిల్చోవాల్సిన దుస్థితి. ఈ సమస్యల్ని పరిష్కరిచాల్సిందిగా ఎంతమందిని అడిగినా లాభం లేకపోయింది. దాంతో.. నా జీతంతో పాటు. మావారిని సహాయం తీసుకుని నాలుగున్నర లక్షలు పెట్టి అక్కడ సౌకర్యాలు కల్పించా. ఎనిమిదేళ్ల నుంచీ ఒక ఆశ్రమాన్నీ నిర్వహిస్తున్నా. ఆర్థికంగా ఏ అండాలేని 26మంది పిల్లలు ఇక్కడ ఉంటున్నారు.

ఇప్పటివరకూ అద్దె ఇంట్లోనే ఈ ఆశ్రమం నిర్వహించినా, ఇక నుంచైనా సొంత భవనం ఉండాలని నిర్మాణాన్ని మొదలుపెట్టాం. ఇందుకోసం నా బంగారాన్ని తాకట్టు పెట్టాను. నేను, మా వారు.. మా జీతాల్లో 60శాతం ఇలా సేవా కార్యక్రమాల కోసమే వెచ్చిస్తున్నాం. విరాళాలు ఆశించకూడదనుకున్నాం. ఇక ప్రతిచోటా మా బడి పిల్లలతో హిందీ పరీక్షలు రాయిస్తుంటాను. దాని వల్ల పిల్లలకు మరొక భాష మీద పట్టొస్తుంది. సర్టిఫికెట్ వాళ్లకు ఉపయోగపడుతుంది. అందుకే శిక్షణ అందిస్తూ పరీక్ష ఫీజులూ నేనే చెల్లిస్తా. అలా నాలుగువేల మంది పిల్లలతో రాయించా.

**ఆత్మ విశ్వాసం కోసం..** నేను తైక్వాండోలో గ్రీన్‌బెల్ట్ సాధించాను. ప్రతి ఆడపిల్లలకూ ఆత్మరక్షణ విద్య అవసరం.. అందుకే నేనే పాఠశాలలో పని చేసినా అక్కడి పిల్లలకి తైక్వాండో ఉచితంగా నేర్పిస్తుంటా. నా ముగ్గురు కూతుళ్లూ కరాటే, చెస్, చిత్రలేఖనాల్లో జాతీయ స్థాయిలో బంగారు పతకాలు సాధించారు. పోటీల్లో పాల్గొనడానికి ఏ పిల్లలకు ఆసక్తి ఉన్నా.. వాళ్లనీ ప్రోత్సహంతో పంపిస్తుంటాను. మా సంస్థ వార్షికోత్సవానికి ఏటా రక్తదాన కార్యక్రమాలు నిర్వహించి, ఆ రక్తాన్ని తలసేమియా పిల్లలకోసం ప్రభుత్వ ఆసుపత్రులకు అందిస్తున్నాం. బాల్య వివాహాలు ఎన్ని కష్టాలు తెచ్చిపెడతాయో నాకు తెలుసు కాబట్టి.. అవి ఎక్కువగా జరిగే గ్రామీణ మహిళలకు అండగా ఉండేందుకు క్యాండిళ్లు, విస్తరాకుల తయారీ వంటి వాటిలో శిక్షణ ఇస్తున్నా. 300 మంది పైచిలుకు ఈ శిక్షణ అందుకున్నారు. దాని ఆధారంగా వాళ్లంతా ఎంతో కొంత ఉపాధిని పొందుతున్నారు. ఎ.పి. ప్రభుత్వం నుంచి రెండుసార్లు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును పొందాను. సావిత్రిబాయి పూలే నేషనల్ ఫెలోషిప్, తెలుగు సాహితీ పురస్కారం వంటివి ఎన్నో అందుకున్నా. ఎన్ని అవార్డులు వచ్చినా సేవను మించిన సంతృప్తిని లేదని అనుకుంటాను.



# 22వ పాశురం

**అంగణ్ మా ఞ్జాలత్త రశర్ అభిమాన బంగమాయ్**
**వన్దు నిన్ పళ్ళిక్కట్టి త్కీళే**
**శంగ మిరుప్పార్ పోల్ వన్దు తలై ప్పెయిదోమ్**
**కింగిణివాయ్ చ్చెయ్‌త తామరైప్పూప్పోల్లే**
**శెంగణ్ శిఱిచ్చిఱిదే యేమ్మేల్ విళియావో తింగళు**
**మాదిత్తియను మెళున్దాల్పోల్**
**అంగణిరండుంగొ ణ్డెంగళ్ మేల్ నోక్కుతియేల్**
**ఎంగళ్‌మేల్ శాబమిళన్దేలో రెమ్బావాయ్॥**

**ఇరవై రెండవ పాట**

**సర్వము తామని సర్వేషు తామని**
**అవని అంతయు తమ దన్న అహము చేత**
**విర్రవీగెడు రాజాధిరాజులంత వచ్చిదూరిరి**
**సర్వలోకైకనాధ నీపాదపీటకిందఅల్లనల్లన**


## తిరుప్పావై

**శశిసూర్యులవతరించినయట్లు**
**మెల్లమెల్లన నీ కనుల కమలాలు విప్పి**
**చల్లచల్లగ కరుణ వర్షించు కమలనాథ**
**జలకమాడాలి మనమంత జగన్నాథ**
**జన్మజన్మాల మా పాపమంతరించ**
**మేమునోచిన మానోము పంటపండ.**



**భావం:** సుందరమైన, విశాలమైన ప్రదేశములను ఏలుతున్న, ఎంతోమంది రాజులు తమకంటే గొప్పవారు లేరని అహంకారమును వీడి, తాము జయించిన సార్వభౌముని సింహాసనము క్రింద సమూహాములు చేరినట్లు, మేము కూడా నీ సింహాసనము క్రింద గుంపులు గుంపులుగా చేరినాము. గోపికలు కృష్ణునితో అంటున్నారు. చిరుగంట ముఖ మువలె విడియున్న తామరపూలను పోలిన, వాత్సల్యముతో ఎర్రగా నున్న, నీ కనులను మెల్ల మెల్లగా విచ్చి మాపై ప్రసరింపచేయుము. సూర్యచంద్రులు ఆకాశములో ఒకేసారి కనబడితే ఎంత ఆనందం ఉంటుందో, ఆ అందము గల నీ రెండు నేత్రములు మాపై పడునట్లు చేయి. అప్పుడు ఏవైన శాపములుంటే అవి తొలగిపోతాయని వెలుపలి గోపికలు కృష్ణునితో చెపుతున్నారు ! **ఫలం:** అహంకారం నశిస్తుంది. ❑

# ఆకట్టుకునే చిట్టి ముత్యాల చోకర్








ఎన్ని నగలున్నా.. కొత్తదనం కోసం వెతికే అమ్మాయిలే ఎక్కువ. అలాంటివారి మనసును ఇట్టే ఆకట్టుకోగలవు ఈ చిట్టిముత్యాలు. అందుకే వీటి విషయంలో కొత్త ప్రయోగాలకు తయారీదారులూ వెనకాడరు. మీనాకారీ పనితనం, కుందన్లు, అన్‌కట్ డైమండ్లతో జతకట్టి అందంగా ముస్తాబయిన ఈ ముత్యాల చోకర్లు.. ఆధునిక, సంప్రదాయ వస్త్రాలతో ఇట్టే జత కట్టేస్తున్నాయి. మీ మనసూ దోచేశాయా మరి.









# హాయిగా నిద్రపోండి..

మీరు కెరియర్‌లో ముందుకెళ్లాను కుంటున్నారా? అయితే.. చక్కగా కంటినిండా నిద్రపోండి. ఇదేం పరిష్కారం అనుకుంటున్నారా? ఇది నిజమే అంటోంది వాషింగ్టన్ స్టేట్ యూనివర్సిటీ అధ్యయనం. మహిళలు కంటినిండా నిద్రపోతే చక్కని నిర్ణయాలు తీసుకోగలుగుతారు. ఇది వాళ్లని కెరియర్‌లో దూసుకెళ్లేలా చేస్తుందని అంటున్నారు ఈ అధ్యయనాన్ని నిర్వహించిన అసిస్టెంట్ ప్రొఫెసర్ లీషెపర్డ్. అలాగని ఈ సూత్రం మగవాళ్లకూ పనిచేస్తుందనుకుంటే తప్పులో అసిస్టెంట్ ప్రొఫెసర్ లీషెపర్డ్. అలాగని ఈ సూత్రం మగవాళ్లకూ పనిచేస్తుందనుకుంటే తప్పులో కాలేసినట్టే. ఇది ఆడవాళ్లకు మాత్ర మే వర్తిస్తుందట. ఎందుకంటే.. ఒక విషయాన్ని మగవాళ్లు తేలిగ్గా తీసుకుంటే, అదే విషయాన్ని ఆడ వాళ్ల మనసుకు పట్టించుకుంటారట. అలాగే కుటుంబం బాధ్యతలు, పని ఒత్తిడి, ఆఫీసులో జరిగిన చిన్న చిన్న విషయాలు వంటివన్నీ వాళ్లని గాఢ నిద్రకు దూరం చేస్తాయట. అందుకే అవసరం లేని విషయాలని పక్కన పెట్టేసి హాయిగా నిద్రపోండి అవసరమైతే మెడిటేషన్ చేయండి. ఇది తక్కువ సమయంలో ఎక్కువ సమయం పడుకున్న ఫలితాన్నిస్తుందని చెబుతోంది ఈ అధ్యయనం. ❑



# ఆరోగ్య భాగ్యం

# మంకీపాక్స్



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

ఇది అరుదుగా కన్పించే వ్యాధి చూడడానికి సాల్ఫపాక్స్ (పెద్దమ్మవారు) లాగా ఉంటుంది. కాని వ్యాధి తీవ్రత తక్కువగా ఉంటుంది. (మైల్డ్ రకం). దీన్నే ఇన్ఫెక్షువస్ వైరల్ జునోటిక్ డిసీజ్ అంటారు. ఇది ఆర్థోపాక్స్ వైరస్ తరగతికి చెందిన మంకీపాక్స్ వైరస్ వల్ల వస్తుంది. ఇది జంతువుల నుండి మనుష్యులకొస్తుంది. ఇది ఆఫ్రికాలో వర్షం ఎక్కువగా పడే అటవీ ప్రాంతంలో, ట్రోపికల్ ఏరియాలో ఎక్కువగా వస్తుంది. మొదట దీన్ని డెన్మార్క్‌లోని కొన్ని జాతుల కోతుల్లో 1958లో గుర్తించారు. మొదట మనుషుల్లో 1970లో గుర్తించారు. 11 ఆఫ్రికన్ దేశాల్లో దీన్ని గుర్తించడం జరిగింది.

ఇది రెండు రకాలుగా కన్పిస్తుంది.

1. సెంట్రల్ ఆఫ్రికాలో కన్పించే డిఎన్ఎ రకం.
2. పశ్చిమ ఆఫ్రికాలో తక్కువగా కన్పిస్తుంది. అరుదుగా ఇతర దేశాల్లో యుఎస్‌లో కన్పిస్తుంది. వ్యాధిగ్రస్తమైన జంతు వుల్ని ఘనా నుండి టెక్సాస్‌కి ఎగుమతి చేసేటప్పుడు 2003 వసంతకాలంలో యుఎస్‌లో కన్పించింది. 2022లో యురోప్ అమెరికా, ఆస్ట్రేలియా దేశాల్లో యుఎస్‌లోని కొన్ని ఎండమిక్ ఏరియాలో వ్యాపించింది.

**వ్యాప్తి :** డైరక్ట్ కాంటాక్ట్ ద్వారా, రక్తం, దగ్గడం వల్ల, స్రావాలవల్ల, పొక్కుల వల్ల, దుస్తులు, తాకడం వల్ల, గాలిద్వారా, కోతులు, పిల్లులు, ఎలుకలు, కుక్కలు, ఉడతల ద్వారా, శ్వాసద్వారా, శ్వాసకోశ్వాలు, కళ్ళు, నోరులోని జిగురుపొరల ద్వారా, గాయాలు, గాట్లు ద్వారా, ఎంగిలి ద్వారా, అల్సర్స్ ద్వారా, శృంగారం ద్వారా వ్యాధి వ్యాప్తి చెందుతుంది. ఇన్ఫెక్షన్ సోకినా 5-12 రోజులకి వ్యాధి లక్షణాలు కన్పిస్తాయి.

**వ్యాధి లక్షణాలు:** ఇది మూడు రకాలుగా కన్పిస్తుంది.

1. రాష్ రావడానికి ముందే ఫ్లూ జ్వరం లక్షణాలు కన్పించడం.
2. కొందరిలో రాష్ వచ్చిన తర్వాతనే ఇతర లక్షణాలు కన్పించడం.
3. కొందరిలో రాష్ మాత్రమే కన్పించడం ఉంటుంది.

చలి, వణుకు, జ్వరం, తలనొప్పి, నీరసం, కండరాల నొప్పులు, వళ్ళు నొప్పులు, నిస్సత్తువ, పొక్కులు మొదట మొటిమలు లాగా ఉండి. నీటి పొక్కులు ఏర్పడి చీము పట్టి దురదలుంటాయి. మొదట జననేంద్రియాలు, ముఖం పై 95%, అరిచేతులు, అరికాళ్లపై 75% ఆసనం, కాళ్ళు, ఛాతీ, నోరు కళ్ళు, 20%పై పొక్కులు ఎక్కువగా కన్పిస్తాయి. తర్వాత జెనిటల్, నోటిలో అల్సర్ ఏర్పడతాయి. కండ్లకలక, తుమ్ములు, దగ్గు, కండ్లకలక, వికారం, వాంతులు, లింఫ్ గ్రంధుల వాపు డీ హైడ్రేషన్, ఆకలి లేకపోవడం వంటి లక్షణా లుంటాయి. ఇది ఎక్కువగా విదేశీ ప్రయాణీకుల్లో, పిల్లల్లో, పురుషుల్లో కన్పిస్తుంది. ❑



## చెలి చిట్కా

సన్నగా తరిగిన క్యాలీఫ్లవర్, క్యారెట్ ముక్కల్ని ఉప్పు కలిపిన నిమ్మరసంలో నాన బెట్టండి. కావాల నుకున్న ప్పుడు పెరు గన్నంతో పాటు తినచ్చు.



# బొద్దుగా ఉంటే.. బుర్రకు సమస్య

పిల్లలు ముద్దుగా బొద్దుగా ఉంటే చూడటానికి బాగుంటుంది? నిజానికి అలా ఉంటేనే ఆరోగ్యమని చాలామంది తల్లులు భావిస్తుంటారు. కానీ పిల్లల్లోనూ ఊబకాయం ఉంటుంది. అది వాళ్లని శారీరకంగానే కాదు. మానసికంగానూ దెబ్బతీస్తుందంటున్నారు నిపుణులు. యేల్ విశ్వవిద్యాయలం తాజా అధ్యయనం ప్రకారం బాగా బరువున్న పిల్లల్లో మెదడు ఆకృతి భిన్నంగా ఉంటోంది. దానిపై పొర కూడా పలుచగా తయారవుతోంది. ఇవి మెదడు పనితీరుపై ప్రభావం చూపుతాయి. ఆలోచనా విధానంలో లోపాలు, భావోద్వేగాలపై పట్టులేకపోవడం వంటి ఎన్నో దుష్ప్రభావాలకు కారణమవుతున్నాయట. 9,10 ఏళ్ల వయసున్న పిల్లలు 12 వేలమమందిపై చేసిన అధ్యయనంలో ఈ విషయాలను కనుగొన్నారు. అంతకు మించిన వయసు ఉన్నవారిపై చేసిన పరిశోధనలోనూ ఇవే ఫలితాలు కనిపించాయి. కాబట్టి.. పిల్లల బరువు విషయంలో చిన్నతనం నుంచే జాగ్రత్త తప్పనిసరని హెచ్చరిస్తున్నారు.



- తాజా కూరగాయలు, పండ్లు, పప్పు ధాన్యాలకు ఆహారంలో ప్రాధాన్యమివ్వండి. తక్కువ కొవ్వున్న పాలు, పెరుగు, చీజ్, వంటివీ మంచిదే! చిరుదాన్యాలు, గుడ్లు, చేప వంటివీ తరచూ ఇవ్వొచ్చు. చక్కెర, తీపి పదార్థాలకు దూరంగా ఉంచాలి.
- కార్బొనేటెడ్ పానీయాలు, జంక్‌ఫుడ్, ఉప్పు అధికంగా ఉండే చిరుతిళ్లు దరిచేరనీయొద్దు. పిల్లలను వీటికి దూరంగా ఉంచడం కాస్త కష్టమైన పనే! కాబట్టి, వాటికి వారానికొక్కసారే అనో, ఏదైనప్రత్యేక సందర్భంలోనే అని పరిధులు విధించండి.
- రోజూ కనీసం ఓ గంట ఆటలు ఆడేలా, వ్యాయామం చేసేలా చూడండి. దాంతో ఎముకలు దృఢంగా అవడమే కాదు. మెదడూ చురుగ్గా మారుతుంది. చదువుతోపాటు పజిల్స్, సృజనాత్మకతకు వీలుండే అంశాలకు ప్రాధాన్యమిస్తే మేలు. ఫోన్,టివి సమయాన్ని గంటకు మించనీయొద్దు. ఇదీ మెదడుపై ప్రభావం చూపేదే.
- మనకంటే పిల్లలకు ఎక్కువ నిద్ర అవసరం. కనీసం 8-9 గంటల నిద్ర కచ్చితంగా ఉండేలా చూసుకోండి. అప్పుడే ఆరోగ్యంగా ఎదుగుతారు. ❑

25 చుక్కలు 25 వరుసలు సరిచుక్కలు



టి.యమ్. దమయంతి
సనత్‌నగర్

16 చుక్కలు 4 వరుసలు 4 వరకు సరిచుక్కలు





గుడిపాటి నాగలలిత
విజయవాడ

**మా చిరునామా:** ఎడిటర్, వార్త (చెలిడెస్క్),
396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్,
హైదరాబాద్- 500080.మెయిల్: cheli@vaartha.com

# ఉక్రెయిన్‌పై 36 గంటల పాటు కాల్పులు జరపొద్దు: పుతిన్

**మాస్కో, జనవరి 6:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కీలక ప్రకటన చేశారు. రష్యాలో క్రిస్మస్ వేడుకల నేపథ్యంలో ఉక్రెయిన్‌లో తాత్కాలిక కాల్పుల విరమణ పాటించాలని తన సైన్యానికి ఆదేశాలు జారీచేశారు.



రష్యా ఆధ్యాత్మిక గురువు పాట్రియార్క్ కిరిల్ విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని స్థానిక కాలమానం ప్రకారం జనవరి 6న మధ్యాహ్నం 12 గంటల నుంచి జనవరి 7న అర్ధరాత్రి 12 గంటల వరకు అంటే సుమారు 36 గంటల పాటు కాల్పుల విరమణ పాటించాలని రష్యా రక్షణ మంత్రిని పుతిన్ ఆదేశించారు. ప్రపంచంలోని అనేక దేశాల్లో డిసెంబరు 25నే క్రిస్మస్ వేడుకలు జరగ్గా, రష్యాలో తేదీ భిన్నంగా ఉండడం వల్ల క్రిస్మస్ వేడుకలు ఇప్పుడు జరుగుతాయి. రష్యాతో పాటు ఉక్రెయిన్‌లోనూ కొంత మంది జనవరి 7న ఆర్థడాక్స్ క్రిస్మస్ వేడుకలు జరుపుకుంటారు. ఈ క్రమంలోనే యుద్ధానికి తాత్కాలిక విరామం ఇచ్చారు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్. కాగా ఉక్రెయిన్ యుద్ధం ముగింపు దిశగా చర్చల విషయంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తన ప్రతిపాదనలు పునరుద్ఘాటించారు. ఉక్రెయిన్‌లో తాము స్వాధీనం చేసుకున్న భూభాగాలను రష్యాలో అంతర్భాగమని అంగీకరిస్తే ఆ దేశంతో చర్చలకు సిద్ధమని స్పష్టం చేశారు. టర్కీ అధ్యక్షుడు ఎర్డోగన్‌తో ఫోన్లో సంభాషన సందర్భంగా పుతిన్ ఈ విషయాన్ని వెల్లడించినట్లు క్రెమ్లిన్ పేర్కొంది. అంతేకాకుండా అమెరికాతోపాటు పశ్చిమ దేశాల ఆయుధ సాయంపైనా పుతిన్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిపింది. అయితే ఉక్రెయిన్ మాత్రం రష్యాకు తగిన గుణపాఠం చెప్పేందుకే మొగ్గుచూపుతోంది. ఇంత నష్టం జరిగిన తర్వాత తాము వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని చెబుతోంది. ఉక్రెయిన్‌కు అమెరికాతో పాటు యూరప్ దేశాలు మద్దతుగా నిలుస్తున్న విషయం విదితమే. అమెరికా పంపిన ఆయుధాలు, క్షిపణులతో ఉక్రెయిన్, రష్యా దళాలపై విరుచుకుపడుతోంది. అంతేకాకుండా రష్యా ఆక్రమించిన తమ ప్రాంతాలను తిరిగి దక్కించుకునేందుకు పోరాటం చేస్తోంది.

### ప్రపంచ దేశాల్లో 66.75 కోట్లకు

## పెరిగిన వైరస్ కేసులు

### 67.07 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, జనవరి 6:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు పెరుగుతున్నాయి. ఇప్పటికే రకరకాల వేరియంట్లు సోకుతూ ప్రజలను ముప్పుతిప్పలు పెడుతున్న కరోనా ప్రపంచంలోని చిన్న దేశాలప్రజలను మరింత భయకంపితులనుచేస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా శుక్రవారం నాటికి 66.75కోట్లమందికికరోనాసోకి 67.07 లక్షలమంది చనిపోయారు. మరో 48,871 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 63.89 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.18 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నట్లు తేలింది. యూరోప్ దేశాల్లో మొత్తం 24.33 కోట్ల మందికికరోనాసోకి వారిలో 19.85 లక్షలమంది చనిపోయారు. మరో 7529 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.79 కోట్లవరకూ ఉంటే మరో 34.26లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 12.19 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 15.82 లక్షల మంది చనిపోయారు. మరో 10,211 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.65 కోట్లకుపైగా నమోదుకాగా మరో 38.01 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో 20.86 కోట్లమందికిపైగా కరోనా సోకి 15.15 లక్షలమంది చనిపోయారు. మరో14,818 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.42 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.28 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవు తున్నట్లు తేలింది. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.71 కోట్లకు పైగా బాధితులుంటే వారిలో 13.43 లక్షలమందిచనిపోయారు మరో 10,318 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.47 కోట్లకుపైగా నమోదుకాగా మరో 10.72 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో ఆసుపత్రుల్లోకొనసాగుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్ల కరోనా బాధితులుంటే 2,58,370 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా 4,44,994 మంది మృత్యువుతో పోరాటం చేస్తున్నారు.



### బాయ్ కాట్ సెగ తప్పించుకునేందుకు

## యుపి సిఎం సాయం కోరిన బాలీవుడ్

**.ముంబై, జనవరి 6:** బాలీవుడ్‌లో 99 శాతం మంది డ్రగ్స్ తీసుకోరని, ప్రజలకు చేరువ కావడానికి కష్టపడి పనిచేయడంపై దృష్టిసారిస్తారని సీనియర్ నటుడు సునీల్ శెట్టి అన్నారు. సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉన్న బాయ్ కాట్ బాలీవుడ్ అనే హ్యాష్ ట్యాగ్‌ను తొలగించి బాలీవుడ్ పరిశ్రమను తిరిగి గాడిలో పెట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇందుకోసం ఆయన ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సాయం కోరారు. ముంబైలో యుపి సిఎం యోగి, బాలీవుడ్ ప్రముఖులతో నిర్వహించిన సమావేశంలో సునీల్ శెట్టి మాట్లాడారు. ఈ హ్యాష్‌ట్యాగ్ తీసివేయాలి. బుట్టలో కుళ్లిన ఆపిల్ ఉండవచ్చు. కానీ మనమందరం అలా కాదు. మన కథలు, మన సంగీతం ప్రపంచానికి కనెక్ట్ అవుతాయి. కాబట్టి కళంకం తొలగించాల్సిన అవసరం ఉంది. దయచేసి ఈ సందేశాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కూడా తెలియచేయండి అని సిఎం యోగిని ఆయన కోరారు. ఈ మధ్య బాలీవుడ్ సినిమాలు సోషల్ మీడియాలో తరచూ బాయ్‌కాట్ సెగలను ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇటీవలే షారుఖ్ ఖాన్ సినిమా పఠాన్‌లోని బేషరమ్ రంగ్ పాట రిలీజ్ సందర్భంగా మరోసారి బాయ్ కాట్ ట్రెండ్ అయింది. ఈ పాటలో నటి దీపికా పదుకొణే కాషాయ రంగు బికినీలో డ్యాన్స్ చేయడంతో, ఇది హిందూ సమాజానికి అగౌరవం అంటూ పలువురు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సినిమాను బహిష్కరించాలని సోషల్ మీడియాలో పిలుపునిచ్చారు. ఈ క్రమంలో ముంబైకి వచ్చిన యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్ పలువురు బాలీవుడ్ ప్రముఖులతో ముచ్చటించారు. ఉత్తరప్రదేశ్‌ను భారతదేశంలో అత్యంత చలనచిత్ర అనుకూల రాష్ట్రంగా ప్రచారం చేయడానికి ఆయన రెండు రోజుల ముంబై పర్యటనకు వచ్చారు. బాలీవుడ్ ప్రముఖులతో సమావేశం అయ్యారు. సునీల్ శెట్టితో పాటు రవి కిషన్, జాకీ భగ్నాని, జాకీ ష్రాఫ్, రాజ్‌పాల్ యాదవ్, సోనూ నిగమ్‌ల, బోనీ కపూర్, సుభాష్ ఘయ్ సహా ఇతర ప్రముఖులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# వచ్చే యేడాదే అయోధ్య రామమందిరం





### కేంద్ర హోం మంత్రి అమిత్ షా

**న్యూఢిల్లీ, జనవరి6:** అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవ తేదీని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రకటించారు. వచ్చే ఏడాది జనవరి1న రామమందిరాన్ని ప్రారంభిస్తామని ఆయన ప్రకటించారు. అంటే సరిగ్గా ఏడాది లోపే అయోధ్యలో శ్రీరాముడు భక్తులకు దర్శనం ఇవ్వనున్నాడన్న మాట. త్వరలో ఎన్నికలు జరగనున్న త్రిపురలో నిర్వహించిన ఓ సభలో ప్రసంగించిన అమిత్ షా ఈ ప్రకటన చేశారు. రామాలయ నిర్మాణాన్ని కాంగ్రెస్, సిపిఐ అడ్డుకున్నాయని ఆయన ఆరోపించారు. అయోధ్య అంశాన్ని కోర్టు పరిధిలో సుదీర్ఘకాలం ఉండేలా చేశాయన్నారు. అయోధ్యలో రామమందిర నిర్మాణాన్నికి సుప్రీం కోర్టు అనుమతి ఇవ్వడంతో ప్రధాని మోడీ ఆలయ నిర్మాణాన్ని ప్రారంభించారని అమిత్ షా గుర్తుచేశారు. రాహుల్ బాబా విను 2024 జనవరి 1 నాటికి అయోధ్యలోని రామ మందిరం సిద్ధం అవుతుంది అని రాహుల్ గాంధీని ఉద్దేశించి హోంమంత్రి వ్యాఖ్యానించారు. అయోధ్యలో రామ మందిరం నిర్మిస్తోన్న ప్రదేశాన్ని రాముడి జన్మభూమిగా హిందువులు భావిస్తారు. ఇక్కడ రామాలయం ఉండేదని దాని స్థానంలో 16 వ శతాబ్దంలో మసీదు నిర్మించారని భావిస్తారు. 500 ఏళ్ల చరిత్ర ఉన్న బాబ్రీ మసీదు 1992లో కూల్చివేతకు గురైంది. అప్పటి నుంచి ఈ స్థలం ఎవరికి చెందుతుందనే విషయమై వివాదం నడిచింది. ఇక్కడ రామ మందిరం నిర్మిస్తామని మూడు దశాబ్దాలుగా బిజెపి ఎన్నికల సమయంలో హామీ ఇస్తోంది. దాదాపు ప్రతి ఎన్నికల్లోనూ ఇదే అంశాన్ని ప్రధానంగా ప్రస్తావిస్తోంది. 2019 నవంబర్ 9న అయోధ్య వివాదంపై సుప్రీంకోర్టు తుది తీర్పును వెలువరించింది. వివాదాస్పద 2.77 ఎకరాల భూమిని రామాలయం నిర్మించడానికి వీలుగా ట్రస్ట్‌కు అప్పగించాలని ప్రభుత్వాన్ని న్యాయస్థానం ఆదేశించింది. ప్రత్యామ్నాయంగా మసీదు నిర్మాణం కోసం ఉత్తరప్రదేశ్ వక్ఫ్‌బోర్డుకు మరో చోట స్థలం కేటాయించాలని తీర్పు వెలువరించింది. ఆలయ నిర్మాణానికి అడ్డంకులు తొలగిపోవడంతో 2020 ఆగస్టులో అయోధ్య రామ మందిర నిర్మాణానికి ప్రధాని మోడీ శంకుస్థాపన చేశారు. 2024 ఆరంభంలో రామమందిరం ప్రారంభమయితే బిజెపికి సార్వత్రిక ఎన్నికల్లో అయోధ్య రామజన్మభూమి అంశం ఉపయోగపడుతుంది. పదకొండు రాష్ట్రాల పర్యటనలో ఉన్న అమిత్ షా ముందుగా త్రిపురలో పర్యటిస్తున్నారు. త్రిపురలో పార్టీ తొలి ఎన్నికల రథయాత్రను ఆయన ప్రారంభించారు. త్రిపుర బిజెపి ప్రభుత్వం 84 అంశాల రిపోర్ట్ కార్డ్‌ను ప్రకటించింది. మరుసటి రోజే షా రథయాత్రను ప్రారంభించారు. ప్రధాని మోడీ చేతుల్లో దేశం క్షేమంగా ఉందన్న అమిత్ షా కాశ్మీర్‌లోని పుల్వామాలో ఉగ్రదాడి జరిగిన పదిరోజుల తర్వాత భారత సైనికులు పాకిస్థాన్ భూభాగంలోకి ప్రవేశించి ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించనున్నారు. ఇది మోడీ నాయకత్వంలోనే జరిగిందన్నారు.

# పతనం అంచున పాక్ ఆర్థిక వ్యవస్థ

**భారీగా తగ్గిన విదేశీ మారక నిల్వలు**
**విద్యుత్ వినియోగంపై కఠిన ఆంక్షలు**
**పెరిగిన నిత్యావసరాల ధరలు**

**ఇస్లామాబాద్, జనవరి 6:** దాయాది దేశం పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థ రోజురోజుకూ దిగజారుతున్నదని ఆ దేశ మీడియా వెల్లడించింది. ప్రజలకు నిత్యావసరాలను అందించలేని దుస్థితికి ఆ దేశం చేరిందని, విదేశీ మారక నిల్వలు వేగంగా క్షీణిస్తున్నాయని తెలిపింది. పాకిస్థాన్ సెంట్రల్ బ్యాంకులో విదేశీ మారక నిల్వలు ఎనిమిదేళ్ల కనిష్ఠానికి చేరినట్లు పేర్కొంది. ఆర్థిక వ్యవస్థను కాపాడుకునేందుకు పాక్ ప్రభుత్వం పలు చర్యలు చేపట్టింది. ఉద్యోగుల వేతనాలు, పౌరులకు అందించే ఆహార సబ్సిడీ పథకాలకు కోత విధించింది. విద్యుత్ వినియోగంపై ఆంక్షలు విధించింది. మాల్స్, మార్కెట్లు, రెస్టారెంట్లను రాత్రివేళ త్వరగా మూసి వేయాలని ఆంక్షలు విధించింది. 30 శాతంమేర విద్యుత్ వినియోగం తగ్గించాలని ప్రభుత్వ కార్యాలయాలను ఆదేశించింది. తద్వారా విద్యుత్‌ను ఆదా చేయాలన్నది పాక్ ప్రభుత్వ వ్యూహం. నిత్యావసరాలైన చక్కెర, గోధుమ పిండి, నెయ్యిలాంటి వాటి ధరలు భారీగా పెరిగాయి. 15 కిలోల గోధుమ పిండి సంచి ధర రెండు వారాల్లోనే రూ.300 పెరిగి రూ.2050కి చేరింది. ప్రభుత్వం నిర్వహించే దుకాణాల్లో అమ్మే చక్కెర ధరను 25 శాతం, నెయ్యి ధరను 62 శాతం పెంచినట్లు ఆ దేశ వార్తా పత్రిక 'డాన్' పేర్కొంది. డిసెంబర్ 30, 2022నాటికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ పాకిస్థాన్ మారక నిల్వలు 11.7 బిలియన్ డాలర్లకు పడిపోయాయని ఆ పత్రిక వెల్లడించింది. డిసెంబర్ చివరి వారంలో రుణాల చెల్లింపునకే 245 మిలియన్ డాలర్లు ఖర్చు చేసినట్లు తెలిపింది. 2022 జనవరిలో పాక్ విదేశీ మారక నిల్వలు 16.6 బిలియన్ డాలర్లు కాగా, యేడాది చివరికెల్లా 5 బిలియన్ డాలర్లు క్షీణించి 11.7 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. అంటే 50 శాతంమేర క్షీణించాయని అర్థం. అవి కొన్ని వారాల దిగుమతులకు మాత్రమే సరిపోతాయని అంచనా. విదేశీ మారక నిల్వలు భారీగా తగ్గడంతో పాక్ రూపాయి విలువ కూడా అంతర్జాతీయంగా భారీగా పతనమవుతోంది. అంతర్జాతీయ సంస్థల నుంచి ఆశించినమేర సాయం అందకపోవడం కూడా పాక్ దీనస్థితికి కారణమైందని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. దివాలా దశకు చేరుకున్న ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు అంతర్జాతీయ సంస్థల సాయం, విదేశీ రుణాల కోసం పాక్ ప్రభుత్వం ఎదురు చూసింది. కానీ, ఆశించినమేర అవి రాకపోవడంతో దిక్కుతోచని స్థితికి ఆ దేశ ఆర్థిక పరిస్థితి దిగజారింది. పాక్ రూపాయి విలువ డాలర్‌తో పోలిస్తే రూ.228కి దిగజారినట్లు ఆ దేశ సెంట్రల్ బ్యాంక్ వెల్లడించింది. పాకిస్థాన్‌కు ఐఎంఎఫ్ నుంచి 2019లో బెయిలవుట్ ప్యాకేజీ కింద 6 బిలియన్ డాలర్ల సాయం అందింది. గతేడాది ఆగస్టులో 1.1 బిలియన్ డాలర్లు అందింది. మరో 1.1 బిలియన్ డాలర్లు ఐఎంఎఫ్ నుంచి అందాల్సి ఉంది. గతేడాది అక్టోబర్‌లో పాకిస్థాన్‌లో సంభవించిన భారీ వరదల వల్ల ఆ దేశానికి 40 బిలియన్ డాలర్లమేర నష్టం జరిగినట్లు ప్రపంచ బ్యాంక్ అంచనా వేసింది.



# ఢిల్లీ మేయర్ పీఠంపై ఉత్కంఠ

## ఆప్ - బిజెపి సభ్యుల తోపులాట




**న్యూఢిల్లీ, జనవరి 6:** ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌కు మేయర్ ఎన్నికకు ముందర రసాభాస చోటు చేసుకుంది. నామినేటెడ్ కౌన్సిలర్‌లు ప్రమాణం చేసే సమయంలో ఆప్, బిజెపి సభ్యుల మధ్య తోపులాట చోటు చేసుకుంది. దీంతో సంయమనం పాటించాలని ప్రిసైడింగ్ ఆఫీసర్ సత్య శర్మ (బిజెపి) తోటి సభ్యులకు పిలుపునిచ్చారు. ఇదిలా ఉండగా, ఎంసిడికి జరిగిన ఎన్నికల్లో ఆప్ విజయం సాధించింది. ఓటమిపాలైనప్పటికీ, మేయర్ పదవిని తామే దక్కించుకుంటామని బిజెపి ధీమా వ్యక్తం చేస్తోంది. ఆప్ తరఫున షెల్లీ ఒబెరాయ్ పోటీపడుతుండగా, బిజెపి నుంచి రేఖా గుప్తా బరిలో నిలిచారు. మరోవైపు బ్యాకప్ అభ్యర్థిగా అషు ఠాకూర్‌ను ఆప్ నిలబెట్టనుంది. మరోవైపు డిప్యూటీ మేయర్ పోస్ట్ కోసం ఆప్ నుంచి ఆలె ముహమ్మద్, ఇక్బాల్, జలాజ్ కుమార్‌లు, బిజెపి నుంచి కమల్ బార్గీలు పోటీ పడుతున్నారు. బిజెపి కౌన్సిలర్ సత్య శర్మ ఈ ఎన్నికకు ప్రిసైడింగ్ ఆఫీసర్‌గా వ్యవహరించనున్నారు. మరోవైపు ముఖేష్ గోయల్ పేరును ఆప్ ప్రతిపాదించినప్పటికీ, లెఫ్టినెంట్ గవర్నర్ మాత్రం బిజెపి అభ్యర్థినే ప్రిసైడింగ్ ఆఫీసర్‌గా నియమించడం విశేషం. ఈ పరిణామాంపై ఆప్ చీఫ్, ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ తీవ్రంగా స్పందించారు. ఈ ఎన్నికలను ఎల్జీ ప్రభావితం చేసేందుకు యత్నిస్తున్నారని, కేంద్ర ప్రభుత్వ ఏజెంట్‌గా వ్యవహరిస్తున్నారని ఎల్జీ సక్సేనాపై మండిపడ్డారు. సాధారణంగా గెలిచిన అభ్యర్థుల్లో సీనియర్‌ని ప్రొటెం స్పీకర్ లేదంటే ప్రిసైడింగ్ ఆఫీసర్‌గా ఎంపిక చేస్తారు. ఢిల్లీ మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన కౌన్సిలర్‌లు అందరిలోకెల్లా ముఖేష్ గోయల్ సీనియర్. అందుకే ఆప్ ఆయన్ని హౌజ్ ఆఫ్ లీడర్‌గా నియమించుకుంది కూడా. పదిహేనేళ్ల తర్వాత ఢిల్లీ మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి ఓటమి పాలైంది. 250 స్థానాలు ఉన్న ఎంసిడిలో 134 ఆప్, బిజెపి 104 స్థానాలు దక్కించుకున్నాయి. కాంగ్రెస్ 9 స్థానాలు మాత్రమే సరిపెట్టుకుంది. తొలుత ఓటమి కారణంతో మేయర్ పదవికి పోటీ చేయమని బిజెపి ప్రకటించిది. తదనంతర పరిణామాలతో ఎందుకనో గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## పుతిన్‌ది ఊపిరి పీల్చుకొని దాడి చేసే ఎత్తుగడ జోబైడెన్

**వాషింగ్టన్, జనవరి 6:** క్రిస్మస్ వేడుకల సందర్భంగా కాల్పుల విరామం ప్రకటించిన రష్యా అధ్యక్షుడు పుతిన్ పట్ల ఉక్రెయిన్‌తోపాటు అమెరికా అధ్యక్షుడు అనుమానాలు వ్యక్తం చేశారు. పుతిన్‌ది మరింత బలసమీకరణతో దాడి చేసే ఎత్తుగడ అని జోబైడెన్ విమర్శించారు. 'ఆస్పత్రులు, నర్సరీలు, చర్చిలపై దాడులు చేయడానికి ఆయన సిద్ధంగా ఉన్నారు. కాస్త ఊపిరి పీల్చుకునే ప్రయత్నంలో భాగంగానే బ్రేక్ ఇచ్చారని నేను భావిస్తున్నాను అని బైడెన్ ఆరోపించారు. ఇదే అంశంపై అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి నెడ్ ప్రైస్ కూడా స్పందించారు. 'ఆయన(పుతిన్) ప్రకటనల ఉద్దేశాలపై మాకు ఎలాంటి నమ్మకం లేదు. మళ్లీ పుంజుకొని దాడి చేయడానికి ప్రయత్నించవచ్చు. పుతిన్ శాంతిని కోరుతున్నట్లు నటించడం ద్వారా ప్రపంచాన్ని మోసం చేయడానికి ప్రయత్నించవచ్చు. ఇది యుద్ధం గతిని మార్చేలా కనిపించడంలేదు. రష్యా నిజంగా శాంతిని కోరుకున్నట్లయితే ఉక్రెయిన్ సార్వభౌమ ప్రాంతాల నుంచి బలగాలను వెనక్కి తీసుకోవాల్లి అని నెడ్‌ప్రైస్ డిమాండ్ చేశారు. 11 నెలలుగా సాగుతున్న యుద్ధానికి పుతిన్ తాత్కాలిక విరామం ఇస్తున్నట్లు గురువారం చేసిన ప్రకటన పట్ల ఉక్రెయిన్ ఉన్నతాధికారులు కూడా అనుమానాలు వ్యక్తం చేశారు. పుతిన్‌ది ప్రచార ఎత్తుగడ అని వారు విమర్శించారు. ఈ నెల 7న రష్యా సంప్రదాయం ప్రకారం క్రిస్మస్ సెలవు దినం. కాల్పుల విరమణను రష్యాలోని సంప్రదాయిక చర్చి అధిపతి పాట్రియార్క్ కిరిల్ ప్రతిపాదించారు. అందుకు సమ్మతి తెలిపిన పుతిన్ శుక్రవారం మధ్యాహ్నం నుంచి శనివారం అర్ధరాత్రి వరకు కాల్పుల విరమణ ప్రకటించారు.

# శివసేన ఎంపి సంజయ్‌రౌత్‌కు నాన్ బెయిలెబుల్ వారెంట్

**ముంబయి, జనవరి 6:** ఓ పరువు నష్టం దావా కేసులో శివసేన(యుబిటి) ఎంపి సంజయ్‌రౌత్‌కు నాన్ బెయిలెబుల్ వారెంట్(ఎన్‌బిడబ్ల్యూ) జారీ అయింది. ముంబయిలోని ప్రత్యేక మెజిస్ట్రేట్ కోర్టు శుక్రవారం ఈ ఆదేశాలు జారీ చేసింది. బిజెపి నేత కిరీట్ సోమయ్య, ఆయన భార్య మేధా సోమయ్య వేసిన పరువు నష్టం కేసులో ఈ వారెంట్ జారీ అయింది. గతంలో ఈ కేసుకు సంబంధించి కోర్టు ఆదేశాలకు



అనుగుణంగా రౌత్ హాజరు కానందుకు ఈ ఆదేశాలు జారీ అయ్యాయి. వారెంట్ జారీ అయిన విషయం తన న్యాయవాది సన్నీజైన్ ద్వారా తెలుసుకొని, దానిని రద్దు చేయించుకునే ఉద్దేశంతో రౌత్ హుటాహుటిన కోర్టుకు హాజరయ్యారు. అందుకు స్పందించిన న్యాయమూర్తి ఈ నెల 24న కోర్టుకు హాజరు కావాలని రౌత్‌ను ఆదేశించారు. ఎన్‌బిడబ్ల్యూని రద్దు చేశారు.

ముంబయి సమీపంలోని మీరా భయాందర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణం, నిర్వహణకు సంబంధించి కిరీట్ సోమయ్య, ఆయన భార్య రూ.100 కోట్ల కుంభకోణానికి పాల్పడ్డారని సంజయ్ రౌత్ ఆరోపించినందుకు వారు పరువు నష్టం కేసు దాఖలు చేశారు. సోమయ్య దంపతులకు యువ ప్రతిష్ఠాన్ పేరుతో ఓ స్వచ్ఛంద సంస్థ ఉన్నది. ఆ సంస్థ ద్వారా నిర్వహించే కార్యక్రమాల విషయంలో అవినీతికి పాల్పడ్డారంటూ రౌత్ ఆరోపించడంతో ఈ కేసు నమోదైంది. మేధా సోమయ్య ముంబయిలోని రుయా కాలేజీలో ఆర్గానిక్ కెమిస్ట్రీ ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు.



## సుప్రీంకోర్టుకు వచ్చిన ఛీఫ్ జస్టిస్ కుమార్తెలు!

**న్యూఢిల్లీ, జనవరి 6:** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి తన ఇద్దరు పెంపుడు కుమార్తెలను శుక్రవారం సుప్రీంకోర్టుకు తీసుకువచ్చి వారికి మొత్తంకోర్టు ఆవరణను చూపించారు. హటాత్తుగా జరిగిన ఈపరిణామానికి సుప్రీం సీనియర్ న్యాయమూర్తులు, సీనియర్ న్యాయవాదులు, బార్ అసోసియేషన్ మొత్తం ఆశ్చర్యపోయింది. కోర్టురూమ్‌లతోపాటు ఆయన ఛాంబర్‌ను కూడా వారికి చూపించారు. ఉదయం పది గంటలకు కోర్టు ఆవరణకు రాగానే జస్టిస్ చంద్రచూడ్ తన ఇద్దరు పెంపుడు కుమార్తెలతో కోర్టురూమ్‌లోకి వచ్చారు. ఆ తర్వాత వారిని సిజెఐ కోర్టు ఒకటవ నంబరు గదికి తీసుకునివెళ్లారు. కోర్టులు ఎలా పనిచేస్తాయో వారికి వివరించారు. తన ఇద్దరు కుమార్తెలు మహి(16), ప్రియాంక(20)లకు జడ్జిలు కూర్చునే స్థానాలు, న్యాయవాదులు వాదనలు వినిపించే కోర్టు హాలులను కూడా చూపించారు. ఆ తర్వాత వారిద్దరిని తన గదికి తీసుకువెళ్లారు. వాళ్లిద్దరూ కూడాసుప్రీంకోర్టునుచూడాల ఆసక్తిని తమ తండ్రికి తెలియజేయడంతో వారిని సుప్రీంకోర్టుకు తీసుకువచ్చినట్లు సమాచారం.

## ఒక్కరోజులో కరోనా కేసులు 226, మృతి ఇద్దరు

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,79,547

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి6:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 226 కేసులు నమోదయ్యాయి. మృతి ఇద్దరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,79,547 కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,46,330 మంది కోలుకోగా 2503మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,714కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,36,748కి చేరగా,79,88,198 మంది వరకు కోలుకున్నారు.


# ఆజాద్‌కి షాక్..యూటర్న్ తీసుకున్న కశ్మీర్ నేతలు

**శ్రీనగర్, జనవరి 6:** జమ్ముకశ్మీర్‌లో కాంగ్రెస్ పార్టీకి ఊరట లభించింది. ఇప్పటికే ఆ పార్టీ ప్రధాన నేతగా ఉన్న గులాంనబీ ఆజాద్ గుడ్‌బై చెప్పడంతో ఆయన మద్దతుదారులంతా కాంగ్రెస్‌ను వీడారు. శుక్రవారం దేశ రాజధానిలో పార్టీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ సమక్షంలో 17 మంది నేతలు తిరిగి కాంగ్రెస్‌లో చేరారు. మాజీ డిప్యూటీ సిఎం తారాచంద్, మాజీ పిసిసి చీఫ్ పీర్జాదా మహ్మద్ సయ్యద్ కూడా వీరిలో ఉన్నారు. వ ఎరికొన్నిరోజుల్లో భారత్ జోడో యాత్ర జమ్ముకశ్మీర్‌లో ప్రవేశించనున్న నేపథ్యంలో ఈ చేరిక పార్టీకి ఉత్సాహమివ్వనుంది. భారత్ జోడో యాత్ర దేశంలో అతిపెద్ద ఉద్యమంగా మారింది.
దీంతో వీరంతా తిరిగి పార్టీలోకి రావాలని నిర్ణయించుకున్నారు అని అన్నారు. అయితే ఇది ప్రారంభం మాత్రమేనని, యాత్ర జమ్ములోకి ప్రవేశించాక దేశాన్ని ఐక్యం చేయాలనుకునే వారు పార్టీలో చేరుతారని చెప్పారు. కాంగ్రెస్ సిద్ధాంతాన్ని నమ్మేవారికి యాత్ర లోకి ఆహ్వానం ఉందని తెలిపారు. ఇతర పార్టీ నేతలు ఫరూఖ్ అబ్దుల్లా, ఒమర్ అబ్దుల్లా, మెహబూబా సయ్యద్‌లను కూడా యాత్రలో పాల్గొంటారని అన్నారు. కొన్ని నెలల క్రితం జమ్ముకశ్మీర్ కీలక నేత గులాంనబీ ఆజాద్ కాంగ్రెస్‌ను వీడిన విషయం విదితమే.

ఆ తర్వాత డెమోక్రటిక్ ఆజాద్ పార్టీని ఏర్పాటు చేశారు. ఆయనకు అండగా మద్దతుదారులు కూడా కాంప్రగెస్‌ను వీడి ఆజాద్ పార్టీలో చేరారు.

## సమయపాలనలో బెంగళూర్ ఎయిర్‌పోర్టుకు ప్రపంచంలోనే రెండోస్థానం

**బెంగళూర్, జనవరి 6:** సమయపాలన విషయంలో బెంగళూర్‌లోని కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయానికి ప్రపంచంలోనే రెండోస్థానం లభించింది. యుకె కేంద్రంగా పని చేసే ఏవియేషన్ అనాలిటిక్స్ సంస్థ 'సిరియమ్‌' 2022 యేడాదికి నిర్వహించిన సర్వే గణాంకాల ప్రకారం బెంగళూర్ ఎయిర్‌పోర్టుకు ఈ ర్యాంక్ లభించింది. 2022 యేడాదికిగాను 2,01,897 విమాన సర్వీసులను నిర్వహించిన ఎయిర్‌పోర్టు 84.08 శాతం సమయపాలనను రికార్డు చేసిందని సిరియమ్ తన నివేదికలో పేర్కొంది. సమయపాలన విషయంలో మొదటిస్థానం టోక్యోలోని హనేడా విమానాశ్రయానికి దక్కింది. గతేడాది ఈ విమానాశ్రయం నుంచి 3,73,264 విమాన సర్వీసుల్ని నిర్వహించగా, 90.33 శాతం సమయపాలన నమోదైంది. ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి ఏడోస్థానం లభించింది. ఈ ఎయిర్‌పోర్టు నుంచి 4,11,205 విమాన సర్వీసుల్ని నిర్వహించగా, 81.84 శాతం సమయపాలన నమోదైంది.



# తప్పులు చేసి ఇతరులపై అభాండాలు వేయడం చంద్రబాబు యాగీకి అలవాటు

## మంత్రి అంబటి రాంబాబు



**విజయవాడ,జనవరి6,ప్రభాతవార్త ప్రతినిధి:** అందరు చూస్తుండగా తప్పులుపై తప్పులు చేయడం,పిల్లి కళ్ళు మూసుకుని పాలు తాగి,ఎవ్వరు చూడటం లేదన్నట్లుగా ఇతరుపై అభండాలు వేయడం విపక్షనేత చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అని ఏపీ జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు వ్యాఖ్యా నించారు. నిర్ధాక్షిణ్యం కందుకూరు.గుంటూరుల్లో పలువురు ప్రాణాలను తీసింది కాక,ఇందుకు ప్రభుత్వం బాధ్యత వహించాలని బుకాయి స్తున్నాడన్నారు. నయవంచక నేతను ఎక్కడ చూడలేదన్నారు. అల్లరి చేయడంలో సిద్ధహస్తుడైన చంద్రబాబును ఇక వెనుక యాగి చేర్చి పిలుస్తామన్నారు. చంద్రబాబు యాగీ.ఆయన దత్తపుత్రుడు విషయ జ్ఞానంలేని పవన్ కల్యాణ్ తీరును కందుకూరు, గుంటూరు ఘటన తరువాత చాలా తీక్షణంగా పరిశీలిస్తున్నారన్నారు.శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు దుర్మార్గుడని మండిపడ్డారు. ప్రభుత్వం తెచ్చిన జీవో అన్ని పార్టీలకు వర్తిస్తోందన్నారు.చంద్రబాబు రోడ్ షోలతో ఒరిగేది ఏమి ఉండదు,చంద్రబాబు కాలు పెట్టిన చోట జనం పిట్టలు మాదిరిగా రాలుతున్నారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతతో జీవో తీసుకుని వచ్చింది. ప్రభుత్వ జీవోపై చంద్రబాబు యాగీ చేస్తున్నారన్నారు.కుప్పంలో టీడీపీ సమాధి కావడం ఖాయం అన్నారు. కుప్పం ప్రజలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిని అభిమానిస్తు న్నారన్నారు. కుప్పం ప్రజలు స్థానిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి ఘన విజయం అందించారన్నారు. ఓటమి భయంతోనే చంద్రబాబు పదే.పదే కుప్పం వెళ్తున్నారన్నారు. చంద్రబాబుకు కుప్పంలో కనీసం ఇళ్ళు లేదన్నారు. ఓటు లేదన్నారు. చంద్రబాబు యాగీని ప్రజలు గమనిస్తున్నారన్నారు.ఎట్టి పరిస్థితుల్లోను జీవో 1ను వెనక్కి తీసుకునే ప్రసక్తే లేదన్నారు. ప్రజా శ్రేయస్సును దృష్టిలో పెట్టుకునే జీవో1ను తీసుకుని వచ్చామన్నారు.చంద్రబాబు దుష్ట ఆలోచనలు ప్రజలు గ్రహిస్తున్నారన్నారు.మేము ప్రజలను నమ్మాం,వాళ్ళు మమ్మల్ని నమ్మారు.ఏ విషయంలోనైనా తమ ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరిస్తోందన్నారు.పవన్ కల్యాణ్ చంద్రబాబు కళ్ళతో కాకుండా వాస్తవాలను తనకు తానుగా చూడాలన్నారు.రాష్ట్రాన్ని వంచించిన బీఆర్ఎస్‌కు పార్టీ ఏపీలో పోటీ చేస్తే సింగిల ,డబుల్ డిజిట్ ఓట్లు కుడా రావన్నారు.రాష్ట్రంలో 175 సీట్లలో గెలవాలన్నా సీఎం జగన్ లక్ష్య నిర్దేశనకు అనుగుణంగా ముందడుగులు వేస్తున్నామన్నారు.



## నరహంతకుడు నీతులు వల్లె వేస్తే ఎలా ఉంటుందో చంద్రబాబు మాటలు అలా ఉంటాయి

### ప్రభుత్వ సలహాదారు సజ్జల

**విజయవాడ,జనవరి6,ప్రభాతవార్తప్రతినిధి:**బహిరంగంగా పలువురి ప్రాణాలను నిర్దాక్షిణ్యంగా బలిగొన్న నరహంతకుడు నీతులు వల్లె వేస్తే ఎలా ఉంటుందో చంద్రబాబు మాటలు అలా ఉన్నాయని ఏపీ ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు.శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ,ప్రజలకు ఇబ్బంది కలిగిలే రోడ్లపై సభలు సరికాదన్నారు.ఈ నిర్ణయం రాష్ట్రంలోని అన్ని పార్టీలకు వర్తిస్తుందని ఆయన స్పష్టంచేసారు.ఎక్కడైనా తమ పార్టీ వారు అలా చట్టాన్ని అతిక్రమిస్తే చర్యలుంటాయన్నారు.ఇటువంటి కేసుల విషయంలో జోక్యం చేసుకోమన్నారు.కుప్పంలో నానా యాగీ చేసి,చంద్రబాబు నీతి మాలిన కబుర్లు చెబుతునా న్నడన్నారు.మేము పదే చెబుతున్నాం,తమ పార్టీ వారు నిబంధనలు అతిక్రమిస్తే.వారి పోలీస్ యాక్ట్‌కు లోబడి చర్యలు ఉంటాయన్నారు.జీవో పట్ల తమ పార్టీ వారికి గౌరవం ఉందన్నారు.జీవో అమలె విషయంలో వివక్ష ఉండదన్నారు. కందుకూరు, గుంటూరులో ప్రత్యక్షంగా మారణకాండ జరిగితే చంద్రబాబు ఎంత నీచంగా మాటా ్లడుతున్నాడో, ప్రజలు గమనిస్తున్నారన్నారు. వారం రోజులుగా ఆయన బాధ్యతా రహితంగా వీధి నాటకాలాడుతున్నాడన్నారు.ఆయన డ్రామా లను ప్రజలు గమనించాలన్నారు.ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో చంద్రబాబు సదాలోచన చేయాలన్నారు.నిబంధనలను బాబు పాటించి ఉంటే అమాయకులు చనిపోయేవారు కారన్నారు.ఈ విషయంలో రాక్షసులకైనా మనస్తాపం ఉంటుందన్నారు. చంద్రబాబు మాత్రం జాలి, దయ,పశ్చాత్తాపం లేకుండా క్షుద్ర రాజకీయాలు చేస్తున్నాడన్నారు. చట్టాలను పట్టించుకోను ఏం చేస్తారో చేసుకోమని చంద్రబాబు అహంకారంతో మాట్లాడుతు న్నారన్నారు. దీనిని బట్టి గమనిస్తే ఆయన ఎంత ఉనా ్మదో అర్థమవుతుందన్నారు.ఆయన సభలను పోలీసులు ఎక్కడా అడ్డుకోలేదు. నిబంధనలు పాటించాలని మాత్రమే పోలీసులు ఆయనకు తెలిపారు. పోలీసు ఉన్నతాధికారులు ఎంత గౌరవంగా ఆయనకు చట్టం గురించి చెబితే నోటివచ్చినట్లు మాట్లాడారన్నారు.చంద్రబాబు ఉన్మాదిలా ప్రవర్తిస్తున్నారన్నారు.ఆయనకు కనీస సంస్కారం లేదన్నారు.ప్రజలను రెచ్చగొట్టేందుకు ప్రయత్నించినా వారు సమన్వయంతో వ్యవహరిస్తుంటే చంద్రబాబు తట్టు కోలేకపో తున్నాడన్నారు. సున్నిత పరిస్థితులను సృష్టిస్తే ప్రజలే ఆయనను ఎవగించుకుంటారన్నారు.సీఎం జగన్ చంద్రబాబు సభలో మరణించిన,గాయపడిన వారి కుటుంబాలకు అండగా నిలిచిన

## అదుపుతప్పి రేలింగ్‌ను ఢీకొన్న స్కూటీ

### ఇద్దరు దుర్మరణం

**హైదరాబాద్ (హయత్‌నగర్), జనవరి 6. ప్రభాతవార్త:** స్కూటి అదుపుతప్పి రోడ్డుపక్కనున్న రేలింగ్‌ను ఢీకొనడంతో ఇరువురు వ్యక్తులు మృతిచెందిన సంఘటన హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు... హయత్‌నగర్ గణేష్‌నగర్‌కు చెందిన పతులోతు రవి కుమా రుడు హరికృష్ణ(22) ప్రైవేటు ఉద్యోగం చేస్తుంటాడు. శుక్రవారం మధ్యాహ్నం 12.30 గంటలకు అతను తన బంధువుల అమ్మాయి నల్గొండ జిల్లా నకిరేకల్‌కు చెందిన దరావత్ అనుష(21)తో కలిసి వనస్థలిపురం నుంచి కుంట్లూర్ మీదుగా గౌరెల్లి రేడియల్ రోడ్డులో వెళ్తున్నారు. ఇందుకూరి వెంచర్ సమీపంలో మలుపు వద్ద వారి స్కూటీ అదుపుతప్పి రోడ్డుపక్కనున్న రేలింగ్‌ను బలంగా ఢీకొట్టింది. ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు.

## సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించటం ద్వారా నల్లతామరను నిరోధించవచ్చును

**యడ్లపాడు, జనవరి 6, ప్రభాతవార్త :** మిరప పంటలో తొలి దశ నుంచి సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా నల్లతామరను నిరోధించవచ్చునని బెంగుళూరులోని భారత ఉద్యాన పరిశోధన కేంద్రం(ఐఐహెచ్‌అర్) శాస్త్రవేత్త శ్రీధర్ అన్నారు. బెంగుళూరులోని ఐఐహెచ్‌అర్, ఎన్‌బీఐర్(నేషనల్ బ్యూరో అఫ్ ఇన్‌సెక్టివ్ రిసోర్సెస్) శాస్త్రవేత్తలు, అచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం శాస్త్రవేత్తలు, జిల్లా ఉద్యాన అధికారుల బృందం శుక్రవారం మండలంలోని సొలస, యడ్లపాడు, తిమ్మాపురం గ్రామాల్లోని మిరప పంటచేలను సందర్శించారు. నల్లతామర ఉధృతిని పరిశీలించారు. రైతులతో మాట్లాడి సాగులో వారు అవలంబిస్తున్న విధానాలను తెలుసుకున్నారు. నల్లతామర నివారణకు రైతులకు జీవశిలీంద్ర నాశిని మందు ప్యాకెట్లను పంపిణీ చేశారు. మందును పంటచేలో పిచికారీ చేసే విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఐఐహెచ్‌అర్ శాస్త్రవేత్త శ్రీధర్ మాట్లాడుతూ మిర్చిలో నల్లతామర పురుగు ఉధృతిని అంచనా వేయటానికి తెలంగాణా, అంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో పర్యటిస్తున్నట్లు తెలిపారు. మిర్చిపంటలో పసుపు, నీలం రంగు జీగురు అట్టలు, వేపనూనె వాడి తక్కువ ఖర్చుతో నల్లతామరను అరికట్టవచ్చునన్నారు. అధిక మోతాదులో ఎక్కువసార్లు విచక్షణా రహితంగా పురుగు మందు పిచికారీ చేయటం సరికాదన్నారు. అచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం కీటక శాస్త్ర ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎన్ విశాలాక్షి మాట్లాడుతూ జీవ శిలీం ద్ర నాశిని మందు వాడటం ద్వారా సత్ఫలితాలు ఉంటాయన్నారు. రసాయన ఎరువులు అధికంగా వాడటం వలన రైతులు నష్టపోవటంతో పాటు పురుగు మందును తట్టుకునే శక్తి వస్తుందన్నారు. వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం శా స్త్రవేత ్తలు శిరీష మాట్లాడుతూ నల్లతామర నివారణకు సిఫార్సు చేసిన మందులతో కరపత్రాలను ముద్రించి రైతులకు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఎన్‌బీఐర్ శాస్త్రవేత్త కందన్ మాట్లాడుతూ నల్లతామర నివారణకు వచ్చే అగస్టులో సమగ్ర సస్యరక్షణ విధానం ప్రకటిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎన్‌బీఐర్ శాస్త్రవేత్తలు రజన, వెంకట్రామప్ప, జిల్లా ఉద్యాన శాఖ అధికారి బెన్నీ, చిలకలూరిపేట ఉద్యాన అధికారి కిషోర్, రైతు సంఘ నాయకులు కల్లూరి రామారావు, పీఅర్ విజ్ఞాన కేంద్రం బాధ్యుడు నూతలపాటి కాళిదాసు, రైతులు పాల్గొన్నారు.

## నేడు 'ఎంప్లాయిూస్ గ్రీవెన్స్' : డిఆర్వో చంద్రశేఖరరావు వెల్లడి

**గుంటూరు, జనవరి 6, ప్రభాతవార్త ప్రతినిధి:** ఉద్యోగుల నుంచి ఫిర్యాదులు స్వీకరించే కార్యక్రమం 'ఎంప్లాయిూస్ గ్రీవెన్స్‌డే'ను ఈనెల 7న నిర్వహిస్తున్నట్టు జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖరరావు తెలిపారు.. శనివారం ఉదయం 11 గంటల నుంచి కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరలో జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాలోని ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారానికి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని డిఆర్వో కోరారు.

## డ్రోన్ సరఫరా అంకుర సంస్థను స్థాపించిన ఏఎన్‌యు పూర్వ విద్యార్థి

**- అభినందించిన వీసి - వర్సిటీ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ అవకాశం కల్పించాలని సూచన**

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జనవరి6, ప్రభాతవార్త: వర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థి కె.సాయికృష్ణ అనిరుప్ డ్రోన్ అసెంబ్లింగ్ చేసే అంకుర సంస్థను స్థాపించారు. సంస్థ నిర్వాహకులు సాయికృష్ణ అనిరుప్ శుక్రవారం వర్సిటీకి వచ్చి ఉన్నతాధికారులను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2020లో విశాఖవేదికగా ట్రీ -డి హబ్స్ అనే అంకుర సంస్థను ఏర్పాటుచేసి దాని నుంచి 3-డి ప్రింటింగ్, డ్రోన్ అసెంబ్లింగ్, డ్రోన్ సరఫరా చేయడం సంస్థ ముఖ్యఉద్దేశం. ఈ



అంకుర సంస్థకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇండస్ట్రియల్ పాలసీ అండ్ ప్రమోషన్ (డిఐపిపి)ద్వారా గుర్తింపు అభించడంతో పాటు ఐఎస్ఒ-9001:2015 సర్టిఫికేషన్ వచ్చింది. ఇప్పటి వరకు ఈ సంస్థ కోయంబత్తూర్‌లోని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ రీసెర్చ్, గుంటూరులోని ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ యూనివర్సిటీ, మేఘాలయ బేసిన్ డెవలప్‌మెంట్ అథారిటీ, ఖరగ్‌పూర్‌లోని ఐఐటి వంటి సంస్థలకు 50వరకు డ్రోన్‌లను ఇప్పటికే సరఫరా చేసిందన్నారు. యువకులను వ్యవసాయ రంగంపై ప్రోత్సహించేందుకు సంస్థ తోడ్పాటునందిస్తుందని వివరించారు. తన ఎదుగుదలకు ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.సిద్ధయ్య, డీన్ ఆచార్య శ్రీనివాసరెడ్డి, డా॥ యం.గోపీకృష్ణ, విభాగాధిపతి డా॥సి.హెచ్.తిరుమలరావు, ఈ సందర్భంలో అనిరుప్‌ను వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ అభినందించారు. అంకుర సంస్థ స్థాపన, దాని ఫలితం, ప్రస్తుతం ఆ సంస్థ స్టేటస్ వంటి విషయాలను వీసి అడిగి తెలుసుకున్నారు. వర్సిటీ ఉన్నతికి ఇటువంటి అంకుర సంస్థల ఏర్పాటు ఆహ్వానించదగినదన్నారు. ఇటువంటి అంకుర సంస్థలను ఏర్పాటుచేసే దిశగా విద్యార్థులు చొరవ చూపాలని వీసి ఆకాంక్షించారు. అలాగే ఇక్కడి మెకానికల్ విభాగం విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌కు అవకాశం కల్పించాలని కోరారు. ఈ సందర్భంలో రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సిద్దయ్య, టిపిఒ ఎండి తౌసిఫ్ అహ్మద్ తదితరులు అనిరుప్‌ను అభినందించారు.

## మహిళలకు కౌశల్య అభివృద్ధి

గుంటూరు విద్య, జనవరి 6, ప్రభాతవార్త : మహిళా పారిశ్రామికవేత్తలకు వారి వ్యాపార కార్యకలాపాలు ప్రారంభించేందుకు అనువుగా వారికి ఆర్థిక,కౌశల్యాభివృద్ధిని బ్రిటానియా మై స్టార్టప్ క్యాంపై ద్వారా అందిస్తుందని సంస్థ ప్రతినిధి తెలిపారు.ఎన్ఎస్‌డిసి సహకారంతో సీజన్ 2 క్యాంపెయిన్ 10వేల గృహిణులకు కమ్యూనికేషన్ కౌశల్యాలు,ఆర్థిక సాక్షరతను సమాచార,కమ్యూనికేషన్ సాంకేతికత ద్వారా అందించి,సహకారాన్ని అందించిందని పేర్కొన్నారు.అందులో వ్యాపారం పట్ల ఆసక్తి పెంపొందించే,వ్యాపారాన్ని నిర్వహించే,దాని ప్రగతిని ఉత్తేజించే "ఎలా" అనే పాఠ్యాంశం కూడా ఉంటుందని దీనిలో పాల్గొనే ప్రతిఒక్కరికి ప్రమాణపత్రాన్ని అందిస్తారని తెలిపారు.

## శ్రీశ్రీ కళావేదిక జిల్లా ఉపాధ్యక్షుడిగా బుర్రి కుమార్‌రాజు

**గుంటూరు కల్చరల్, జనవరి 6, ప్రభాతవార్త :** ఐ.ఎస్.ఓ గుర్తింపు పొందిన అంతర్జాతీయ తెలుగు సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ శ్రీశ్రీ కళావేదిక గుంటూరు జిల్లా ఉపాధ్యక్షుడిగా గుంటూరు కు చెందిన బుర్రి కుమార్‌రాజు ఎంపికయ్యారు.ఈ మేరకు నియామకం ఉత్తర్వులు శుక్రవారం అందుకున్న బుర్రి కుమార్‌రాజు మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి గుంటూరు జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించడం పట్ల ఎంతో సంతోషంగా ఉందన్నారు.తెలుగు సాహిత్య అభివృద్ధికి వెలుగుల పరిమళాలను వెదజల్లుతూ సుమారు 114కు పైగా జాతీయ కవి సమ్మేళనాలను నిర్వహించి అంతర్జాతీయ సాహిత్య సంస్థ శ్రీశ్రీ కళావేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ కత్తిమండ ప్రతాప్,జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి,జాతీయ కార్యదర్శి ఈశ్వరీ భూషణం,రాష్ట్ర అధ్యక్షుడు గుత్తా హరి సర్వోత్తమ నాయుడు లకు ధన్యవాదాలు తెలిపారు.కవి బుర్రి కుమార్ రాజును గుంటూరు జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు సోమేపల్లి వెంకటసుబ్బయ్య,ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం.సుభాని,నానా,బొమ్ము ఉమామహేశ్వరరెడ్డి,డాక్టర్ చిలకా అనిత,తదితర సాహితీమిత్రులు అభినందనలు తెలిపారు.

## ఫిజిక్స్‌లో వెంకట శేఖర్‌కు డాక్టరేట్ ప్రదానం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జనవరి6, ప్రభాతవార్త:** వర్సిటీలోని ఫిజిక్స్ విభాగంలో ప్రొఫెసర్ బి.నాగరాజు పరిశోధన పర్యవేక్షణలో పీహెచ్‌డి థీసిస్‌ను సమర్పించినందుకు వెంకట శేఖర్ అయ్యగారునకు డాక్టరేట్ డిగ్రీని ప్రదానం చేసినట్లు రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.కిరణ్మయి తెలిపారు. వెంకట శేఖర్ "స్పెక్ట్రోస్కోపిక్, డైఎలెక్ట్రిక్ పాజిట్రాన్స్ స్పెక్ట్రోస్కోపి అండ్ నాన్ లీనియర్ ప్రాపర్టీస్" అనే అంశంపై పరిశోధన చేశారు. ఈ సందర్భంగా వెంకట శేఖర్‌ను ఫిజిక్స్ విభాగం అధ్యాపకులు, పలువురు పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

# ఇంద్రకీలాద్రిలో మార్గశిర ఆరుద్ర పౌర్ణమి సందర్భంగా మహాన్యాస పూజలు



**ఇంద్రకీలాద్రి, జనవరి 6, ప్రభాతవార్త:** అమ్మలగన్న అమ్మ బెజవాడ దుర్గమ్మ, ఇంద్రకీలాద్రిపై శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో శ్రీ శివ కామ సుందరీ అవతారంలో మరియొక రూపుతో నటరాజస్వామి ఆలయంలో కొలువైయున్నది. శుక్రవారం ఆలయ వైదిక కమిటీ అర్చక స్వాములు శ్రీ శివకామ సుందరీ సమేత నటరాజ స్వామి వార్లకు మంగళస్నానములు ఆచరింపచేసి, వధూవరులుగా అలంకరింప చేసి కళ్యాణోత్సవం నిర్వహించే క్రమంలో ఉదయం 8 నుండి 11 గంటల వరకు మూలమంత్ర హవనములు, బలిహరణ, ఔపోసన, మండప పూజలు, సాయంత్రం 4.30 నుండి 6.30 గంటల వరకు మూలమంత్ర హవనములు, బలిహరణ, ఔపోసన, మండప పూజలు, రాత్రి 8 గంటల నుండి స్వామి అమ్మవార్ల దివ్య లీలా కళ్యాణోత్సవము అనంతరం 10 నుండి 11 గంటల వరకు స్వామి అమ్మవార్లకు అభిషేకము, అన్నాభిషేకము, మార్గశిర ఆరుద్ర పౌర్ణమి సందర్భంగా శుక్రవారం ఉదయం నుండి లింగోద్భవ కాలము వరకు శ్రీ మల్లేశ్వర స్వామి వారికి అభిషేకములు, లింగోద్భవ కాలములో రాత్రి 7.30 నుండి మహాన్యాసం, అనంతరం స్వామి వారికి అభిషేకము, అర్చన, నివేదన, హారతులు నిర్వహించారు.

- నిత్యాన్నదాన విరాళాలు :ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో నిత్యము నిర్వహించే నిత్య అన్నదాన పథకమునకు విజయవాడ, పటమటకు చెందిన వంగర శివనాగేశ్వరరావు మరియు కుటుంబ సభ్యులు రూ.1,01,116/-లు విరాళముగా ఆలయ అధికారులకు అందచేశారు. దాతల కుటుంబము అమ్మవారి దర్శనానంతరం వేదపండితులు ఆశీర్వచనం అందచేసి, దాతలకు అమ్మవారి ప్రసాదము, శేషవస్త్రము అందచేశారు.
- ఆలయంలో నిత్య ఆర్జిత సేవలు : ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కుంకుమ పూజ, శ్రీచక్ర నవావరణార్చన, రాహుకేతు పూజలు, సహస్ర దీపాలంకరణ తదితర పూజాధికాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అత్యధిక సంఖ్యలో భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.

# ప్రాణాంతకంగా మారిన క్వారీ గుంతలు

## ఆరుగొలను, కొత్తూరుల్లో యధేచ్ఛగా అక్రమ తవ్వకాలు

## ప్రాణాలు పోతున్నా పట్టించుకోని యంత్రాంగం

**తాడేపల్లిగూడెం,జనవరి06,ప్రభాతవార్త:** పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం ఆరుగొలను, కొత్తూరు గ్రామాల పరిధిలోని క్వారీ గోతులు ప్రాణాంతకంగా మారాయి. గత కొంత కాలం క్రితం ఆరుగొలను గ్రామంలో ఒక క్వారీ అందులు జారిపడి నీటిలో మునిగి లారీ డ్రైవర్ చనిపోగా, ఆ ఘటన ఇంకా మరువక ముందే రెండు రోజులు క్రితం కొత్తూరు గ్రామంలో ఒక క్వారీ చెరువులో ఇద్దరు చిన్నారులు జారిపడి ప్రాణాలు కోల్పోయారు. ఇలా వరుస ప్రమాదకర సంఘటనలు జరుగుతున్నా ఆరుగొలను, కొత్తూరు గ్రామాలలో క్వారీ అక్రమ తవ్వకాలు యధేచ్ఛగా జరుగుతూనే ఉన్నాయి. ఆరుగొలను లో రెండు,మూడు క్వారీలకు తప్ప మిగిలిన వాటికి ఎలాంటి అనుమతులు లేవు. అయినా అనేకచోట్ల జె.సి.బి.లు, ప్రొక్లెయినర్లు పెట్టి రాత్రి,పగలు తేడా లేకుండా ఎర్ర కంకర తవ్వి ట్రిప్పర్లలోకి ఎత్తి పోస్తూనే ఉంటారు. ఇక్కడ నుంచి నిత్యం వందలాది ట్రిప్పర్లు జిల్లాలోని వివిధ ప్రాంతాలకు వెళుతుంటాయి. ఇలా ఇక్కడ అక్రమార్కులు ఎర్ర కంకరను అక్రమంగా తవ్వుతూ ధనార్జనకు పాల్పడుతూ ఎర్ర బంగారాన్ని దోచుకుంటున్నారు. అధికారులకు అంతా తెలిసినా చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముడుపులు రుచి మరిగిన యంత్రాంగం కళ్లకు గంతలు కట్టుకున్నట్లుగా వ్యవహరిస్తుండడంతో ఈ గ్రామాల్లో అక్రమ తవ్వకాలు యధేచ్ఛగా జరిగిపోతున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కొన్ని పదుల అడుగుల లోతు తవ్వి ఎర్ర కంకరను తరలించడమే కాకుండా లోతైన ఆ ప్రమాదకరపు గోతులలో నీరు పెట్టి చేపలు, రొయ్యలు పెంచుతూ ఆక్వా సాగు చేస్తున్నారు. అక్రమంగా క్వారీ తవ్వకాలు చేయడమే కాకుండా అలా తవ్వి వదిలేసిన లోతైన క్వారీ గోతుల్లో అక్రమంగా ఆక్వా సాగు యధేచ్ఛగా సాగిపోతోంది. ఇంత జరుగుతున్నా ఎవరికీ పట్టదు. ఒకో క్వారీ కొన్ని పదులు అడుగులు లోతు తవ్వేసి వదిలివేయడంతో అవి ప్రాణాంతకాలుగా మారుతున్నాయి. గత కొద్ది రోజులు క్రితం ఆరుగొలను లో ఒక క్వారీలో ఎర్ర కంకరను జె.సి.బి. తో తవ్వి ట్రిప్లర్లులో నింపుతుండగా దాని ప్రక్కనే నీటితో ఉన్న క్వారీ గోతిలో నీరు ఈ రెండు క్వారీలకు మధ్యలో గోడ మాదిరిగా ఉన్న క్వారీ గట్టు అండలుగా జారి పడిపోవడంతో పక్క దానిలోని నీరు తవ్వకం జరుగుతున్న దానిలోకి ప్రవేశించి జె.సి.బి., ట్రిప్పర్లు నీట మునిగిపోయాయి. ఈ ప్రమాదంలో ఒక లారీ డ్రైవరు ప్రాణాలు కోల్పోయారు. ఇది మరువక ముందే రెండు రోజులు క్రితం కొత్తూరు లో ఒక క్వారీ చెరువులో ఇద్దరు పిల్లలు జారి పడి ప్రాణాలు కోల్పోయారు. ఇది కూడా కొన్ని పదులు అడుగులు లోతు ఎర్ర కంకర తవ్వేసి ఆ గొయ్యిలో నీరు నింపి చెరువు మాదిరి చేపల పెంపకం సాగిస్తున్నారు.ఈ చెరువులో జారిపడి ఇద్దరు పిల్లలు చనిపోయి మూడు రోజులవుతున్నా ఇంతవరకు ఎవరి మీదా ఎలాంటి చర్యలు లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. మైనింగ్, రెవెన్యూ, పోలీస్, పంచాయతీ అధికారులు ఎలాంటి కాసులకు కక్కుర్తి పడకుండా పకడ్బందీగా పటిష్టమైన చర్యలు తీసుకోకపోతే ఇంకా ఎన్ని ప్రాణాలు క్వారీ గోతులకు బలి కావలసి వస్తుందోనని ఈ ప్రాంత ప్రజల్లో భయాందోళన వ్యక్తమవుతోంది.



# కొండ్రుప్రోలులో ప్రేమోన్మాది ఘాతుకం

## యువతిపై పాశవికంగా కత్తితో దాడి

## అడ్డుకోబోయిన తల్లి, చెల్లి పైనా దాడి

**తాడేపల్లిగూడెం, జనవరి06, ప్రభాతవార్త:** పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లి గూడెం మండలం కొండ్రుప్రోలు గ్రామంలో ఒక ప్రేమోన్మాది ఘాతుకానికి పాల్పడ్డాడు. యువతిపై కత్తితో పాశవికంగా దాడి చేసాడు. అడ్డు వచ్చిన ఆ యువతి తల్లి, చెల్లి పై కూడా దాడికి తెగబడ్డాడు. ఈ ఘటనలో ముగ్గురికి గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన ఆ యువతిని, తల్లిని, చెల్లిని మెరుగైన చికిత్స కోసం ఏలూరు ప్రభుత్వాసుపత్రి తరలించారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కొండ్రుప్రోలు గ్రామానికి చెందిన బుడిగిన మాణిక్యం అనే యువతిని గత రెండు నెలలుగా అదే గ్రామానికి చెందిన రాజులపాటి కళ్యాణ్ ప్రేమిస్తున్నానంటూ వెనుకబడి అల్లరి చేస్తున్నాడు. విషయం తెలుసుకుని పెద్దలు ఆ యువకుడ్ని వారించారు. యువతి తండ్రి కూడా హెచ్చరించారు. అయినా ఆ యువకుడి తీరు మారలేదు. అంతే కాకుండా యువతి తండ్రికి చెందిన పశువులు మేతకు రెండుసార్లు నిప్పు కూడా పెట్టాడని గ్రామస్తులు చెబుతున్నారు. గురువారం అర్ధరాత్రి దాటాక ఆ యువతి ఇంటికి వెళ్లి కళ్యాణ్ కత్తితో పాశవికంగా దాడి చేసాడు. ఈ దాడిలో ఆ యువతి దవడ ఎముక చీరుకుపోయింది. అడ్డు పడిన యువతి తల్లి భాగ్యలక్ష్మి, చెల్లెలు వెంకటలక్ష్మి మీద కూడా కత్తితో దాడికి తెగబడ్డాడు. ఈ దాడిలో వారి మెడ, చాతి, చేతులు మీద గాయాలయ్యాయి. రక్తం మడుగులో పడి ఉన్న ఈ ముగ్గురిని స్థానికులు హుటాహుటిన తాడేపల్లిగూడెం ప్రభుత్వాసుపత్రికి తీసుకురాగా ఇక్కడ చికిత్స అందించి మరింత మెరుగైన చికిత్స కోసం ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ బాధితులను పరామర్శించారు. ప్రభుత్వం అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. దాడికి పాల్పడిన యువకుడిని కఠినంగా శిక్షించడం జరుగుతుందన్నారు. యువకుడు అరెస్టు : జిల్లా ఎస్పీ రవిప్రకాష్ యువతిపై కత్తితో దాడికి పాల్పడిన ప్రేమోన్మాది రాజులపాటి కళ్యాణ్ ను పోలీసులు అరెస్టు చేసారు. ఈ విషయాన్ని శుక్రవారం రాత్రి తాడేపల్లిగూడెం రూరల్ పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్.పి రవిప్రకాష్ మీడియాకు వెల్లడించారు.
ఈయనతో పాటు రూరల్ సిఐ మూర్తి, ఎస్ఐ శ్రీనివాసరావు ఉన్నారు. అరెస్టు చేసిన యువకుడికి ముసుగు దరించి మీడియా ముందు హాజరు పరిచారు. ఘటన జరిగిన కొద్ది గంటల్లోనే యువకుడ్ని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు.

## 8నుండి శ్రీత్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాలు

**గుంటూరు కల్చరల్, జనవరి 6, ప్రభాతవార్త :** స్థానిక లక్ష్మీపురంలోని శ్రీ త్యాగరాజ సాంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో జనవరి 8నుంచి 12వ తేది వరకు 176వ సద్గురు శ్రీ త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాలు నిర్వహించనున్నట్లు సంస్థ సహాకార్యదర్శులు ఎస్.గిరిజాశంకర్,వి.కృష్ణకిషోర్ ప్రాంగణంలో జరిగిన ఒక సమావేశంలో తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ 8వ తేది ఉదయం 9గంటలకు ప్రారంభసభ,సాయంత్రం 6గంటల నుండి ప్రధాన కచేరీల్లో మొదటిగా ఢి.రవికాంత్,హైదరాబాద్ వారిచే గాత్రకచేరి,సోమవారం సాయంత్రం సంగీత కళానిధి పద మ్మశ్రీ ఏ.కన్యాకుమారి, చెన్నైవారిచే వయోలిన్ కచేరి,మంగళవారం విద్యా కళ్యాణరామన్ చెన్నై గాత్రకచేరి,బుధవారం మల్లాది సూరిబాబు ,విజయవాడ వారిచే గాత్రకచేరి,గురువారం చివరిరోజు ఉదయం శ్రీ త్యాగరాజ స్వామికి అభిషేకార్చనలు,పంచరత్న సేవ విశేషంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సాయంత్రం హరికథా భారతి,హరికథ చూడామణి నేమాని నాగలక్ష్మి చే శ్రీ త్యాగరాజ చరితం కథాగానం,ఆంజనేయ ఉత్సవంతో కార్యక్రమాలు ముగుస్తాయన్నారు. ప్రతిరోజు ఉదయం 9నుండి మధ్యాహ్నం 1గంట వరకు స్థానిక,ఔత్సాహిక కళాకారుల కచేరీలు జరుగుతాయన్నారు.కార్యక్రమాల్లో కళాకారులు, సంగీతాభిమానులు,ప్రతిఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు.సమావేశంలో ఉపాధ్యక్షులు వి.సూర్యనారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మిక్స్‌డ్ ఆక్యుపెన్సీ కాలేజీల విద్యార్థులు 7, 8 తేదీల్లో పరీక్ష ఫీజు చెల్లించవచ్చు

### ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిట్టల్

**హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని మిక్స్‌డ్ అక్యుపెన్సీలో కొన సాగుతున్న ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో చదువుతున్న ఇంటర్ విద్యార్థులు అపరాధ రుసుం రూ. 100తో వార్షిక పరీక్ష ఫీజును ఈ నెల 7, 8 తేదిల్లో చెల్లించడానికి ఇంటర్ బోర్డు అవకాశం కల్పించింది. విద్యార్థులు ఫీజును కాలేజీల్లో 7, 8 తేదిల్లో చెల్లించాలని.. కాలేజీ యాజ మాన్యాలు విద్యార్థుల ఫీజులను ఇంటర్ బోర్డుకు ఈ నెల 8వ తేదిలోపు చెల్లించాలని ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ అవకాశం కేవలం మిక్స్‌డ్ అక్యుపెన్సీ కాలేజీలకు మాత్రమే వర్తిస్తుందని ఇతర కాలేజీలకు కాదని స్పష్టం చేశారు. మిక్స్‌డ్ అక్యుపెన్సీలో కొనసాగుతున్న ప్రైవేటు జూనియర్ కాలేజీలకు ప్రభుత్వం హోం శాఖ ప్రత్యేక అనుమతులను ఇస్తూ గత నెల డిసెంబర్ 23న జీవోం ఎంఎస్ నంబర్ 72ను జారీ చేసిన నేపథ్యంలో రాష్ట్రంలో ఉన్న సుమారు 446 ప్రైవేటు జూనియర్ కాలేజీలకు ఈ ఏడాది 2022-23 విద్యా సంవత్సరంతోపాటు.. వచ్చే ఏడాది 2023-24 విద్యా సంవత్సరంలో కూడా ఫైర్ ఎన్‌వోసీ లేకుండానే ఇంటర్ బోర్డు అనుమతులు ఇచ్చేలా ఉత్తర్వులో పేర్కొంది. ఈ నేపథ్యంలో ఇంటర్ బోర్డు 446 ప్రైవేటు జూనియర్ కాలేజీలకు ఈ ఏడాది అనుబంధ గుర్తింపును ఇచ్చింది. అయితే ఇప్పటికే ఇంటర్ వార్షిక పరీక్ష ఫీజు గడువు ముగిసిన నేపథ్యంలో ఆయా కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులకు ఇబ్బందులు కలగ కూడదనే ఉద్దేశంతో కేవలం రూ. 100 అపరాధ రుసుంతో వార్షిక పరీక్ష ఫీజు చెల్లించడానికి ఈ నెల 7, 8 తేదిల్లో అవకాశం కల్పిస్తూ ఇంటర్ బోర్డు నిర్ణయం తీసుకుంది. దీంతో రాష్ట్రంలోని 446 ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో చదివే సుమారు 80 వేల నుంచి 90 వేల మంది విద్యార్థులకు లబ్ధి చేకూరే అవకాశం ఉంది.

## మైనార్టీ సబ్సిడీ రుణాలకు దరఖాస్తు గడువు పెంపు

**హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త :** తెలంగాణలో సబ్సిడీ రుణాలకు గాను దరఖాస్తు స్వీకరణ గడువును పొడిగిస్తూ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ నిర్ణయించింది. సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకునే గడువు 5వ తేదీ కాగా, మరింత ఎక్కువ మందికి అవకాశాలు కల్పించే ఉద్దేశ్యంతో పొడిగించింది. ఈ గడువు తేదీని ఈ నెల 9వ తేదీ వరకూ పొడిగిస్తున్నట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. 2022-23 సంవత్సరానికి మైనార్టీ కార్పొరేషన్ ద్వారా ఎకనామిక్ సపోర్ట్ స్కీమ్ కింద అర్హులైన మైనార్టీలకు సబ్సిడీ రుణాలు అందచేయనుంది. ఇందులో భాగంగా లక్ష రూపాయల యూనిట్‌కు 80 శాతం, 2 లక్షల రూపాయల యూనిట్‌కు 70 శాతం సబ్సిడీతో రునాలను మంజూరు చేస్తున్నట్లు వెల్లడించింది.

# నాగచైతన్య 'కస్టడీ' చివరి షెడ్యూల్

అక్కినేని నాగచైతన్య, వెంకట్ ప్రభు క్రేజీ కాంబినేషన్‌లో రూపొందుతున్న ప్రతిష్టాత్మక తెలుగు, తమిళ ద్విభాషా చిత్రం 'కస్టడీ'.. షూటింగ్ జరుపుకుంటోంది. ఇప్పటికే సినిమా షూటింగ్ చివరి దశలో ఉంది.. కాగా యూనిట్ శుక్రవారం చివరి షెడ్యూల్ షూట్‌ను ప్రారంభించింది. దీంతో



మొత్తం ప్రొడక్షన్ ఫార్మాలిటీస్ పూర్తవుతాయి.. ప్రధాన నటీన టులందరూ పాల్గొంటున్న ప్రస్తుత షూటింగ్ షెడ్యూల్‌లో కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. నాగచైతన్య ఫరోషియస్ అవతార్‌లో కన్పించిన కస్టడీ గ్లింప్స్ న్యూ ఇయర్ కానుకగా విడుదలైంది.. ఈ టీజర్‌లో టెక్నికల్ బ్రిలియన్స్ అందరినీ ఆశ్చర్యపరిచింది.. టీజర్‌లో నాగచైతన్య విలన్‌లపై పంచ్‌లు, కిక్‌లు ఇస్తూ యాక్షన్‌లోకి దిగటం ఆకట్టుకుంది.. ఈచిత్రంలో కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది.. అరవింద స్వామి విలన్‌పాత్రలో నటిస్తున్నారు. ప్రియమణి పవర్‌ఫుల్ పాత్రలో కన్పించనున్నారు. సంపత్ రాజ్, శరత్‌కుమార్, ప్రేమ్‌జీ, వెన్నెల కిశోర్,ప్రేమి విశ్వనాద్ తదితరలు నటిస్తున్నారు. నాగచైతన్య కెరేర్‌లో అత్యంత ఖరీదైన చిత్రాల్లో 'కస్టడీ' ఒకటి.. శ్రీనివాసా సిల్వర్‌స్క్రీన్ పతాకంపై శ్రీనివాస చిట్టూరి ఈచిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈచిత్రానికి సంబంధించిన తారాగణం , అద్భుతమైన సాంకేతిక బృందం ప్రస్తుతం చిత్రీకరణలో బిజీగా ఉంది.. ఈ చిత్రాన్ని పవన్ కుమార్ సమర్పిస్తున్నారు. అబ్బూరి రవి డైలాగులు అందిస్తున్నారు. ఈఏడాది మే 12న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# త్వరలో యంగ్‌హీరో పెళ్లికి రెడీ!



టాలీవుడ్ యంగ్, ఎనర్జిటిక్ హీరో శర్వానంద్ నటుడిగా విభిన్న సినిమాలతో ప్రేక్షకులకు చేరువైన సంగతి తెలిసిందే. ఇటీవల 'ఒకే ఒక జీవితం' మూవీతో ప్రేక్షకాభిమానుల ముందు కు వచ్చి పెద్ద సక్సెస్ అందుకున్నారు. తాజాగా 'ఆహా'లో బాలకృష్ణ హోస్ట్ చేస్తున్న అన్‌స్టాపబుల్ సీజన్2కి గెస్ట్‌గా విచ్చేసి అలరించారుకూడ.. కాగా ఈ యువ హీరో త్వరలో పెళ్లిచేసుకోవటానికి రెడీ అయినట్టు టాలీవుడ్ లో బజ్ విన్పిస్తోంది.. ఈనెల 26న ఆయన వివాహ నిశ్చితార్థం జరగనుందని తెలిసింది. రానున్న వేసవిలో ఆయన పెళ్లివైభవంగా జరగనుందని అంటున్నారు. ప్రస్తుతం ఈవిషయంలో టాలీవుడ్‌లోనూ, మీడియా మాధ్యమాల్లో విన్పిస్తోంది.. అయితే అధికారిక ప్రకటన రావల్సి ఉంది. అప్పటి వరకు వెయిట్ చేయాల్సిందే మరి.

# అజిత్ సినిమాలో విలన్‌గా..?!



కోలీవుడ్ స్టార్ హీరో అజిత్‌కుమార్ హీరోగా నటించిన తాజా చిత్రం 'తునీవు'. ఈ సంక్రాంతి కానుకగా రిలీజ్ కాబోతోంది. భారీ హైప్ మధ్య వస్తున్న ఈ సినిమా తర్వాత అజిత్ నెక్ట్స్ సినిమా దర్శకుడు విగ్నేష్‌తో స్టార్ట్‌చేయ నున్నారు.. మరి ఈచిత్రంపై కూడ సాలిడ్ హైప్ నెలకొంది.. ఈ చిత్రంపై తాజా ఇంట్రెస్టింగ్ టాక్ ఒకటివిన్పి స్తోంది. ఈచిత్రంలో ప్రముఖ వెర్సటైల్ నటుడు అరవింద్ స్వామి విలన్‌గా నటించనున్న ట్టుగా తెలుస్తోంది. దీనిపై అధికారిక క్లారిటీ రావాల్సి ఉంది.. అనిరుధ్ సంగీతం అందిస్తున్న ఈచిత్రాన్ని లైకా ప్రొడ క్షన్స్ నిర్మాణం వహి స్తోంది.. చిత్రీకరణ త్వరలో ప్రారంభం కానుంది.

# అందరితోనూ ఆత్మీయానురాగం..

## నేడు బిఎ రాజు 63వ జయంతి సందర్భంగా..



బిఎ రాజు.. సూపర్‌స్టార్ కృష్ణ వద్ద పబ్లిసిటీ వ్యవహారాలను చూసే పిఆర్వోగా సినీ కెరీర్‌ను ఆరంభించిన ఆయన ఆ తర్వాత కృష్ణగారిప్రోత్సాహంతో సినీపాత్రికేయుడిగా రాణించారు. దిన, సినీ వారపత్రికల్లో వివిధ హోదాల్లో పనిచేసి పిమ్మట ఆయన సతీమణి బి.జయ సహచర్యంతో 1994లో సినిమా వారపత్రికను స్థాపించారు. తెలుగు సినీవార పత్రికల్లో సంచలనం సృష్టించారాయన.. ఆయన మరణం వరకు ఒక్క సంచిక మిస్ కాకుండా 27 ఏళ్లపాటు పత్రికను దిగ్విజయంగా నిర్వహించారు. అంతేకాకుండా అగ్రదర్శకులకు, హీరోలకు, హీరోయిన్లకు గైడ్‌లైన్స్ ఇస్తూ వారి సినీ కెరీర్‌కు ఒకింత మార్గదర్శకుడిగా నిలిచారు. సుమారు 1500 చిత్రాలకు పైగా పబ్లిసిటీ ఇన్‌చార్జిగా పనిచేశారు.. ఇండస్ట్రీలో ప్రతి ఒక్కరితో ఆత్మీయ అనుబంధం ఏర్పరచుకున్న అజాత శత్రువు ఆయన.. తెలుగు సినీరంగం హైదరాబాద్‌కు బదిలీ కావటంతో 2001లో ఆయన సినిమా పత్రిక కార్యాలయాన్ని కూడ హైదరాబాద్‌కు షిఫ్ట్ చేశారు. అంతేకాకుండా ఆయన నిర్మాతగా ఆయన భార్య బి. జయ దర్శకురాలిగా ప్రేమలో పావని కల్యాణ్ అనే చిత్రంతో నిర్మాణరంగంలోకి అడుగుపెట్టారు. ప్రేమికులు, గుండమ్మగారి మనవడు, సవాల్, లవ్లీ, వైశాఖం వంటి విజయవంతమైన చిత్రాలను తెలుగు ప్రేక్షకులకు అందించారు. సూపర్‌స్టార్ కృష్ణ, యంగ్ సూపర్‌స్టార్ మహేష్‌బాబులతో మంచి అనుబంధం ఉండేది.. ఫిలిం క్రిటిక్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా కూడ పనిచేశారు. సినీపాత్రికేయులకు ఏ కష్టం వచ్చినా నేనున్నానని ఆర్థిక, హార్థిక భరోసా ఇచ్చేవారు. 24 గంటలూ సినిమా గురించి ఆలోచించే బిఎ రాజు ఏ లోకాన ఉన్నా ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన 63వ జయంతి తరుణంలో ఆయన నివాళులర్పిస్తూ ఈ ప్రత్యేక వ్యాసమిది..

# రూ.100 కోట్ల క్లబ్‌లోకి ..



మాస్‌మహారాజా రవితేజ హీరోగా నటించిన తాజా భారీహిట్ చిత్రం 'ధమాకా'.. దర్శకుడు త్రినాధ రావు నక్కిన తెరకెక్కించారు. ఈచిత్రం లో యంగ్ హీరోయిన్ శ్రీలీల హీరోయిన్‌గా నటించింది. క్రిస్మస్ కానుకగా విడుదలైన ఈచిత్రం ఇపుడు సంక్రాంతి పండక్కి విజయవంతంగా దూసుకెళ్తోంది.. ఈ రెండు వారాలు కూడ పెద్దసినిమాలు లేకపోవటంతో ధమాకా చిత్రం మానియాకు ఎదురులేకుండా పోయింది.. దీంతో ఈచిత్రం కలెక్షన్లు కూడ రవితేజ కెరీర్‌లో రికార్డు మొత్తంలో నమోదు అవుతున్నాయి.. తాజాగా అయితే ఈచిత్రం రూ.100 కోట్ల క్లబ్‌లోకి చేరింది. దీంతో యూని ట్ ఆనందం వ్యక్తం చేస్తోంది. ఈ సక్సెస్‌తో రవితేజ తన బాక్సాఫీపు స్టామినా ఏంటోమళ్లీ నిరూపించుకున్న ట్టయింది.. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాణం వహించారు. బీమ్స్ సిసిరోలియో సంగీతం అందించారు

# అలాంటి విస్ఫోటనే 'వీరసింహారెడ్డి'

గ్రహాలన్నీ ఆకాశంలో కలిసినపుడు ఓ విస్ఫోటన అంటామని అలాంటి విస్ఫోటనే ఈ 'వీరసింహారెడ్డి' చిత్రమని ఈనాటి నుంచే సంక్రాంతి పండుగ మొదలు అని 'వీరసింహారెడ్డి' ప్రీరిలీజ్ ఈవెంట్‌లో నటసింహ నందమూరి బాలకృష్ణ అన్నారు. ప్రముఖ నటుడు నందమూరి బాలకృష్ణ అన్నారు 'నటసింహ' బాలకృష్ణ హీరోగా గోపీచంద్ మలినేని దర్శకత్వంలో తెరకెక్కిన తాజా చిత్రం 'వీరసింహారెడ్డి'.. కన్నడ నటుడు దునియా విజయ్ విలన్ పాత్రలో నటిస్తున్నారు. ఈచిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్‌పై ప్రముఖ నిర్మాతలు నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ ప్రతిష్టాత్మకంగా భారీగానిర్మిస్తున్నారు. ఈచిత్రంలో బాలయ్య సరసన శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. జనవరి 12న ఈచిత్రం సంక్రాంతి కానుకగా ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులముందుకు రాబోతోంది. ఈ సందర్భంగా శుక్రవారం రాత్రి ఒంగోలులో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బాలకృష్ణ




## ఈనాటి నుంచే సంక్రాంతి పండుగ మొదలు -ప్రీరిలీజ్ ఈవెంట్‌లో నందమూరి బాలకృష్ణ

మాట్లాడుతూ, నాకు ధన్యమైన జన్మనిచ్చి నన్ను మీ అందరి గుండెల్లో ఆ మహానుభావుడి స్వరూపంగా నిలిపినందుకు , దైవాంశ సంభూతుడు, విశ్వానికే నటవిశ్వరూపం ఎలా ఉంటుందో చూపించిన మహానుభావుడు నా తండ్రి, నా గురువు, నా దైవం ఆ కారణజన్ముడైన ఎన్టీఆర్‌కు శతజయంతి అభినందనలు తెలియజేస్తున్నాను. దేశంలోనే కాదు ప్రపంచంలోనే ఎటుచూసినా, ఎటు వెతికినా అలాంటి నటధీరుడు, నటనలోప్రయోగాలు చేసిన నటనాచారుడు, ఇక్కడ ఎక్కడా లేడు అనేది నేనే కాదు ఏ నటుడైనా ఒప్పుకోక తప్పదు అన్నారు. ఆయన నటిస్తుంటే పౌరాణి కాలు ప్రాణం పోసుకున్నాయని, జానపదాలు జావళీలు పాడాయని, సాంఘికాలు సామజవరగమనాలు. .అయ్యాయని అన్నారు. కళామతల్లి కళకళలాడింది కనులపండువ చేసుకుందని గలగలా నవ్విందన్నారు. ఇవాళ ఈ చిత్రం ప్రీరిలీజ్‌కు, ఆంధ్ర, తెలంగాణలతోపాటు విదేశాల నుంచి విచ్చేసిన అభిమానులకు ,ప్రేక్షక దేవుళ్లకు, కళాభిమానులకు, కళాపోషకులకు నా హృదయ పూర్వక కళాభివందనాలు తెలియజేస్తున్నానని అన్నారు. మా కుటుంబ సభ్యుడు ఒంగోలియన్ బి.గోపాల్‌గారికి ధన్యవా దాలు అన్నారు. లక్షల కోట్లాది మంది అభిమానులను పొందటం ఎన్నో జన్మల బంధం అన్నారు. అభిమానం అనేది డబ్బుతో కొనేది కాదు, ప్రలోభాలకు లొంగేది కాదన్నారు. సింహం అడవిలో వేటాడుతుంది.. కానీ మానవారణ్యంలో కల్మషం, కుతంత్రాలను వేటాడే సింహరాజుని, సింహాన్ని నేనే అన్నారు. అభిమానులకు, ప్రేక్షకదేవుళ్ల అంతులేని అభిమానానికి అంతులేని అభిమానానికి మీకు అందరినీ అందని ఈ ప్రేమాభిమానాలకు నేను అపూర్వంగా అనురాగంగా పరిచే మనసు మీ బాలకృష్ణది అన్నారు. ఎన్నో రకాల సినిమాలు చేశానని, ఇంకా కాక తీరలా.కసి తీరలా అన్నారు. క్రమశిక్షణ, మనిషికి విలువ ఇవ్వటం నా తండ్రిగారు నేర్పారన్నారు. ప్రేక్షకులకు ఏదో ఒక కొత్తదనం ఇవ్వాలనే తపన ఉందన్నారు. అటువంటి ప్రయోగంలో భాగంగానే అన్‌స్టాపబుల్ చేయటం జరిగిందన్నారు. 'ఏ ఒక్కడూ కత్తిపడకూడదనే నేను కత్తిపట్టాను.. అనే డైలాగ్ ఈసినిమాలో ఉందన్నారు. థియేటర్లలో సౌండ్ బాక్సులు బద్ధలవుతాయని అన్నారు. శ్రుతిహాసన్ చాలా అందంగా కనులవిందుగా మంచి పెర్ఫార్మ్‌చేసిందన్నారు. మంచి సక్సెస్‌ఫుల్ నటి అన్నారు. హనీరోజ్‌కు తెలుగులో మొదటి సినిమా అని తన పాత్రలోపరకాయ ప్రవేశం చేసిందన్నారు. ప్రముఖ దర్శకుడు బి.గో పాల్ చేతులమీదుగా ట్రైలర్‌ను విడుదల చేశారు. అనంతరం బి.గోపాల్ మాట్లాడుతూ,ఒంగోలు అంటే నాకు ఎంతో ఇష్టం.. నేనిక్కడే చదివాను, ఈ వీధిలోనే తిరిగాను అన్నారు. మాది ఒంగోలు దగ్గర ఎం నిడమానూరు. దిగ్రేట్ ఎన్టీరామారావుగారి సినిమాలే చూసేవాళ్ల మని అన్నారు. నేల టిక్కెట్లు కొనుక్కుని 35పైసలు ఉండేదన్నారు .తాను ఎన్టీఆర్‌గారి వీరాభిమానిని అని చెప్పారు. ఎన్టీఆర్ సినిమా అడివిరాముడు సినిమాకు అసిస్టెంట్ డైరెక్టర్‌గా చేరానని గుర్తుచేసుకున్నారు. ఎన్టీఆర్ అంటే త్రిమూర్తులు అని తనకు బ్రహ్మ,విష్ణు, మహేశ్వ రుడు అన్నీ ఎన్టీఆరే అన్నారు. బాలయ్యబాబు ఒక అద్భుతమైన నటుడు అని సింహా, లెజండ్, అఖండ, నారీనారీ నడుమ మురారి, ముద్దుల మామయ్య, వంటి అద్భుతచిత్రాలు చేశారన్నారు. నాకు లారీడ్రైవర్, రౌడీఇన్‌స్పెక్టర్, సమరసింహారెడ్డి, నరసింహనాయుడు నాలుగుసినిమాలు చేసిపెట్టారన్నారు. అన్నీ సూపర్‌హిట్ సినిమాలనే అన్నారు. సంక్రాంతి పండక్కి వీరసింహారెడ్డి ఒక గొప్ప పండుగ అని అన్నారు. ప్రముఖ డైలాగ్ రైటర్ సాయిమాధవ్ బుర్రా మాట్లా డుతూ, ప్రపంచ వ్యాప్తంగా బాలయ్య అభిమానులు గర్వించేలా, కాలర్ పైకిలేపేలా అన్ని అంశాలు ఇందులో ఉంటాయన్నారు. బాలయ్య బాబు ఫ్యాన్స్ అందరూ పండుగ చేసుకునేలా ఉంటుం దన్నారు. ఇలాంటి సినిమాలో నేను ఒక భాగమని చెప్పుకోవటానికి గర్వపడుతున్నానని, గౌరవంగా ఫీలవుతున్నానని చెప్పారు. దర్శకుడు మలినేని గోపీచంద్ మాట్లాడుతూ, 1999 సంవత్సరం ఒంగోలులో సమరసింహారెడ్డి సినిమా చూడాలని బొద్దులూరివారిపాలెం నుంచి 20 మంది మిత్రులతో కలిసి ఆ సినిమా చూడటానికి వచ్చామని గుర్తుచేసుకున్నారు. నేను ఒక బాలయ్యబాబు ఫ్యాన్.. ఇవాళ బాలయ్యగారి సినిమాకు డైరెక్టు చేస్తున్నాడంటే ఈ జీవితానికి ఇంతకంటే ఏంకావాలి అన్నారు. జీవితంలో ఇలాంటి అవకాశం ఎవ్వరికీ రాదని ఒక అభిమాన హీరోను డైరెక్టు చేయటం మామూలు విషయం కాదన్నారు.నిర్మాతలు నవీన్ యెర్నేని మాట్లాడుతూ ఇండస్ట్రీకి వచ్చి 7,8 ఏళ్లు అవుతుందన్నారు. బాలయ్యగారు అవకాశం ఇచ్చిన బాలయ్యగారికి, దర్శకుడు గోపీగారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. 12న ఈచిత్రం పెద్ద బ్లాక్‌బస్టర్ అవ్వబోతోందన్నారు. నిర్మాత వై.రవిశంకర్ తదితరులు ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో శ్రుతిహాసన్ , ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ చందు, అనీల్ యెర్నేని, గాయకుడు నాగూర్‌బాబు, దునియా విజయ్, హనీరోజ్, నటుడు సప్తగిరి, రామ్‌లక్ష్మణ్, వెంకట్, సుధాకర్, అంబికా కృష్ణ, అజయ్‌ఘోష్, సప్తగిరి, దునియా విజయ్, చంద్రిక రవి, పీఆర్వోలు వంశీ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# 'సినిమా హాలంటే నాకు దేవాలయం'

## న్యూయార్క్ క్రిటిక్స్ అవార్డుల సభలో రాజమౌళి ఇంట్రెస్టింగ్ కామెంట్స్!



దర్శకదిగ్గజం ఎస్ఎస్ రాజమౌళి రూపొందించిన ప్రతిష్టాత్మక భారీ పాన్ఇండియా మూవీ ఆర్ఆర్ఆర్ .. గత ఏడాది భారీ క్రేజ్‌తో రిలీజ్ అయిన ఈ మూవీ ప్రపంచ వ్యాప్తంగా కొన్ని వందల కోట్ల రూపాయల కలెక్షన్లను సొంతం చేసుకుంది. అంతేకాదు వివిధ దేశాల, భాషల ఆడియెన్స్ అభినంద నలు అందుకున్న సంగతి తెలిసిందే. కాగా తాజాగా ఈ చిత్రానికి ప్రపంచ ప్రఖ్యాత న్యూయార్క్ క్రిటిక్ సర్కిల్స్ అవార్డుల్లో భాగంగా బెస్ట్ డైరెక్టర్ అవార్డును రాజమౌళి సొంతం చేసుకున్నారు. ఈసందర్భంగా ఆయన తన సతీమణి రమా రాజమౌళితో కలిసి న్యూయార్క్ వెళ్లిన ఆయన అవార్డును స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. తనకు సినిమా హాల్ అంటే దేవాలయం వంటిదని అన్నారు. చిన్నతనం నుంచి అనేక సినిమాలు చూస్తే పెరిగిన తనకు దర్శకుడిగా మారిన తర్వాత సినిమా తీస్తే తప్పకుండా ఆడియెన్స్ అందరూ గొప్పగా ఆదరించేలా తీయాలనే ఆలోచన ఉండేదని అన్నారు. కేవలం ఒక్కడ మాత్రమే కాకుండా ఈస్ట్‌లో కూడ ఆర్ఆర్ఆర్ మూవీకి ఇంత గొప్పగా ఆదరణ దక్కటం, ఎంతో సంతోషాన్ని ఇవ్వటంతోపాటు తదుపరి తానుచేయబోయే సినిమాపై మరింతగా బాధ్యతను పెంచిందన్నారు. ఈసందర్భంగా యూనిట్‌లోని ప్రతిఒక్కరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. నా హీరోలైన ఎన్టీఆర్, రామ్‌చరణ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు అంటూ వ్యాఖ్యానించారాయన.




స్టార్ దర్శకుడు కొరటాల శివ, యంగ్‌టైగర్ ఎన్టీఆర్ సినిమాపై ఇటీవల అధికారిక ప్రకటన వచ్చిన సంగతి విదితమే.. అంతేకాదు ఈచిత్రం వచ్చేఏడాదిలో ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు రిలీజ్ డేట్‌ను కూడ ముందుగానే ప్రకటించిన నేపథ్యంలో అభిమానులు ఒకింత రిలాక్స్ అయ్యారు. త్వరలో షూటింగ్ ప్రారంభంకానుంది. కాగా హీరోయిన్ విషయంలో స్పష్టత ఇచ్చేందుకు మేకర్స్ సిద్ధమయ్యారని తెలిసింది.. విశ్వసనీయ సమాచారం మేరకు ఎన్టీఆర్ తన కెరేర్‌లో నటించబోతున్న 30వ సినిమాలో ఇప్పటికే హీరోయిన్‌గా జాన్వీకపూర్‌ను ఎంపిక చేశారని, కొద్దిరోజులుగా టాక్ విన్పిస్తోంది.. పారితోషికం, ఇతర విషయాలపై చర్చలు కూడ జరిగినట్టు సమాచారం.. ఇవన్నీ ఒకే కావటంతో జాన్వీకపూర్‌హీరోయిన్‌గా నటిస్తుందంటూ యూనిట్ సభ్యులు అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.

# వెబ్ సిరీస్ రిలీజ్ డేట్ ఫిక్స్!



టాలీవుడ్‌లో టాప్ దర్శకుల్లో ఒకరైన హరీష్‌శంకర్ తాజాగా ఓ సినిమాతోపాటు కొన్నాళ్ల క్రితం ఎటిఎం అనే వెబ్‌సిరీస్‌ను ప్రకటించిన సంగతి తెలిసందే.. ప్రముఖ స్ట్రీమింగ్ గ్యాప్ జీ తో కొలాబరేట్ అయి స్టార్ట్ చేసిన ఈ వెబ్‌సిరీస్ ఇపుడు రిలీజ్‌కు వచ్చేసింది.. ఈ సిరీస్‌ను జీ5 సొంతం చేసుకుంది.. ఇపుడు మేకర్స్ రిలీజ్‌డేట్‌ను ప్రకటించారు. తెలుగు, తమిళ భాషల్లో ఈనెల 20 నుంచి అందుబాటులోకి రానుందని కన్ఫర్మ్ చేశారు. బిగ్‌బాస్ ఫేం సన్నీతోపాటు ఇతర స్టార్ నటులు సుబ్బరాజు తదితరులు నటించారు. ఈ వెబ్ సిరీస్‌కు ప్రశాంత్ ఆర్ విహారి సంగీ తం అందిస్తున్నారు. హర్షిత్, హర్షిత నిర్మాణం వహిస్తు న్నారు. ప్రముఖ నిర్మాత దిల్‌రాజు ఈ

# ఓటిటిలోకి వచ్చేసింది.



ప్రామిసింగ్ హీరో అడివి శేష్ హీరోగా మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా దర్శకుడు శైలేష్ కొలను తెరకెక్కించిన చిత్రం 'హిట్-2'. దర్శకుడు శైలేష్ నుంచి వస్తున్న తన హిట్ ఫ్రాంఛైజీలో రెండో సినిమా ఇది. కాగా ఈచిత్రం మొదటి సినిమా కంటే ఎక్కువ హిట్ అయ్యింది. థియేటర్లలో మంచి వసూళ్లు రాబట్టింది.. ఇపుడు ఓటిటిలో రిలీజ్ అయ్యింది.. ఈసినిమా తాజాగా స్ట్రీమింగ్ హక్కులను ప్రైమ్ వీడియో సొంతం చేసుకుంది.. శుక్రవారం రనుంచి ఈచిత్రం తెలుగు స్ట్రీమింగ్‌కు వచ్చేసింది. ఈచిత్రానికి నాచురల్‌స్టార్ నాని నిర్మాణం వహించారు. అంతేకాదు ఈచిత్రంలోఆయన సర్కార్ అనే పవర్‌ఫుల్ క్యామియో పాత్రలో కన్పించారు.

# స్టార్ భామ ఈజ్ బ్యాక్



సౌత్‌స్టార్ భామ సమంత రూత్ ప్రభు.. చాలా కాలంగా మయో సైటిస్‌తో బాధపడి ఎట్టకేలకు కెమెరా ముందుకు వచ్చారు.. కొంతకాలంగా ఆమె పూర్తిగా ఇల్లు, లేదా హాస్పిటల్‌కు మాత్రమే పరిమితమైన విషయం తెలిసిందే. ఇపుడు మళ్లీ కెమెరా ముందకు వచ్చారు. తాజాగా ముంబై ఎయిర్‌పోర్ట్‌లో సందడిచేశారామె.. దీనికి సంబంధించి వీడియో సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. ఆమె త్వరలో షూటింగ్‌లకు హాజరు కాబోతున్నారనే వార్తలు వస్తు న్నాయి.. ఇంతలోనే ఆమె ముంబై ఎయిర్‌పోర్ట్‌లో ప్రత్యక్షమవ్వటంతో ఆమె సినిమా షూటింగ్‌లకు హాజరుకానున్నట్టు మీడియా సర్కిల్స్‌లో విన్పిస్తోంది.. అయితే ఎయిర్‌పోర్ట్‌లో ఆమె ఏమంతగా ఉత్సాహంగా కన్పించలేదని తెలిసింది. ఇదిలా ఉంటే మునుపటి కళ లేదని కొందరు నెటిజన్లు కామెంట్లు చేయగా, ఇనాళ్ల సినిమాలకు దూరంగా ఉన్న సమంత ఇప్పటికైనా కెమెరా ముందుకు రావటం సంతోషంగా ఉందని మరికొందరు కామెంట్లు చేస్తున్నారు. ఆమెలో మునుపటి ఉత్సాహాన్నిచూస్తారని పేర్కొంటున్నారు.

# మూడో టి20పైనే ఫోకస్



## నేడు రాజ్‌కోట్‌లో భారత్ వర్సెస్ శ్రీలంక చివరి మ్యాచ్

**రాజ్‌కోట్:** శ్రీలంకతో మూడు టి20ల సిరీస్‌లో తొలి ఓటమి అందుకున్న టీమిండియా మూడో టీ20 పోరుకు సిద్ధం అయింది. శనివారం రాజ్‌కోట్ వేదికగా జరిగే సిరీస్ డిసైడర్‌లో అమీతుమీ తేల్చుకోనుంది. పేలవమైన బౌలింగ్‌తో గెలిచే రెండో టి20లో ఓటమి చవిచూసిన భారత్ తప్పులు సవరించుకుంటున్నది. మ్యాచ్‌లో గెలిచిన టీమ్‌కే సిరీస్ వరించనున్న నేపథ్యంలో రెండుజట్లు విజయమే లక్ష్యంగా పోటీపడుతున్నాయి. రాజ్‌కోట్ పిచ్‌పై అదృష్టం పరీక్షించుకోనున్నాయి. రెండో టి20లో బౌలర్ల వైఫల్యం నేపథ్యంలో భారత జట్టులో మార్పులు చోటుచేసుకోనున్నాయి. ఆనారోగ్యంతో తొలి టి20కి దూరం అయిన అర్ష్‌దీప్‌సింగ్ రెండో టి20లో బరిలోకి వచ్చినా ఆకట్టుకోలేకపోయాడు. రెండు ఓవర్లు మాత్రమేచేసి ఐదు నోబాల్స్‌వేసాడు. ఈ నోబాల్స్ భారత్ ఓట మిని శాసించాయి. వీటిలో హ్యాట్రిక్ నోబాల్స్‌కూడా ఉన్నాయి. అందువల్లనే మూడో టి20లో అర్ష్‌దీప్‌ను పక్కనపెట్టే ఛాన్స్ ఉంది. మ్యాచ్ అనంతరం అర్ష్‌దీప్‌సింగ్ ప్రదర్శనపై హార్ధిక్ పాండ్య పరోక్షంగా అసంతృప్తి వ్యక్తంచేసాడు. బేసిక్ తప్పులతో మూల్యం చెల్లించామని హార్ధిక్ అసహనం వ్యక్తంచేసాడు. ఇపుడు ఆతడి స్ధానంలో వాషింగ్టన్ సుందర్‌ను జట్టులోకి తీసుకోవచ్చు. బ్యాటింగ్ డెప్త్‌కోసమే కుల్దీప్‌ను కాదని సుందర్‌ను ఆడించే అవకాశం ఉంది. పేసర్‌కావాలనుకుంటే యువప్లేయర్ ముఖేష్‌కుమార్ అరంగేట్రంచేస్తాడు. లేనిపక్షంలో హర్షల్‌పటేల్‌ను మళ్లీ జట్టులోకి కూడా తీసుకోవచ్చు. అర్ష్‌దీప్‌సింగ్‌కు అండగా నిలిచి మరో అవకాశం ఇవ్వాలనుకుంటే మాత్రం ఆతడే జట్టులో ఉంటాడు.

రెండు టి20ల్లో విఫలం అయిన శుభ్‌మన్‌గిల్‌పై వేటుపడే అవకాశం ఉంది. తొలిమ్యాచ్‌తోనే టి20 ఫార్మాట్‌లోకి అరంగేట్రంచేసిన శుభ్‌మన్ ఏడు పరుగులతో వెనుదిరగ్గా రెండో టి20ల్లోను ఐదు పరుగులకే ఔట్ అయ్యాడు. గిల్‌స్థానంలో రుతురాజ్ గైక్వాడ్‌ను తీసుకునే ఛాన్స్‌లేకోలేదు. దేశవాళీ క్రికెట్‌లో సత్తాచాటిన గైక్వాడ్‌కు తొలి ప్రాధాన్యం ఇస్తారని అంచనా. హార్ధిక్‌మాత్రం శుభ్‌మన్‌కు ఛాన్స్ ఇచ్చాడు. చివరి టి20లో రుతురాజ్‌ను తప్పక ఆడించాల్సి ఉంది. ఇషాన్ కిషన్‌తో కలిసి ఓపెనర్‌గా వస్తాడు. ఇక రాహుల్ త్రిపాఠికూడా రెండో టి20లో నిరాశపరిచాడు. ఆతర్వాత సూర్యకుమార్‌యాదవ్, హార్ధిక్‌పాండ్యాలు బరిలోకి వస్తారు. దీపక్ హుడా ఆరోస్థానంలో ఉంటే అక్షర్‌పటేల్ ఏడోస్థానంలో బ్యాటింగ్‌చేస్తాడు. సిరీస్‌లో అక్షర్‌పటేల్ సూపర్‌ఫామ్‌లో ఉన్నాడు. పేసర్లు ఉమ్రాన్ మాలిక్, శివంమావి స్థానాలకు ఢోకాలేదు.

రెండో టి20లో పర్వాలేదనిపించిన యుజ్వేంద్ర చాహల్‌కూడా కొనసాగుతాడు. ఇక మూడో టి20కి అంచనా తుదిజట్టు ఇషాన్‌కిషన్, శుభ్‌మన్‌దిల్/రుతురాజ్‌గైక్వాడ్, రాహుల్‌త్రిపాఠి, సూర్యకుమార్ యాదవ్, హార్ధిక్‌పాండ్యా, దీపక్‌హుడా, అక్షర్‌పటేల్, అర్ష్‌దీప్‌సింగ్/ హర్షల్‌పటేల్;/ ముఖేష్‌కుమార్/వాషింగ్టన్‌సుందర్; ఉమ్రాన్‌మాలిక్, శివంమావి, యుజ్వేంద్రచాహల్‌లు ఉంటారని గన్ షాట్ అంచనాలు వినవస్తున్నాయి.



## పాకిస్తాన్ వర్సస్ న్యూజిలాండ్

### డ్రాతో ముగిసిన రెండు మ్యాచ్‌ల టెస్ట్‌సిరీస్

**కరాచి:** పాకిస్థాన్ న్యూజిలాండ్‌లమధ్య చివరినిమిషం వరకూ ఉత్కంఠభరితంగాజరిగిన రెండో టెస్టుడ్రాగా ముగిసింది. రెండు మ్యాచ్‌ల టెస్ట్‌సిరీస్‌కూడా డ్రాగానే ముగిసింది. ఇక చివరిరోజు ఆటలో పాక్ విజయానికి 15 పరుగులు అవసరం కాగా అదేవిధంగా న్యూజిలాండ్ గెలుపునకు ఒక్క వికెట్‌దూరంలో ఉన్న సమయంలో వెలుతురులేమి కారణంగా ఆటను అంపైర్లు నిలిపివేసారు. దీనితో ఇరుజట్లు డ్రాతో సరిపెట్టుకున్నాయి. 319 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్థాన్ తొమ్మిది వికెట్లుతో 304 పరుగులుసాధించింది. అయితే పాక్ మాజీ కెప్టెన్ సర్ఫరాజ్ అహ్మద్ అద్భుతమైన సెంచరీతో తమ జట్టును ఓటమినుంచి కాపాడాడు. రెండో ఇన్నింగ్స్‌లో సర్ఫరాజ్ 118 పరుగులతోకీలక ఇన్నింగ్స్ ఆడాడు. అంతకుముందు తొలి ఇన్నింగ్స్‌లో సర్ఫరాజ్ 78 పరుగులుచేసిన సంగతి తెలిసిందే. తొలుత బ్యాటింగ్‌చేసిన మొదటి ఇన్నింగ్స్‌లో కివీస్‌జట్టు 449 పరుగులకు ఆలౌట్ అయింది. అనంతరం పాకిస్థాన్‌కూడా తమ ఒలి ఇన్నింగ్స్‌లో 408 పరుగులుచేసి ఆలౌట్ అయింది. తొలిఇన్నింగ్స్‌లో 41 పరుగుల ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన కివీస్ అదనంగా మరో 277 పరుగులుచేసి పాకిస్థాన్‌ముందు 319 పరుగుల లక్ష్యం ఉంచింది. ఈ మ్యాచ్‌లో మంచి ప్రదర్శన ఇచ్చిన సర్ఫరాజ్‌కు అవార్డు లభించింది..ప్లేయర్ ఆఫ్‌ది సిరీస్‌కూడ సర్ఫరాజ్‌నే వరించింది.

## పంత్‌ను వెంటాడుతున్న ఊర్వశి



**ముంబయి:** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రిషబ్‌పంత్ ప్రస్తుతం ముంబయి కోకిలాబెన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే నుదిటికి ప్లాస్టిక్ సర్జరీ జరిగింది. కుడికాలి లిగ్మెంట్‌కు కూడా శస్త్రచికిత్స చేసే ఛాన్స్ ఉంది. ఎప్పటికప్పుడు బిసిసిఐ వైద్యబృందం పర్యవేక్షిస్తోంది. టీమిండియా యువ బ్యాటర్ రిషబ్‌పంత్‌కు ఇంతజరిగినా కూడా ఆతడిని బాలివుడ్ నటి ఊర్వశిరౌతేలా వదలడంలేదు. మరోసారి నెట్టింట్లో హాట్ టాపిక్‌గా మారింది. పంత్ చికిత్స పొందుతున్న ఆసుపత్రికి సంబంధించిన ఫోటోను ఇన్‌స్టాగ్రామ్‌స్టోరీస్‌లో పోస్టుచేసింది. తాను ముంబయిలోనే ఉన్నానని, లొకేషన్ పిన్‌పెట్టి ఎలాంటి క్యాప్షన్ ఇవ్వకుండాస్టోరీస్‌లో పెట్టడం గమనార్హం.

దీనితో నెటిజన్లు మరోసారి కామెంట్లు కురిపించారు. ఇలాంటి మహిళను ఎప్పుడూ చూడలేదని ఆమెదృష్టి అంతా రిషబ్‌పంత్ పేరును వాడుకోవడమేనని కొందరు, ఫేమ్‌కోసం ఇలాంటి చెత్తట్రిక్స్ ప్లేయచేయొద్దని, ఇదేమీ వినోదం కాదని మానసికంగా పంత్‌ను చిత్రవధచేయడమేనని కొందరు పోస్టులు పెట్టారు. పంత్‌కు ప్రమాదంజరిగినరోజే ప్రఖ్యాత ఫుట్‌బాల్ ఆటగాడు పీలే మృతిచెందాడు. ప్రధాని మోడీ తల్లి హీరాబెన్‌కూడా అదేరోజు కన్నుమూసారు. ఈక్రమంలో ఊర్వశిపెట్టిన ట్వీట్ అప్పట్లో వైరల్ అయింది. మీరు మీకుటుంబం క్షేమంగా ఉండాలని ప్రార్థిస్తున్నా అని ఎవరినీ ట్యాగ్ చేయలేదు. దీనితో ఎవరిని ఉద్దేశించి అలా మెసేజ్‌పెట్టిందో ఎవ్వరికీ అర్థం కాకపోవడంతో ఎవరికితోచిన విదంగా వారు ట్వీట్లు వెల్లువెత్తించారు.


## ఇన్‌స్టారీల్స్‌తో వార్నర్ సినిమా ఎంట్రీ?



**ముంబయి:** ఆస్ట్రేలియా స్టార్‌క్రికెటర్ డేవిడ్ వార్నర్ సినిమాల్లోకి ఎంట్రీ ఇస్తున్నాడా అంటే కావచ్చున్న ట్వీట్లే ఎక్కువ వస్తున్నాయి. భారత్ ఫాన్స్ వార్నర్‌ను ఇష్టంగా డేవిడ్‌భాయ్ అని పిలుస్తారు. ఆటతోనే కాకుండా ఇన్‌స్టా రీల్స్‌తో ఫ్యాన్స్‌కు మరింత చేరువయ్యాడు. అల్లు అర్జున్, మహేశ్ బాబు పాటలు, విడియోలకు వార్నర్ స్వాప్ విడియోలు అభిమానులను అలరించాయి. బుట్టబొమ్మసాంగ్‌కు వార్నర్ స్టెప్పులు ఎవ్వరూ మరిచిపోరు. ఈమధ్యనే నీయవ్వ తగ్గేదేలే అంటున్న పుష్పరాజ్ డైలాగ్‌తో కూడా వార్నర్ రీల్ చేసాడు. అయితే వార్నర్ 2021 తర్వాత సన్‌రైజర్స్ రిలీజ్‌చేయడం ఫాన్స్‌కు నచ్చలేదు. 2022 సీజన్‌కుముందు మెగావేలంలో డేవిడ్‌భాయ్‌ను ఢిల్లీకేపిటల్స్ కొనుగోలుచేసింది. 2023సీజన్‌కు రిషబ్‌పంత్ దూరం అవుతుం డటంతో వార్నర్ కెప్టెన్‌గా నియమించాలని చూస్తోంది. ఏడాది తర్వాత టెస్టులనుంచి రిటైర్ అయ్యే యోచనలో ఉన్నాడు. 12 నెలల క్రికెట్ ఆడాకా రిటైర్మెంట్‌పై నిర్ణయానికి వస్తానని వార్నర్ సిగ్నల్స్ ఇచ్చాడు. 12 నెలలపాటు పార్ట్‌టైమ్ వ్యాఖ్యాతగా కొనసాగే యోచనలో ఉన్నట్లు ఒక క్రికెట్‌నిపుణుడు కూడా ట్వీట్ చేసాడు. వార్నర్ డ్యాన్స్‌లపై స్పందించిన నెట్‌ఫిక్స్ ఇండియా వార్నర్ రిటైర్ అయితే తెలుగు సినిమాల్లో నటించడం ఆతనికి సెట్ అవుతుందని ట్వీట్‌చేసింది. ఈ ట్వీట్‌చూసిన వార్నర్ లాఫింగ్ ఎమోజీలతో బదులిచ్చాడు. నెటిజన్లుకూడా ఫన్నీగా స్పందించారు. డేవిడ్‌భాయ్ తగ్గేదేలే అని ఓనెటిజన్ పోస్టుచేసాడు. వార్నర్‌ను ఎంతోమంది ఇష్టపడతారని, తెలుగు బిగ్‌స్టార్లతోకలిసి స్క్రీన్‌పై చూడాలని భావిస్తున్నట్లు కొందరు పోస్టులు చేసారు. పుష్ప2లో డేవిడ్‌కు గెస్ట్‌రోల్ ఇవ్వాల్సిందేనని ట్వీట్‌చేసారు.

## కపిల్ వరల్డ్‌కప్‌తో క్రికెట్‌కు క్రేజ్

### మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్



**న్యూఢిల్లీ:** టీమిండియా దిగ్గజ ఆల్‌రౌండర్ కపిల్‌దేవ్ పుట్టినరోజు నేడు. భారత్‌కు తొలి వరల్డ్‌కప్ అందించిన కెప్టెన్‌గా కపిల్‌పేరు గుర్తుండిపోతుంది. కపిల్‌దేవ్ నేతృత్వంలో 1983 ప్రంచకప్‌లో అండర్‌డాగ్స్‌గా బరిలోకి దిగిన భారత్ అంచనాలు తల్లకిందులు చేసి ఫైనల్‌కు చేరింది. అత్యంత బలమైన వెస్టిండీస్‌ను ఓడించి కప్‌ను సొంతంచేసుకుంది. 1959 జనవరి 6న చండీఘడ్‌లో జన్మించిన కపిల్‌దేవ్ 1978 అక్టోబరు ఒకటిన పాక్‌తో టెస్టుద్వారా ప్రపంచక్రికెట్‌లోకి వచ్చాడు. 131 టెస్టులు ఆడి 434 వికెట్లుతీసిన కపిల్ 5248 పరుగులుచేసాడు. క్రికెట్‌క్రేజ్ పెరిగేందుకు కపిల్‌కృషి కీలకం. 1983లో కపిల్ జట్టు కప్‌గెలవడం ఎంతోమందికి స్ఫూర్తి నిచ్చిందని, వారిలో తాను కూడా ఒకడినని మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ తెలిపారు. పదేళ్లకుర్రాడు 1983లో కపిల్‌దేవ్ ప్రపంచకప్‌ను ముద్దాడటాన్ని చూసాడు. మరో కప్ గెలవాలని కలలు కన్నాడు. ఆకుర్రాణ్ణి నేనే. హ్యాపీ బర్త్‌డే కపిల్ అన్న. మీరు ఇలాగే కోట్లాదిమందికి స్ఫూర్తినివ్వాలని అని సచిన్ ట్వీట్‌చేసాడు. కపిల్‌దేవ్ స్ఫూర్తితో క్రికెట్‌లోకి ప్రవేశించిన సచిన్ టెండూల్కర్ ఆటకు ఎనలేని క్రేజ్ తెచ్చాడు. ఇండియాలోక్రికెట్‌ను ఒక మతంలా మార్చేసాడు సెంచరీల సెంచరీ నమోదుచేసిన సచిన్ 2011లో సొంతగడ్డమీద జరిగిన ప్రపంచకప్ గెలిచి తన కల నెరవేర్చుకున్నాడు.

## వొడాఫోన్ ఐడియాకు నిధుల కష్టాలు

**ముంబై, జనవరి 6:** వొడాఫోన్ ఐడియా కష్టాలు మరింత పెరిగిపోయాయి. తక్షణం తనకు రూ.7వేల కోట్ల నిధులు సమకూర్చాలంటూ ఎస్‌బిఐ, పిఎన్‌బి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐడిఎఫ్‌సి ఫస్ట్ తదితర బ్యాంకులను వొడాఫోన్ ఐడియా కోరింది. ఈ సాయం వ్యాపార కార్యకలాపాల కోసం కాదు. ఇండస్ టవర్స్‌కు బకాయిలు చెల్లించేందుకు అని ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వర్గాలు తెలిపాయి. 'నిజమే, వొడాఫోన్ ఐడియా నిధుల కోసం మమ్మల్ని సంప్రదించింది. మేము ఎటువంటి హామీ ఇవ్వలేదు' అని ఓ బ్యాంకుకు చెందిన సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. వొడాఫోన్ ఐడియాలో ప్రభుత్వం వాటా తీసుకునే విషయంలో స్పష్టత కావాలని బ్యాంకులు కోరినట్లు తెలిసింది. ప్రస్తుతం వొడాఫోన్ ఐడియా అన్ని రకాల రుణాలు కలిసి రూ.2.2 లక్షల కోట్లకు చేరాయి. సంస్థవద్ద కేవలం రూ.190 కోట్ల నిధులే మిగిలి ఉన్నాయి. 2023 సెప్టెంబర్ నాటికి వొడాఫోన్ ఐడియా రూ.9,600 కోట్ల రుణాలను చెల్లించాల్సి ఉంటుంది.



నిజానికి వొడాఫోన్ ఐడియా సంస్థకు ఇప్పుడు కాగితాలపై ఎలాంటి విలువ లేదు. అంటే నెత్తిన రూపాయి పెట్టినా అర్థ రూపాయికి కూడా ఎవరూ కొనరు. ఎందుకంటే ఈ సంస్థ నెట్ వర్త్ మైనస్ 76వేల కోట్లకు చేరింది. నెగెటివ్ నెట్‌వర్త్ ఉన్న కంపెనీలకు బ్యాంకులు సహజంగా రుణాలు ఇవ్వరు. రుణం పుట్టకపోతే వొడాఫోన్ ఐడియా మూతబడక తప్పని పరిస్థితి. మరోవైపు రెండు రోజుల క్రితమే వొడాఫోన్ ఐడియా చైర్మన్ కుమార మంగళం బిర్లా కేంద్ర టెలికం మంత్రి అశ్విని వైష్ణవ్‌తో భేటీ అయ్యారు. దీనిపై మంత్రిని మీడియా ప్రశ్నించగా, ప్రభుత్వం వొడాఫోన్ ఐడియా నుంచి రావాల్సిన బకాయిలను ఈక్విటీగా మార్చుకోవడం ముఖ్యం కాదని, వొడాఫోన్ ఐడియాలోకి నిధులు తీసుకురావడం ప్రధాన అంశంగా చెప్పారు. సంస్థలోకి ప్రమోటర్లు అయిన కుమార మంగళరం బిర్లాతోపాటు, వొడాఫోన్ తాజా నిధులను పంప్ చేస్తే, అప్పుడు తన బకాయిలను ఈక్విటీ కింద మార్చుకుంటాననే సంకేతాన్ని ప్రభుత్వం ఇచ్చినట్లు తెలిసింది. ఈ పరిస్థితుల్లో వచ్చే యేడాది పాటు వొడాఫోన్ ఐడియాకు జీవన్మరణ సమస్యే కానుంది.

## చైనాలో 40% తక్కువ ధరకే టెస్లా కార్లు

**బీజింగ్, జనవరి 6:** ప్రపంచంలో అతిపెద్ద విద్యుత్ వాహన విపణిగా ఉన్న చైనాలో టెస్లా తమ కార్ల ధరలను తగ్గించింది. మోడల్ 3, మోడల్ వై కార్ల ధరలను మరోసారి తగ్గిస్తున్నట్లు శుక్రవారం ప్రకటించింది. యూవాన్లకు టెస్లా తగ్గించింది. ఈ కారును టెస్లా తొలుత 65,900 డాలర్లతో మార్కెట్లోకి ప్రవేశపెట్టింది. దాంతో పోలిస్తే ధర ప్రస్తుతం 43 శాతం తగ్గింది. మరోవైపు తాజా తగ్గింపుతో మోడల్ 3 ధర మొత్తంగా 30 శాతం దిగొచ్చి 2,29,900 యువాన్లకు చేరింది. చైనాలో ఈవీ రంగంలో పోటీ పెరుగుతోంది. దాన్ని తట్టుకొని మాస్, ప్రీమియం సెగ్మెంట్లలో పట్టు నిలబెట్టుకోవడం కోసమే టెస్లాధరల తగ్గింపు వ్యూహాన్ని అమలు చేస్తోంది. ప్రముఖ ఇన్వెస్టర్ వారెన్ బఫెట్ మద్దతు ఉన్న బివైడి కంపెనీతో పాటు ఎక్స్‌పెంగ్, నియో, పోర్షే ఏజీ, మెర్సిడెస్ బెంజ్ నుంచి టెస్లాకు గట్టిపోటీ ఎదురవుతోంది. తాజాగా ప్రవేశపెట్టిన మోడల్ ఎస్‌లో ఇంటీరియర్‌ను కొత్తగా తీర్చిదిద్దినట్లు టెస్లా తెలిపింది. దీనిధర చైనాలో 7,89,900 యువాన్లుగా పేర్కొంది. మరోవైపు కేవలం 2.1 సెకన్లలోనే 100 కిలోమీటర్లు/గంటకు వేగాన్ని అందుకోగల ప్లెయిడ్ వెర్షన్ ధరను 1.01 మిలియన్ యువాన్లుగా నిర్ణయించింది.



అలాగే మోడల్ ఎక్స్ ఎస్‌యువి ధర 8,89,900 యువాన్లుగా, ప్లెయిడ్ వెర్షన్ ధర 1.04 మిలియన్ యువాన్లుగా పేర్కొంది. చైనాలో మూడు లక్షల యువాన్ల పరిధిలో ఉన్న టెస్లా కార్లకు మంచి ఆదరణ ఉంది. షాంఘైలో ఉన్న తయారీకేంద్రం నుంచి టెస్లా యేటా 4,50,000 కార్లను ఉత్పత్తి చేస్తోంది. 2021 జనవరి నుంచి 'మోడల్ వై'లను కూడా ఇక్కడినుంచే ఎగుమతి చేస్తోంది. 2022లో షాంఘైతయారీకేంద్రం నుంచి టెస్లా 7,10,000 వాహనాలను ఎగుమతి చేసింది. ఇది ప్రపంచవ్యాప్తంగా టెస్లా విక్రయాల్లో 54 శాతానికి సమానం. డిసెంబరులో మాత్రం సరఫరా తగ్గింది. గిరాకీ తగ్గడం, పరికరాలను అప్‌గ్రేడ్ చేయాల్సి ఉన్న నేపథ్యంలో ఉత్పత్తిని నిలిపి వేయడమే ఇందుకు కారణం. అలాగే ప్రీమియం విభాగంలో పట్టు పెంచుకునేందుకు కొత్తగా మోడల్ ఎస్ సెడాన్, మోడల్ ఎక్స్‌ను ప్రవేశపెట్టింది. మోడల్ వై ఎస్‌యువి ధర 2,88,900 యూవాన్ల నుంచి 2,59,900

## 23.5 కోట్ల మంది ట్విట్టర్ యూజర్ల డేటా లీక్

**వాషింగ్టన్, జనవరి 6:** మైక్రోబ్లాగింగ్ సైట్ ట్విట్టర్ నుంచి పెద్ద ఎత్తున యూజర్ల డేటా లీక్ అవ్వడం కలకలం సృష్టిస్తోంది. సుమారు 23.5 కోట్ల మంది ట్విట్టర్ యూజర్ల వ్యక్తిగత డేటాను హ్యాకర్లు అపహరించినట్లు ఇజ్రాయెల్‌కు చెందిన సైబర్ ఇంటెలిజెన్స్ కంపెనీ హడ్సన్ రాక్ తెలిపింది. ఈ డేటాను ఆన్‌లైన్ హ్యాకింగ్ ఫోరమ్‌లో విక్రయానికి ఉంచినట్లు వెల్లడించింది. 23.5 కోట్ల మంది యూజర్ల వ్యక్తిగత రికార్డులు, ఇ-మెయిల్ ఐడీలకు సంబంధించిన డేటా లీక్ అయింది. దీంతో ఆ ఖాతాలపై భారీ ఎత్తున హ్యాకింగ్, ఫిషింగ్, డాక్సింగ్ జరిగే ప్రమాదముంది అని హడ్సన్ రాక్ సహ వ్యవస్థాపకు డు అలన్ గాల్ లింక్డ్ఇన్‌లో రాసుకొచ్చారు.



సుమారు రెండు వారాల క్రితమే ఈ హ్యాకింగ్ ను గుర్తించినట్లు తెలుస్తోంది. అయితే దీనిపై ట్విట్టర్ నుంచి ఇంతవరకు ఎలాంటి స్పందన రాలేదు. ఈ సమస్యను పరిష్కరించేందుకు ట్విట్టర్ ఎలాంటి చర్యలు చేపట్టిందన్న దానిపై కూడా స్పష్టత లేదు. ఈ లీక్ ఎవరు చేశారన్నది ఇంకా తెలియలేదు. అయితే 2021 చివర్లోనే ఈ హ్యాకింగ్‌జరిగినట్లు సైబర్ నిపుణులు భావిస్తున్నారు. ట్విట్టర్ ఎపిఐలో లోపం ద్వారా యూజర్ల వ్యక్తిగత డేటాను హ్యాకర్ అపహరించాడని హడ్సన్ రాక్ తెలిపింది. లీకైన డేటాలో యూజర్ల ఇ-మెయిల్, పేరు, యూజర్ నేమ్, ఫాలోవర్ల వివరాలున్నట్లు తెలుస్తోంది. జర్నలిస్టులు, ప్రముఖుల ఖాతాల వివరాలు కూడా హ్యాకర్ల చేతికి వెళ్లినట్లు సమాచారం. ట్విట్టర్‌లో పెద్దఎత్తున డేటా లీక్ అయినట్లు ఇటీవల వార్తలు రాగా, 40 కోట్ల మంది యూజర్ల వ్యక్తిగత సమాచారాన్ని దొంగలించి ఉంటారని కథనాలు వెలువడ్డాయి. అయితే తాజాగా ఆ సంఖ్యను 23.5 కోట్లుగా పేర్కొంటూ హడ్సన్ రాక్ తన ట్విట్టర్ ఖాతాలో వెల్లడించింది. అందుకు సంబంధించిన ఆధారాలను కూడా బయటపెట్టింది. కాగా ఈడేటా లీక్‌పై యుఎస్ ఫెడరల్ ట్రేడ్ కమిషన్, ఐర్లాండ్‌లోని డేటా ప్రొటెక్షన్ కమిషన్ దర్యాప్తుచేస్తున్నట్లు సమాచారం.

# వాణిజ్యం

## రీ కెవైసిపై బ్యాంకు కస్టమర్లకు ఊరట

**న్యూఢిల్లీ, జనవరి 6:** బ్యాంకు ఖాతాదారులకు ఆర్‌బిఐ ఇచ్చిన అప్‌డేట్‌తో దేశంలోని బ్యాంకుల్లో ఖాతాలు ఉన్న వినియోగదారులకు ప్రయోజనం కలుగనుంది. బ్యాంకులు ఎప్పటికప్పుడు తమ కస్టమర్ల కెవైసిని అప్‌డేట్ చేసుకోవాల్సి ఉంటుంది. దీనిని రీ కెవైసి అని పిలుస్తారు. అయితే దీనిని పూర్తి చేయడానికి గతంలో వ్యక్తిగతంగా కస్టమర్లు బ్యాంకు బ్రాంచ్‌కు వెళ్లాల్సి ఉండేది. అయితే తాజా మార్గదర్శకాల ప్రకారం నాన్-ఫేస్ టూ ఫేస్ ఛానెల్‌ల ద్వారా కస్టమర్లు స్వీయ-డిక్లరేషన్ ఇస్తే సరిపోతుందని ఆర్‌బిఐ స్పష్టం చేసింది. రీకెవైసి ప్రక్రియను పూర్తిచేసేందుకు ఎవరైనా కస్టమర్ నేరుగా బ్యాంకు శాఖకు వెళ్లకుండా రిజిస్టర్డ్ ఇ-మెయిల్ ఐడి, రిజిస్టర్డ్ మొబైల్ నంబర్, సదరు బ్యాంకు ఎటిఎంలు, ఆన్‌లైన్ బ్యాంకింగ్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ వంటి మార్గాలను వినియోగించుకోవచ్చు. ఇది కస్టమర్లకు సౌకర్యవంతంగా ఉంటుందని ఆర్‌బిఐ నుంచి విడుదలైన ఒక పత్రికా ప్రకటన తెలిపింది. దీంతో కస్టమర్లు తిరిగి కెవైసి ప్రక్రియ కోసం బ్యాంకు బ్రాంచ్‌లను సందర్శించాల్సిన అవసరం ఉండదు కాబట్టి ఇది వారికి పెద్ద ఉపశమనాన్ని అందిస్తుంది. ఎవరైనా బ్యాంకు కస్టమర్ తన చిరునామాను మార్చుకోవాల్సి వస్తే, పైన తెలిపిన ఏ మార్గంలోనైనా ఆ వివరాలను బ్యాంకు వద్ద అప్‌డేట్ చేసుకోవచ్చు. ఆ తర్వాత రెండు నెలల్లోగా డిక్లేర్ అడ్రస్‌ని బ్యాంకు వెరిఫికేషన్ చేస్తుంది.



బ్యాంకులు తమ కస్టమర్ల డేటాను అప్‌డేటెడ్‌గా ఉంచుకునేందుకు కెవైసి ప్రక్రియను చేపట్టాలని రిజర్వ్ బ్యాంకు గతంలో దేశంలోని అన్ని బ్యాంకులకు స్పష్టమైన ఆదేశాలు జారీచేసింది. దీని కోసం చెల్లుబాటయ్యే పత్రాలను కస్టమర్లు బ్యాంకులకు ఇవ్వాల్సి ఉంటుంది. పాస్‌పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్, ఆధార్, ఓటరు గుర్తింపు కార్డు, ఎన్‌ఆర్ఇజిఎ ద్వారా జారీచేయబడిన జాబ్ కార్డ్, జాతీయ జనాభా రిజిస్టర్ ద్వారా జారీచేయబడిన లేఖను బ్యాంకులు కస్టమర్ల నుంచి అంగీకరిస్తాయి. రీ కెవైసిని విడియో ఆధారిత కస్టమర్ ఐడెంటిఫికేషన్ ప్రాసెస్ ద్వారా రిమోట్‌గా చేయవచ్చుని ఆర్‌బిఐ తెలిపింది.


## దక్షిణాసియా వాణిజ్యంపై ఆర్‌బిఐ ఫోకస్

**న్యూఢిల్లీ, జనవరి 6:** ద్వైపాక్షిక వాణిజ్యానికి రూపాయితో చెల్లింపుల అంశంపై దక్షిణాసియా దేశాలతో రిజర్వ్ బ్యాంకు ఆఫ్ఇండియా, ప్రభుత్వం చర్చలు జరుపుతున్నట్లు ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ చెప్పారు. అలాగే ఆర్‌బిఐ తీసుకొచ్చిన డిజిటల్ కరెన్సీ విషయంలోనూ ఆచితూచి అడుగులు వేయనున్నట్లు చెప్పారు. ఈ మేరకు అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ సదస్సులో ఆయనిక్కడ మాట్లాడారు. దక్షిణాసియాలో ప్రాంతీయ వాణిజ్యం కారణంగా వృద్ధి, ఉపాధి అవకాశాలు మెరుగుకానున్నాయని శక్తికాంత దాస్ చెప్పారు. ఉమ్మడి లక్ష్యాలు, సవాళ్లను ఎదుర్కొనేందుకు కేంద్ర బ్యాంకుల స్థాయిలో పరస్పర సహకారం అందించుకుంటున్నట్లు తెలిపారు. రూపాయి ద్వారా చెల్లింపులు సిబిడిసి విషయంలో ఇప్పటికే ఆర్‌బిఐ ముందు కెళ్లిందని, ఈ విషయంలో భవిష్యత్‌లో సహకారం అందుతుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. కొవిడ్, ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు, పరపతి విధాన నిర్ణయాలు, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం వంటి సవాళ్లను దక్షిణాసియా దేశాలకు ఎదుర్కొంటున్నాయని శక్తికాంత దాస్ అన్నారు. ద్రవ్యోల్బణాన్ని తగ్గించడం, పరపతి విధాన నిర్ణయాలు, సరఫరా అవరోధాలను అధిగమించడం, వాణిజ్య విధానం, పాలనాపరమైన చర్యలతో వీటిని ఎదుర్కోవాల్సి ఉందని చెప్పారు. కమోడిటీ ధరలు తగ్గడం, సరఫరా అవరోధాలు అధిగమించడం వంటివి ద్రవ్యోల్బణం తగ్గడానికి ఉపయోగపడనున్నాయని అన్నారు.

## ఒకరోజు లేటయినా ఓకే..

### డెలివరీ ఛార్జీలకు నో..

**ముంబై, జనవరి 6:** ఆన్‌లైన్‌లో గ్రోసరీల కొనుగోలు నేడు ఎక్కువ అయింది. స్టోర్ వరకు వెళ్లి, కావాల్సినవన్నీ ఒకేసారి కొనుగోలు చేసి తెచ్చుకునేంత తీరిక, ఓపిక తగ్గిపోతున్నాయి. అందుకే ఈ రోజుల్లో ఎన్నో సంస్థలు గ్రోసరీపై దృష్టిపెట్టాయి. ఫ్లిప్‌కార్ట్, అమెజాన్, బిగ్ బాస్కెట్, రిలయన్స్ ఇలా ఎన్నో సంస్థలు ఉన్నాయి. అంతేకాకుండా ఆర్డర్ ఇచ్చిన 10-20 నిమిషాల్లోపే డెలివరీ చేస్తామనే జొమాటో బ్లింకిట్, స్విగ్గీ ఇన్ స్టామార్ట్, బిగ్ బాస్కెట్ నౌ, డంజో, జెప్టో కూడా ఉన్నాయి. అయితే కేవలం 3 శాతమే నని ఈ సర్వే వెల్లడించింది. ఆన్‌లైన్‌లో గ్రోసరీ ఆర్డర్లు ఇచ్చే వినియోగదారుల్లో మూడింట ఒక వంతు మంది 3 గంటల నుంచి 24 గంటల్లో డెలివరీ కోరుకుంటున్నారు. పైగా డెలివరీ ఫీజు ఉండకూడదన్నదే వీరి అభిమతంగా ఉంది. ఇక మూడు గంటల్లోపే డెలివరీ చేస్తేతక్కువ మొత్తం డెలివరీ ఛార్జీ చెల్లిస్తామని 11 శాతం మంది చెప్పారు.



ఆన్‌లైన్‌లో గ్రోసరీ కోసం ఆర్డర్ చేసే వినియోగదారులు, డెలివరీ ఛార్జీలు చెల్లించేందుకు ఇష్టపడడం లేదు. అవసరమైతే గంటల తరబడి, ఒకటి, రెండు రోజుల తర్వాత తెచ్చిచ్చినా ఫర్వాలేదన్నది ఎక్కువ మంది అభిప్రాయంగా ఉన్నట్లు లోకల్ సర్కిల్స్ నిర్వహించిన సర్వేలో వెల్లడైంది. అర గంటలోపు కావాల్సిన సరుకులను పొందేందుకు అసవరమైతే డెలివరీ ఛార్జీ చెల్లించడానికి సుముఖమేనన్న వారు

## స్టాక్ సూచీలను వీడని నష్టాలు

**ముంబై, జనవరి 6:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడో రోజూ నష్టాల్లోనే ముగిసాయి. శుక్రవారం ట్రేడింగ్ ప్రారంభమైన వెంటనే మార్కెట్లు నష్టాల్లోకి జారుకున్నాయి. రోజంతా అదే ధోరణి కనబరచాయి. విదేశీ ఇన్వెస్టర్లు ఇన్వెస్ట్‌మెంట్లను వెనక్కి తీసుకుం టుండడం మార్కెట్లపై ప్రభావాన్ని చూపుతోంది. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 452 పాయింట్లు నష్టపోయి 59,900 పాయింట్ల వద్ద నిలిచింది. అదేవిధంగా నిఫ్టీ కూడా 132 పాయింట్లు నష్టపోయి 17,859 పాయింట్లకు చేరింది. ఫాస్ట్ మూవింగ్ కన్స్యూమర్ గూడ్స్ సూచి తప్ప మిగిలిన అన్ని సూచీలు శుక్రవారం నష్టాలను చవి చూశాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, రిలయన్స్ ఇండస్ట్రీస్, నెస్లే ఇండియా, ఐటిసి, ఎల్అండ్‌టి చొప్పున లాభపడ్డాయి. టిసిఎస్ 2.97శాతం, ఇండస్ ఇండ్ బ్యాంకు 2.81శాతం, బజాజ్ ఫిన్ సర్వ్ 2.63శాతం, టెక్ మహీంద్రా 2.40శాతం, బజాజ్ ఫైనాన్స్ 1.95 శాతం చొప్పున నష్టపోయాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14